RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :182 శుక్రవారం , అక్టోబర్ 24, 2025, పేజీలు -20 వెల :5/-





### 908 కేజీల గంజాయి పట్టివేత..

## ముగ్గురి అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నగరంలోని బండ్లగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను సౌత్ ఈస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.2.70 కోట్ల విలువైన 908 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేశారు. ఈ వ్యవహారంపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. గంజాయి సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేశామన్నారు. బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్రకు గంజాయి తరలిస్తున్న నిందితుల్ని అరెస్టు చేశామని.. సుమారు 908 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బహిరంగ మార్కెట్లో దీని ధర రూ.2.70 కోట్లు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం 2లో

### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు. కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు.

### తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్..

ఇప్పటివరకూ మనం పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చూస్తున్నాం. ఇకపై పట్టణాల్లోనూ నిర్మించుకోవచ్చు. అందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. మరి ఆ ఇళ్లు ఎలా ఉంటాయి, ఎవరు అర్హులు, ప్రభుత్వం ఏం చెప్పిందో తెలుసుకుందాం. పల్లెలతోపాటూ.. పట్టణాల్లోనూ పేదలు ఉన్నారు. వారు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో.. రేకుల షెడ్లలో ఉంటున్నారు. ఇది గమనించిన - మిగతా2లో

### కాంగ్రెస్ హయాంలోనే

## యువతకు ఉద్యోగాలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు వచ్చాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రకటించారు. జీపీవోలు, ఇంజినీర్లు, సర్వేయర్ల నియమకాలతో ఉపాధి అవకాశాలని తమ ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లని నియమించామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిరుద్యోగుల కలలు కల్లలు అయిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## బీజేపీ మరో యాక్షన్ ప్లాన్..

## విద్యాసంస్థల పక్షాన పోరాడాలని నిర్ణయం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితోపాటు విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరించడాన్ని తెలంగాణ భారతీయ జనతా పార్టీ తీవ్రంగా పరిగణిస్తోందని ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేపథ్యంలో లక్షలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సిబ్బందితో నవంబర్ తొలి వారంలో 'చలో హైదరాబాద్' నిర్వహించేదుకు ప్రణాళిక రూపొం దిస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ కసరత్తు.. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా చెల్లించేదాకా ఆందోళన కార్యక్రమాలు చేపట్టేదుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. గత రెండురోజులుగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావులను కలిసి మద్దతు కోరుతున్నాయని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బండి సంజయ్ నివాసంలో పలువురు ఇంజనీరింగ్, బీఈడీ, ఇతర ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు సమావేశం అయ్యాయని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌తోపాటు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ రెడ్డి తది - మిగతా2లో

## రౌడీషీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మాగంటి సునీత గోపీనాథ్ గెలుపును జూబ్లీహిల్స్ ప్రజలు ఇప్పటికే ఖాయం చేశారని, పార్టీ నేతలు ప్రజలవద్దకు వెళ్లి వారితో మమేకమై కాంగ్రెస్ దుష్ట పాలన పట్ల మరింత అవగాహన కల్పించి భారీ మెజారిటీ కోసం గట్టి ప్రయత్నం చేయాల్సి ఉన్నదని పార్టీ నేతలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పునరుద్ఘాటించారు. నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దోపిడీ పాలనతో ఇప్పటికే రాష్ట్రం గుల్ల గుల్ల అయ్యిందని, ఇక జూబ్లీహిల్స్‌లో తన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ ఓ రౌడీషీటర్‌ను నిలబెట్టి హైదరాబాద్ ప్రజల విజ్ఞతకు కఠిన పరీక్ష పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో, బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపు లక్ష్యంగా, పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన,- మిగతా2లో



### కేసీఆర్‌తో బీఆర్ఎస్ కీలక నేతల భేటీ.. పలు కీలక అంశాలపై చర్చ

2

## పోచారం కాల్పుల కేసుపై

### రాచకొండ సీపీ ఏమన్నారంటే..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే చేధించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిద్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా - మిగతా2లో



## డీజీపీ ఆఫీసు వద్ద ఉద్రిక్తత..

### బీజేపీ నేతల ఆందోళన, పలువురు అరెస్ట్

తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లోని డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. గో రక్షక్ దళ్ సభ్యుల కాల్పుల ఘటనపై బీజేపీ నేతలు ఆందోళనకు దిగారు. నిన్న జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. కాసేపట్లో డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షడు రామ్ చందర్ రావు చేరుకోనున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరండం ఇవ్వనున్నారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

## ఏషియన్ సదస్సు..

## వర్చువల్‌గా ప్రధాని మోడీ హాజరు



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈ నెల 26న మలేషియ వేదికగా 22వ ఏషియన్ సదస్సు జరుగనుంది. ఈ కార్యక్రమానికి పలు దేశాల అగ్రనేతలు హాజరుకానున్నారు. తాజాగా ఏషియన్ సదస్సుకు ప్రధాని మోడీ వర్చువల్‌గా హాజరుకానున్నారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం ఆహ్వానించారని విదేశాంగ మంత్రిత్వశాఖ గురువారం-మిగతా2లో



### ఆయుధాల కొనుగోలుకు

## కేంద్రం ఆమోదం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రూ.79,000 కోట్ల విలువైన మిలటరీ హార్డ్‌వేర్, ఆయుధాలను కొనుగోలు చేసే ప్రతిపాదనను కేంద్రం గురువారం ఆమోదించింది. సైన్యం యుద్ధ సామార్థ్యాన్ని బలోపేతం చేసే నాగ్ క్షిపణులు, యుద్ధనౌకలు, ఎలక్ట్రానిక్ నిఘా మరియు పర్యవేక్షణ వ్యవస్థ లు ఉన్నాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన రక్షణ సముపార్జన మం డలి (డిఎసి) సమావేశం ఈ ప్రతిపాదనను ఆమోదించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత సేకరణకు సంబంధించి ఇది రెండవ ప్రధాన నిర్ణయం. ఆగస్ట్ 5న రూ.67,000 కోట్ల విలువైన సేకరణ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. సుమారు రూ.79,000 కోట్ల మొత్తం వ్యయం అయ్యే వివిధ ప్రతిపాదనలను డిఎసి ఆమోదించిందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

### థాయ్‌లాండ్-కాంబోడియాల

## మధ్య కీలక ఒప్పందం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఈ ఏడాది జూలైలో థాయ్‌లాండ్, కాంబోడియా దేశాల మధ్య సరిహద్దు వివాదాలు చెలరేగిన విషయం తెలిసిందే. ఐదు రోజులపాటు రెండు దేశాల ఆర్మీ బలగాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. తర్వాత ఇరుదేశాల అధినేతల చర్చలతో కాల్పుల విరమణ ఒప్పందం అమలోకి వచ్చింది. దీంతో తాత్కాలికంగా రెండు దేశాల మధ్య ఘర్షణలు సద్దుమణిగాయి. తాజాగా మలేషియా వేదికగా రెండు దేశాలు సరిహద్దు వివాదానికి ముగింపు పలికాయి. ఈమేరకు గురువారం ఇరుదేశాల - మిగతా2లో



## పదో తరగతి పరీక్ష ఫీజు

## చెల్లింపు షెడ్యూల్ విడుదల

తెలంగాణ పత్రిక ప్రతినిధి: తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపులకు షెడ్యూల్ విడుదలైంది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ సూచించింది. హెచ్‌ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని-2లో

## మాజీ రాష్ట్రపతి విగ్రహాన్ని

## ఆవిష్కరించిన ద్రౌపది ముర్ము



తెలంగాణ పత్రిక ప్రతినిధి: మాజీ రాష్ట్రపతి కేఆర్ నారాయణన్‌కు చెందిన విగ్రహాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆవిష్కరించారు. కేరళ రాజ్‌భవన్‌లో నారాయణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దళిత కమ్యూనిటీకి చెందిన నారాయణన్.. 1997 నుంచి 2002 వరకు రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు స్మరించేందుకు ఛాతి భాగం వరకు ఉన్న నారాయణన్ ప్రతిమను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పినరయి విజయన్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, బీహార్ గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ పాల్గొన్నారు.

## ఏషియన్ సదస్సు..వర్చువల్‌గా ప్రధాని మోడీ హాజరు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సదస్సు వేదిగా ఇరుదేశాల భారత్ సంబంధాల పురోగతిని సమీక్షించున్నారు. అదే విధంగా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల అధినేతలు పలు ఒప్పందాలు చేసుకొనున్నారు. ఈ సమావేశానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హాజరుకానున్నారు. దీంతో ప్రధాని మోడీ, ట్రంప్ తో భేటీ కానున్నారని, ఇరుదేశాల మధ్య తలెత్తిన టారిఫ్ వివాదాలపై చర్చించనున్నారని వార్తలు పుకార్లు చేశాయి. తాజా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటనతో ట్రంప్, మోడీ భేటీ లేనట్లు తెలుస్తోంది.

# పోచారం కాల్పుల కేసుపై రాచకొండ సీపీ ఏమన్నారంటే

**-మొదటిపేజీ తరువాయి:** గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు A1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు A3 కురువ శ్రీనివాస్, A4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు A2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లింపు షెడ్యూల్ విడుదల

**-మొదటిపేజీ తరువాయి:** ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

## థాయ్‌లాండ్-కాంబోడియాల మధ్య కీలక ఒప్పందం

**-మొదటిపేజీ తరువాయి:** అధినేతలు సుదీర్ఘ చర్చలు సాగించి..అందుకు సంబంధించిన ఒప్పందంపై సంతకాలు చేశారు. అయితే ఈ నెల 25-26న మలేషియా వేదికగా ఏషియాన్ సదస్సు జరగనుంది. ఈక్రమంలో రెండు దేశాలు సరిహద్దు వివాదంపై కీలక ఒప్పందం చేసుకోవడం గమనార్హం. థాయ్‌లాండ్- కంబోడియా మధ్య సరిహద్దు వివాదాల కారణంగా ప్రసాత్ తా ముయెన్ థామ్ సమీపంలో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. సరిహద్దు సమీపంలో జరిగిన ఒక ల్యాండ్ మైన్ పేలుడులో ఐదుగురు థాయ్ సైనికులు గాయపడ్డారు. దీనికి ముందు కూడా ఒక ల్యాండ్ మైన్ పేలి, ముగ్గురు థాయ్ సైనికులు గాయపడ్డారు. 1962లో అంతర్జాతీయ న్యాయస్థానం ఈ ప్రాంతంపై కంబోడియాకు సార్వభౌమాధికారాన్ని ఇచ్చింది. అప్పటి నుంచి ఇరు రెండు దేశాల మధ్య ఘర్షణలు కొనసాగుతున్నాయి.

# సైన్స్ అండ్ టెక్నాలజీలో స్వావలంబన వేగవంతంపై దృష్టి సారిస్తాం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**
సైన్స్ అండ్ టెక్నాలజీలో స్వావలంబనను వేగవంతం చేయడంపై దృష్టి సారించనున్నట్లు చైనా గురువారం ప్రకటించింది. "లోతైన మరియు సంక్లిష్టమైన" మార్పులు మరియు పెరుగుతున్న 'అనిశ్చితి' నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఐదేళ్ల ఆర్థికాభివృద్ధి ప్రణాళికపై నిర్వహించిన నాల్గవ ప్లీనం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఈ ప్రకటన విడుదల చేసింది. ప్రముఖ చైనీస్ జనరల్ జాంగ్ షెంగ్మిన్‌ను సెంట్రల్ మిలటరీ కమిషన్ చైర్‌గా నియమించినట్లు స్థానిక మీడియా జిన్హువా తెలిపింది. ప్రస్తుతం సిఎంసిగా విధులు నిర్వహిస్తున్న జాంగ్, గతవారం అవినీతి ఆరోపణలపై కమ్యూనిస్ట్ పార్టీ నుండి బహిష్కరించబడిన మాజీ రెండవ ర్యాంక్ వైస్ చైర్ హీ వీడాంగ్ స్థానంలో నియమితులయ్యారు. జాంగ్ ఇప్పటికే కమిషన్ సభ్యులు మరియు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన రాకెట్ ఫోర్స్‌లో జనరల్ హోదాను కలిగి ఉన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్..

**-మొదటిపేజీ తరువాయి:** ఇప్పటివరకూ మనం పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చూస్తున్నాం. ఇకపై పట్టణాల్లోనూ నిర్మించుకోవచ్చు. అందుకు తెలంగాణ ప్రభుత్వం జీవో కూడా జారీ చేసింది. మరి ఆ ఇళ్లు ఎలా ఉంటాయి, ఎవరు అర్హులు, ప్రభుత్వం ఏం చెప్పిందో తెలుసుకుందాం. పల్లెలతోపాటూ.. పట్టణాల్లోనూ పేదలు ఉన్నారు. వారు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో.. రేకుల షెడ్లలో ఉంటున్నారు. ఇది గమనించిన తెలంగాణ ప్రభుత్వం.. సరిగ్గా ఎన్నికలు దగ్గర పడుతున్న టైంలో.. వ్యూహాత్మకంగా మంచి జీవో 69 జారీ చేసింది. దాని ద్వారా పట్టణాల్లోని పేదలు కూడా సొంత ఇళ్లను నిర్మించుకోవచ్చు. పల్లెల్లో ఈ పథకం గ్రాండ్ సక్సెస్ అవ్వడంతో.. ఇప్పుడు పట్టణాలపై ఫోకస్ పెట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. పట్టణాల్లో ఎవరు ఇల్లు నిర్మించుకోవచ్చు అనే ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. సచివాలయంలోని తన కార్యాలయంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష జరిపి, సందేహాలకు క్లారిటీ ఇచ్చారు. పట్టణాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేదలు.. సొంత ఇంటిని నిర్మించుకునేలా చేస్తామని తెలిపారు. ఇల్లు ఎలా ఉంటుంది?:పట్టణాల్లో నిర్మించుకునే ఇంటిని 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించుకోవచ్చు. అంటే.. మరీ చిన్నది కాదు, మరీ పెద్దదీ కాదు. జి ప్లస్ 1 తరహాలో నిర్మించుకోవచ్చు. అంటే.. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ నిర్మించుకోవచ్చు. మరోలా చెప్పాలంటే.. గ్రౌండ్ ఫ్లోర్‌లో 200 చదరపు అడుగులు, మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగుల ఇంటిని నిర్మించుకోవచ్చు. కాబట్టి.. ఇంట్లో ఎక్కువ మంది సభ్యులు ఉంటే.. ఫస్ట్ ఫ్లోర్ కూడా యూజ్ అవుతుంది. ఇంటి నిర్మాణంలో కండీషన్లు:పట్టణాల్లో ఇంటిని నిర్మించుకునేవారికి ప్రభుత్వం కొన్ని కండీషన్లు పెట్టింది. 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒక గది, 70 అడుగుల విస్తీర్ణంలో మరో గది నిర్మించుకోవాలి. అలాగే.. వంటగది కనీసం 35.5 చదరపు అడుగులు ఉండాలి. అలా నిర్మించుకుంటేనే.. ఆ ఇంటికి ప్రభుత్వం రూ.5,00,000 మనీ ఇస్తుంది. ఇంటికి తప్పనిసరిగా ఉండాల్సినవి:ఇంటి నిర్మాణంలో కొన్ని అత్యవసరమైనవి ఉంటాయి. అంటే.. బాత్‌రూమ్, టాయిలెట్ వంటివి తప్పనిసరిగా ఉండాలి. అంతేకాదు.. ఇంటిని స్లాబ్‌తో మాత్రమే నిర్మించాలి. ఇలా ఇంటి ప్లాన్ రెడీ చేసుకున్నవారు.. తమకు దగ్గర్లోని హౌసింగ్ డీఈఈ ఆఫీసర్‌ని కలవాలి. ప్లాన్ చూపించాలి. ఆ ఆఫీసర్ అనుమతి ఇస్తే.. అప్పుడు మాత్రమే ఇంటి నిర్మాణం చేసుకునేందుకు వీలవుతుంది. మనీ పంపిణీ ఎలా?: పల్లెల్లో లాగానే.. పట్టణాల్లో కూడా.. సొంత ఇంటి స్థలం కలిగివుండాలి. అలాంటి వారు మాత్రమే ఇంటిని నిర్మించుకోగలరు. ఇది తప్పనిసరి షరతు. ప్రభుత్వం స్థలం ఇవ్వదు. మనీ మాత్రమే ఇస్తుంది. సొంత స్థలంలో షెడ్డు, కనీస సౌకర్యాలతో జీవిస్తున్నవారు.. దరఖాస్తు చేసుకోవచ్చు. వారు తమ స్థలంలో ఇల్లు కట్టుకోవచ్చు. ప్రభుత్వం మొదటి అంతస్తులో రూఫ్ లెవల్ వరకు నిర్మాణం పూర్తైతే.. రూ.1లక్ష ఇస్తుంది. ఆ తర్వాత గ్రౌండ్ ఫ్లోర్, రూఫ్ వేసిన తర్వాత రూ.1 లక్ష ఇస్తుంది. ఫస్ట్ ఫ్లోర్‌లో కాలమ్స్, స్లాబ్, గోడలు నిర్మిస్తే రూ.2 లక్షలు ఇస్తుంది. ఇంటి నిర్మాణం పూర్తయ్యాక చివరి లక్ష రూపాయలను ఇస్తారు.

# 908 కేజీల గంజాయి పట్టివేత.. ముగ్గురి అరెస్ట్

**-మొదటిపేజీ తరువాయి:** బహిరంగ మార్కెట్లో దీని ధర రూ.2.70 కోట్లు ఉంటుందని తెలిపారు. ఒడిశాలోని మల్కన్‌గిరి ప్రాంతం నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర నాసిక్ వైపు రవాణా చేస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేసులో A-1 మొహమ్మద్ కలీం ఉద్దీన్ డ్రైవర్/ గంజాయి ట్రాన్స్‌పోర్టర్, A-2 షేక్ సోహైల్, A-3 మొహమ్మద్ అఫ్జల్ ఏ అబ్బులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన రెహమాన్, ఒడిశాకు చెందిన జిథు , శ్రీకాకుళానికి చెందిన సురేష్, మహారాష్ట్రకు చెందిన మహేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందన్నారు. మహారాష్ట్రకు చెందిన మహేష్ గంజాయిని కొనుగోలు చేస్తున్నాడని తెలిపారు. ఒడిశా రాష్ట్రంలోని మల్కన్‌గిరిలో మారుమూల అటవీ ప్రాంతంలో సురేష్ , జిథు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్లాన్ చేశారని.. గంజాయి సరఫరాలో రెహమాన్ ప్రధాన రవాణాదారుడిగా వ్యవహరిస్తున్నాడని చెప్పారు. రిసీవర్ మహేష్ ఒడిశాలోని జిథు, సురేష్ వద్ద గంజాయి సేకరించారన్నారు. వారి నుంచి ఐషర్ డీసీఎం ట్రాన్స్‌పోర్ట్ వాహనం, నాలుగు మొబైల్ ఫోన్లను సీజ్ చేశామని చెప్పారు. గంజాయిని హెచ్‌డీపీఈ సంచుల్లో నింపి, వాటిని జీడిపప్పు కింద దాచిపెట్టి టార్పాలిన్‌తో కప్పి రవాణా చేస్తున్నారని వివరించారు. హైదరాబాద్ మీదుగా నాసిక్, మహారాష్ట్ర వైపు రవాణా చేస్తున్నారన్నారు. పక్కా సమాచారంతో బండ్లగూడ వద్ద సోదాలు చేయగా గంజాయి పట్టుబడిందన్నారు. ప్రధాన నిందితుడు సురేష్ ఒక్క ట్రిప్‌కు రూ.3 నుంచి రూ.5లక్షల పారితోషికం ఇస్తానని రెహమాన్‌కు ఆఫర్ చేశాడని.. అందుకే గంజాయి సరఫరాకి దాంతో రెహమాన్ అంగీకరించాడన్నారు. నిందితులంతా చిన్ననాటి స్నేహితులుగా దర్యాప్తులో తేలిందని సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య కుమార్ పేర్కొన్నారు.

# బీజేపీ మరో యాక్షన్ ప్లాన్.. విద్యాసంస్థల పక్షాన పోరాడాలని నిర్ణయం

**-మొదటిపేజీ తరువాయి:**

**రూ.10 వేల కోట్ల బకాయిలు ఇవ్వాలి: ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు**

ఈ సందర్భంగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు తమ గోడును వెళ్లబోసుకున్నాయి. 'తెలంగాణలో సుమారు 2500 ప్రైవేట్ విద్యా సంస్థలు ఉన్నాయి. ఇంజనీరింగ్, మెడిసిన్, బీఈడీ, డిగ్రీతో సహా 15 లక్షల మంది విద్యార్థులు ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై ఆధారపడి ప్రైవేట్ కాలేజీల్లో చదువుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఇవ్వడం లేదు. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. కాలేజీల్లో చదువు చెప్పే అధ్యాపకులతోపాటు బోధనేతర సిబ్బందికి జీతభత్యాలు ఇవ్వలేకపోతున్నాం. కాలేజీ అద్దెలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేకపోతున్నాం. జీతాలు రాకపోవడంతో అధ్యాపకులు సైతం నాణ్యమైన విద్యను అందించలేకపోతున్నారు. కాలేజీల నిర్వహణ పెనుభారంగా మారింది. ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో డిగ్రీలు పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో ఆయా విద్యార్థులు ఉన్నత కోర్సులకు వెళ్లలేక, ఉద్యోగాలు పొందలేక ఇబ్బంది పడుతున్నారు. అంతిమంగా 15 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారమవుతోంది. ఫీజు రీయంబర్స్‌మెంట్‌పై ఆధారపడి చదివే విద్యార్థులంతా పేదరికం నుంచి వచ్చిన వాళ్లేనని, వాళ్లు సొంతంగా ఫీజులు కూడా చెల్లించే పరిస్థితి లేదు' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేశారు.

**విజిలెన్స్ టీంలతో బెదిరిస్తున్నారు :ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు**

'ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ఇస్తున్న హామీలేవీ అమలు కావడం లేదు. పోయిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇకపై ప్రతినెలా రూ.500 కోట్ల చొప్పున ఏడాదిలో రూ.6 వేల కోట్లు చెల్లిస్తానని, వీటితోపాటు మిగిలిన బకాయిలన్నీ చెల్లిస్తానని హామీ ఇచ్చారు. అయినా నేటి వరకు ఒక్క నెల బకాయిలు కూడా చెల్లించలేదు. మాటను నిలబెట్టుకోనందుకు తాము సమ్మె నోటీసు ఇస్తే కాలేజీల్లో తనిఖీల పేరుతో విజిలెన్స్ టీంలను పంపి బెదిరిస్తున్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు ఎప్పటికప్పుడు చెల్లిస్తే తనిఖీలు చేసినా తమకు ఇబ్బంది లేదు. మేము పొరపాట్లు చేస్తే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు పేర్కొన్నాయి.

**యాజమాన్యాలతో కేంద్రమంత్రి బండి సంజయ్ చర్చలు..**

కాలేజీల యాజమాన్యాల ఆవేదన విన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్‌లతో మాట్లాడారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేలా విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రుల పక్షాన బీజేపీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. ఈ విషయంలో కాలేజీ యాజమాన్యాలు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలన్నీ చెల్లించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు భవిష్యత్తు కార్యాచరణపై కాలేజీ యాజమాన్యాలతో బండి సంజయ్, లక్ష్మణ్ చర్చించారు. రెండు, మూడు రోజుల్లో ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అందులో వివిధ రూపాల్లో నిరసనలు తెలపడంతోపాటు నవంబర్ మొదటి వారంలో రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో చదివే లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులతోపాటు బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించే విషయంపై చర్చలు జరిపారు. ఒకటి, రెండు రోజుల్లో బీజేపీ పక్షాన రాష్ట్ర నాయకత్వం యాక్షన్ ప్లాన్‌ను ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

## రౌడీషీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సమావేశంలో.. పోటీలో ఉన్న అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సహా, ఉప ఎన్నిక కోఆర్డినేటర్లుగా ఉన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ సీనియర్ నేతలు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్,మాజీ ఎమ్మెల్సీ మహమూద్ అలీ, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, జి జగదీశ్ రెడ్డి, లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పాల్గొన్నారు. ఈ సమావేశం సందర్భంగా పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు ఎత్తుగడలు, కార్యాచరణకు సంబంధించి, అధినేత కేసీఆర్ సమావేశంలో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో రాష్ట్రంలో దిగజారిన అభివృద్ధి గురించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ప్రమాదకర పరిస్థితులను గురించి వారికి ఇంటింటికీ తిరిగి వివరించాలని పార్టీ నేతలకు అధినేత కేసీఆర్ ఉద్బోధించారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనాకాలంలో అమలు చేసిన అభివృద్ధికార్యక్రమాలు, మానవీయ కోణంలో అమలుచేసిన సంక్షేమ పథకాలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎందుకు మాయమయ్యాయనే విషయాన్ని ప్రజలతో కలిసి చర్చించాలని అధినేత కేసీఆర్ సూచించారు.

## కేసీఆర్‌తో బీఆర్ఎస్ కీలక నేతల భేటీ.. పలు కీలక అంశాలపై చర్చ

**-మొదటిపేజీ తరువాయి:** మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తో గులాబీ పార్టీ కీలక నేతలు ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో గురువారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై గులాబీ బాస్ కేసీఆర్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితారెడ్డి, మహమూద్ అలీ, జగదీశ్వర్ రెడ్డి చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజ్ శ్రావణ్, రసమయి బాలకిషన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, పద్మ దేవేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై బీఆర్ఎస్ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేస్తున్నారు. అయితే, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికని కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. సిట్టింగ్ స్థానాన్ని తామే మళ్లీ గెలవాలని పార్టీ శ్రేణులకు మార్గనిర్దేశం చేశారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో కేటీఆర్, హరీశ్‌రావులతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్‌తో భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది

# ధర్మం కోసం ముందుకు సాగండి...!

**-లోకల్ మీడియాకు దత్తగిరి పీఠాధిపతుల సూచన**

**సంగారెడ్డి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**





నేటి అత్యాధునిక ప్రపంచంలో మీడియా ప్రభావం అపారంగా ఉందని,జాతీయ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకూ ప్రతి విషయం ప్రజల దృష్టికి చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండలం బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమంలో బ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరనంద గిరి మహారాజ్ పేర్కొన్నారు. బుధవారం ఆశ్రమ ఆవరణంలో " విదుర లోకల్ న్యూస్ ఛానల్" ను లాంఛనంగా ప్రారంభించారు.పీఠాధిపతులు మాట్లాడుతూ... "ఈ శక్తివంతమైన సాధనం ధర్మ పరిరక్షణ, సనాతన సాంస్కృతిక విలువల ప్రచారం వైపు దారితీసేలా ఉండాలని సమాజంలో ఆధ్యాత్మిక జాగృతి కలిగించడమే నిజమైన మీడియా ధర్మం" అని పేర్కొన్నారు. మీడియా ప్రతినిధులు, యాజమానులు వాస్తవాలను ప్రజల ముందుంచే క్రమంలో ధర్మబద్ధతను, నిష్పక్షపాత ధోరణిని పాటించాలని సూచించారు. కార్యక్రమంలో శివశక్తి ఫౌండర్ డాక్టర్ అరుణ్‌కుమార్, సమన్వయకర్త సాయి కుమార్ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జ్ ఎంపీ శ్యామ్‌రావు, జిల్లా కార్యదర్శి బి. సంగమేశ్వర్‌తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకోవాలి

**-నరేంద్ర మోడీకి బీసీ జాక్ లేఖ**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక**



స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో జోక్యం చేసుకోవాలని బిసి జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినారు. హన్మకొండ హరిత కాకతీయ హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో లేఖని విడుదల చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్న బిల్లుపై కేంద్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం, రిజర్వేషన్లు తగ్గిపోయిన పరిణామాలు లేఖలో వివరిస్తూ రాజకీయ ప్రాతినిధ్యంలో ఎంబీసీ లకి సంచార జాతులకి జరిగిన అన్యాయాన్ని కూడా లేఖ ద్వారా ప్రధానమంత్రి కి తెలియజేసినారు. తమిళనాడు తరహాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 69 శాతం రిజర్వేషన్లని చట్టబద్ధం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చిన విధంగానే తెలంగాణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధానిగా మీరు జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని డాక్టర్ శేషు తెలియజేసినారు. మహిళా బిల్లు సమస్యని ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించిన విధంగానే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల కోసం చూపిన చొరవ విధంగానే తెలంగాణలో బీసీల రిజర్వేషన్ల విషయంలో కూడా ప్రధాని జోక్యం చేసుకొని బీసీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసినారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 42 శాతం రిజర్వేషన్లను సాధించటానికి కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని రిజర్వేషన్ల కోసం పార్లమెంటును వేదికగా చేసుకొని పోరాడి రిజర్వేషన్లను సాధించాలని అభిప్రాయపడినారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలులోకి వచ్చిన తరువాత రిజర్వేషన్ల పరిమితి 50 శాతం దాటకూడదనే నిబంధనకి అర్థం లేదు కాబట్టి 50 శాతం పరిమితిని ఎత్తివేసి బిసి రిజర్వేషన్ల పెంపుకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. లేఖలో రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరుగుతున్న అన్యాయానికి సంబంధించిన పూర్తి వివరాలు లేఖ ద్వారా అందజేశాం కాబట్టి రిజర్వేషన్ల విషయంలో ప్రధాని జోక్యం చేసుకుంటారని ఆశిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ధారబోయిన సతీష్, ఎదునూరి రాజమౌళి, ఎంబీసీ నాయకులు డాక్టర్ పాలడుగుల సురేందర్ కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, బుట్టి శ్యామ్ యాదవ్, సోమిడి అంజన్ రావు, చిన్నాల యశ్వంత్ యాదవ్, దామెరకొండ కొమరయ్య, వేణు చారి, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో పేదల 'డబుల్' బెడ్ రూములు!

**- మౌలిక వసతులు కరువు**

**- డ్రైనేజీ లేక దుర్భర జీవనం**

**భిక్కనూరు, అక్టోబర్ 23,( తెలంగాణ పత్రిక)**

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో 50 కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం నేడు అనేక సమస్యల వలయంలో చిక్కుకుపోయింది. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఇళ్లు మౌళిక వసతులు లేక పగిలిపోయిన డ్రైనేజీ తో పలు రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది, రాత్రి వేళలో బహిర్భుమి కి వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి లబ్ధిదారులు నిత్యం ఎంతమంది పాలకులకు అధికారులకి విన్నవించిన తమ సమస్యలు తీరడం లేదు.

**మౌలిక సదుపాయాల కొరత:**

ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసి ఇళ్లను పొందిన లబ్ధిదారులకు నివాస స్థలాల్లో కనీస మౌలిక వసతులు లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. కాలనీలో ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లోపంతో మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తూ దుర్గంధాన్ని సృష్టిస్తోంది. దీంతో కాలనీవాసులు అనారోగ్యాల పాలవుతున్నారు.



పిచ్చిమొక్కలు పెరిగి దోమలు, విష కీటకాల బెడద ఎక్కువై రాత్రిళ్లు భయంతో గడపాల్సిన పరిస్థితి ఏర్పడింది. పారిశుద్ధ్య పనులు కూడా సక్రమంగా జరగడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ తాజా నిర్ణయం:**

ఈ సమస్యలపై దృష్టి సారించిన ప్రస్తుత ప్రభుత్వం, లబ్ధిదారులకు ఉపశమనం కల్పించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేసుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించింది. అదే సమయంలో, ఇళ్లను పొందిన తర్వాత కూడా నివాసం ఉండకుండా ఖాళీగా ఉంచినట్లయితే వారి కేటాయింపులను రద్దు చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ చర్య ఇళ్లను నిజమైన నిరుపేదలకు అందించడానికి తోడ్పడుతుందని అధికారులు భావిస్తున్నారు. మొత్తం మీద, ప్రభుత్వాలు మారినా పేదల సొంతింటి కల మాత్రం సమస్యల వలయం నుంచి ఇంకా బయటపడలేదనేది ప్రస్తుత పరిస్థితి. లబ్ధిదారులకు త్వరితగతిన పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో ఇళ్లను అప్పగించాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

# గిరిజన సమస్యలపై ప్రజా రాజగోల్ యాత్ర చేపడతాం

**-సేవాలాల్ సేన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భానుతు నాగేశ్వరరావు నాయక్..**

**మఠంపల్లి, అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)**



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలో కృష్ణ తండాలో సేవాలాల్ సైనికుల ఆధ్వర్యంలో లంబాడి బిడ్డల సమస్యలపై ప్రజా రాజగోల్ యాత్రను హుజూర్ నగర్ నియోజకవర్గ సేవలాల్ మహిళా కమిటీ అధ్యక్షురాలు బుజ్జి భాయి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాసూర్యాపేట జిల్లా సేవాలాల్ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరరావు నాయక్ హాజరై మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని చేస్తున్న దుష్ప్రచారని తిప్పికొడుతూ త్వరలో ప్రజా రాజ్ గోల్ల్ యాత్రను చేపడుతున్నట్టు తెలిపారు, అదే విధంగా బంజారా లు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని, అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా సాగు జీవనం చేసుకుంటూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నియోజకవర్గం కన్వీనర్ బానోతు మట్టపల్లి నాయక్, సేవాలాల్ సేన నియోజకవర్గ కన్వీనర్ భూక్య తులసియా నాయక్,సేవాలాల్ గ్రామ శాఖ అధ్యక్షురాలు నాగమణి, మూడవ పొట్టి, తేజావత్ ద్వావాలి, కేతావత్ కంసేలి, రూపావత్ అంబాలి, రమాత అమ్ములు, ఆర్. పొట్టి తదితర మహిళలు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల మహాధర్నాను విజయవంతం చేయాలి...

**-బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు కొప్పు సురేష్ మహారాజ్....**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**



వంగూరు మండల కేంద్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు కొప్పు సురేష్ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

అత్యంత ఎక్కువ జనాభా కలిగి అత్యల్ప ప్రయోజనాలు పొందుతూ అన్ని రంగాల్లో నష్టపోతున్న బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని, పార్లమెంటు లో చట్టం చేసి భారత రాజ్యాంగం లోని 9 వ షెడ్యూల్ లో చేర్పిస్తేనే బీసీ లకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ నెల 24 వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న మహాధర్న మహా పోరాటంలో బీసీ మేధావులు, ఉద్యోగులు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వంగూరు మండల జేఏసీ నాయకులు రవి, లింగం, విజయ్,కల్వకుర్తి మండల జేఏసీ నాయకుల కొప్పు కృష్ణ ,ప్రమోద్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ లో అంతర్రాష్ట్ర చెక్పోస్టులను ఎత్తివేయాలి

**తెలంగాణ దినపత్రిక. అక్టోబర్. 23**



నిజాంబాద్ జిల్లా సాలూరు మండలంలోని మహారాష్ట్ర సరిహద్దులోఉన్న తెలంగాణ రాష్ట్రం సంబంధించిన చెక్ పోస్టులుఎత్తివేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిజాంబాద్ జిల్లాకు 35.కిలోమీటర్ల దూరంలో ఉన్న సాలూరు వద్ద ఉన్న చెక్ పోస్ట్ ను సంబంధిత అధికారులు తొలగించడం జరిగింది. మహారాష్ట్రకు దగ్గరగా ఉన్న తెలంగాణ చెక్ పోస్ట్ ను తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల అనుసారం ఈరోజు సాలూరు చెక్ పోస్ట్ లో ఉన్న ఫైళ్లను కట్టలు కట్టి మరియు కమర్షియల్ టాక్స్ అధికారులను చెక్పోస్టుల నుంచి తొలగించడం జరిగింది చెక్ పోస్ట్ కు సంబంధించిన కార్యాలయ బోర్డులను మరియు బార్కెట్లను తీసివేయడం జరిగింది. కార్యాలయంలో ఉన్న రికార్డులను అన్నిటిని సంచులలో మూట కట్టడం జరిగింది ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మొత్తం చెక్పోస్టులను ఎత్తివేయాలని ఉత్తర్వులు జారీ చేసింది.

# ఈనెల 24 నుంచి ఎస్ఏ పరీక్షలు



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22**

జిల్లాలో సంగ్రహణాత్మక మూల్యాంకనం -1 (ఎస్ఏ) పరీక్షలు అక్టోబర్ 24 నుంచి 31 వరకు జరగనున్నట్లు జిల్లా డీసీఈబీ ఛైర్మన్, డీఈవో డి. వాసంతి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మొత్తం 70,840 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు రాయనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన టైమేబుల్ ప్రకారం పరీక్షలు నిర్వహించాలనీ ఆదేశాలు ఇచ్చారు.

# హనుమంత్ రావు ఇంట్లో సత్యనారాయణ స్వామి వ్రతం పూజలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, ఎమ్మెల్యే నాయిని.



**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 23:**

ఇటీవల జరిగిన ఘటనపై హనుమంత్ రావు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే. నిత్యం పార్టీ అభివృద్ధి, ప్రజల అభ్యున్నతికి పాటుపడే వ్యక్తి మరింత ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే. హైదరాబాద్, అంబర్‌పేటలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పార్లమెంటు సభ్యులు ఉత్పల హనుమంత్ రావు స్వగృహంలో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రత పూజ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారితో కలిసి పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. హనుమంత రావు ప్రత్యేక ఆహ్వానంతో హాజరై, వ్రతాన్ని తిలకించి పూజలో పాల్గొన్నారు. పూజ అనంతరం ఇటీవల కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన హనుమంత్ రావు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. జీవితమంతా ప్రజాసేవకు అంకితభావంతో ఉండే పెద్దలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ పూజ కార్యక్రమ వేడుకలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

**మఠంపల్లి, అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)**



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారద్యంలో ఈనెల 25న సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల నిరఘునాథపాలెం మాజీ ఎం పి టి సి,మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడి సామెల్ కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ 150ప్రవైట్ కంపినీలు, రెండు వేల నుండి ఐదు వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఈఅవకాశాన్ని సద్వినియాగం చేసుకొని నిరుద్యోగులు వారి బంగారు భవిష్యత్ కు దారులు వేసుకోవాలని ఆయన కోరారు.

# మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

**మఠంపల్లి, అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)**



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారద్యంలో ఈనెల 25న సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని హుజుర్ నగర్ నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కుక్కల నాగరాజు కోరారు.గురువారం ఆయన మాట్లాడుతూ 150ప్రవైట్ కంపినీలు, రెండు వేల నుండి ఐదు వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఈఅవకాశాన్ని సద్వినియాగం చేసుకొని నిరుద్యోగులు వారి బంగారు భవిష్యత్ కు దారులు వేసుకోవాలని ఆయన కోరారు.

# రామచంద్రాపురం సదర్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం యాదవ సంగం సదర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్‌లో సదర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై యాదవ సమాజానికి సదర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యాదవ సోదరులు దున్నపోతులను ఆకర్షణీయంగా అలంకరించి, వాటితో విన్యాసాలు ప్రదర్శించి సందడి చేశారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్‌ను యాదవుల సంప్రదాయ పద్ధతిలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సదర్ ఉత్సవం యాదవ సమాజ ఆత్మీయత, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సంప్రదాయ పండుగలను భవిష్యత్ తరాలకు పరిచయం చేస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని చెప్పారు.

## ఘనంగా సినీ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు

నేరేడుచర్ల: అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలను నేరేడుచర్ల ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కాల్వ సైదులు నాయుడు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల పట్టణం లోని వెంకట్రామా సినిమా థియేటర్లో అభిమానులు అందరు కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 50 మంది గర్భిణీలకు,వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ప్రభాస్ అభిమానులు దేవిరెడ్డి నాగిరెడ్డి ,ఇంజమూరి అజయ్, మచ్చ శ్రీకాంత్, ఇంజమూరి శ్రీనివాస్, నన్నెపంగ ఉదయ్, కరుణాకర్ రెడ్డి, ఆలంపెల్లి రామకృష్ణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై విమర్శలు చేసిన కేటిఆర్ కు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 22



ఉప ఎన్నికల నేపథ్యంలో ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్న కేటీఆర్ ఒక్కసారి మీ పాలన గురించి ఆలోచించు. మా ముఖ్యమంత్రి సమర్ధతో ఏంటో మీ కుటుంబం మొత్తం చూసింది. మీ పాలనలో ఎమ్మెల్యేలను, మంత్రులను ఏ మేరకు గౌరవించారో ప్రజలు గమనించారు. దళిత నాయకుడు అని చూడకుండా ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తొలిగిస్తే సొంత పార్టీ దళిత నేతలు మాట్లాడిన దాఖలాలు లేవు. సమర్డులైన అధికారులను పక్కనపెట్టి రిటైర్డ్ అధికారూలతో పాలన చేసిన్రు. నీ సొంత చెల్లె మీ అవినీతి బాగోతలను బయటడితే మాట్లాడిన దాఖలాలు లేవు. మీ మాటలను తెలంగాణ సమాజం అసైహించుకుంటుంది. మా ముఖ్యమంత్రిని విమర్శిస్తే గొప్పోడిని అయితననుకోవడం నీ అవివేకం. పోలీసులు అసమార్డులు అంటున్నావే. రానున్న రోజుల్లో తెలంగాణ పోలీస్ లు సమర్థుల, అసమార్థుల చూపిస్తారు.

## మండల సమాఖ్య సభ్యులకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

గొల్లపల్లి అక్టోబర్ 23తెలంగాణ పత్రిక



గొల్లపల్లి మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు కార్యక్రమంలో పి ఎం జె జె బి వై,పీఎం ఎస్బివై, అటల్ పెన్షన్ యోజన , సైబర్ సెక్యూరిటీ సుకన్య సమృద్ధి యోజన మరియు బ్యాంకు రుణాల సద్వినియోగం పై అవగాహన కల్పించారు ఇట్టి కార్యక్రమానికి ఏజియం శ్రీలత, ఎల్ డియం రామ్ కుమార్, ఆర్ఓ మీరోనా బ్యాంక్ మేనేజర్ అవినాష్ సి సిలు, వెంగల్దాస్ గంగాధర్, శ్రీనివాస్ మహేష్, మల్లేశం మండల సమాఖ్య సిబ్బంది , మండల సమాఖ్య ప్రతినిధులు, గ్రామ సంఘాల ప్రతినిధులు మధుసూదన్, సి ఎఫ్ఎల్ రమేష్, వెంకటేష్. బ్యాంకు కరస్పాండెంట్ మహిళా సంఘల సభ్యులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)





కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అన్నది అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు. ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ రకమైన వ్యాధులతో వస్తున్నారో కూడా తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి సందర్శన సందర్భంగా రోగులతో మమేకమయ్యారు. వారిని వ్యక్తిగతంగా పలకరించి, ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోగులకు సరైన వసతులు, పరిశుభ్రత, వైద్యులు మరియు సిబ్బంది సహకారం తగిన విధంగా అందుతున్నాయా లేదా అని విచారించారు.రోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, వాటిని వివరంగా విన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స, మందులు, పరీక్షలు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా రోగుల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆయన సూచించారు.వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు కు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట స్థానిక సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వేగంగా అనుమతులు మంజూరు చేయాలి

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కలెక్టర్ పిలుపు ప్రభుత్వ సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

సంగారెడ్డి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.





సంగారెడ్డిజిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి, అవసరమైన అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి కన్వీనర్‌గా జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ వ్యవహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ు జిల్లాలో పరిశ్రమల అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రూ. 24 లక్షల సబ్సిడీకి డిపిసి ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ వర్గాల యువత పరిశ్రమల స్థాపనలో ముందుకు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రా మెటీరియల్స్ సరఫరా, భూకమతాల మంజూరు, విద్యుత్ కనెక్షన్లు, ఇతర అనుమతులపై వచ్చిన దరఖాస్తులను సమీక్షించి, పూర్తి అయిన ఫైళ్లను త్వరితగతిన మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ తుల్జా నాయక్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమలకు వేగంగా అనుమతులు జారీ చేసే ప్రక్రియను పారదర్శకంగా అమలు చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (PCB), హెచ్ఎండిఏ, డిటిసిపి, ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమాచార లోపం, అవినీతిపై నల్ల తీగల విష్ణు ధ్వజం

-పాఠశాలల్లో చట్టాలపై అవగాహన అత్యవసరం

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి జితేందర్, అక్టోబర్ 23:



భారతదేశంలో చట్టాలపై సామాన్య ప్రజలకు ఉన్న అపారమైన అజ్ఞానం వ్యవస్థాగత వైఫల్యానికి, పెచ్చరిల్లుతున్న అవినీతికి ప్రధాన కారణమని సామాజికవేత్త నల్ల తీగల విష్ణు తీవ్రంగా ధ్వజమెత్తారు. ప్రభుత్వ సేవలు, పౌర సదుపాయాల విషయంలో పౌరులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగుల నిర్లక్ష్యం దేశ అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థాగత నిర్లక్ష్యం – అవినీతికి ద్వారాలు: డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, భూమి రిజిస్ట్రేషన్ వంటి సాధారణ ప్రభుత్వ దరఖాస్తుల విషయంలో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు సరైన సమాచారం ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని, 'మీ సేవ', 'ఈ-సేవ' లేదా బయట జిరాక్స్ షాపులను ఆశ్రయించమని సులభంగా తప్పించుకుంటున్నారని విష్ణు ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వం జీతాలిచ్చి నియమించిన ఉద్యోగులే ఇలా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం శోచనీయం. "ప్రభుత్వ ఫీజు రూ.150 నుంచి రూ.500 వరకు ఉంటే, బ్రోకర్లు ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్నా, లేకున్నా రూ.3000 నుంచి రూ.5000 వరకు వసూలు చేస్తున్నారు. ఈ వ్యవస్థీకృత అవినీతిని ప్రోత్సహించడంలో ప్రభుత్వ అధికారుల నిస్సత్తువ, అవగాహన లోపం ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. ఈ కారణంగానే భారతదేశం అనేక అభివృద్ధి సూచికల్లో వెనుకబడిపోతోంది" అని విష్ణు స్పష్టం చేశారు. చట్టాలపై అజ్ఞానం – నేరాలకు హేతువు: ప్రభుత్వ సేవలతో పాటు, పౌరులకు తమ ప్రాథమిక హక్కులు, చట్టాలు, న్యాయ ప్రక్రియల గురించి తెలియకపోవడం అత్యంత ప్రమాదకరం. సివిల్ కేసు, క్రిమినల్ కేసు తేడా ఏమిటి, సమస్య ఎదురైనప్పుడు ఎలా ఫిర్యాదు చేయాలి వంటి అతి సాధారణ విషయాలు కూడా తెలియని స్థితిలో ప్రజలు ఉన్నారు. ఈ అజ్ఞానం కారణంగానే ప్రజలు సులభంగా మోసాలకు గురవుతున్నారు, వారి హక్కులను కాలరాస్తున్నారు. పాఠశాల విద్యలో చట్టాల సిలబస్ ఆవశ్యకత: ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం విద్యలోనే ఉందని నల్ల తీగల విష్ణు బలంగా విశ్వసిస్తున్నారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠశాల సిలబస్‌లో రాజ్యాంగంలోని ముఖ్యమైన సెక్షన్లు, ప్రాథమిక హక్కులు, మహిళల హక్కులు మరియు 'పౌరులు తమ పనులు స్వయంగా ఎలా చేసుకోవాలో' తెలిపే ప్రభుత్వ దరఖాస్తు విధానాలను విధిగా చేర్చాలని ఆయన ప్రతిపాదించారు. న్యాయ ప్రక్రియపై అవగాహన: విద్యార్థి దశలోనే ఐపీసీ లోని సెక్షన్లు, పోక్సో చట్టం వంటి కీలకమైన చట్టాల గురించి అవగాహన కల్పించాలి. తద్వారా నేరం చేస్తే ఎదురయ్యే పరిణామాలు, శిక్షల గురించి తెలిసి, నేరాలకు పాల్పడకుండా భయం పుడుతుందని ఆయన వాదించారు. స్వయం-సమృద్ధి పౌరుల నిర్మాణం: ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తులు నింపడం, ఆర్టీఐ (సమాచార హక్కు చట్టం) ద్వారా సమాచారం అడగడం వంటివి నేర్పిస్తే, పౌరులు ఎవరిపైనా ఆధారపడకుండా తమ పనులను నిర్భయంగా, అవినీతి రహితంగా చేసుకోగలుగుతారు. రాజకీయ నాయకుల స్వార్థం – విద్యను అడ్డుకోవడంపై ఆరోపణలు: "ప్రజలు ఎడ్యుకేట్ అయితే ఫీచర్‌లో రాజకీయాలు దెబ్బతింటాయి, అందుకే జనాలకు ఎడ్యుకేట్ చేయకుండా ఈ రాజకీయ వేత్తలు ఇలా తయారు చేస్తారు" అని విష్ణు తీవ్ర ఆరోపణ చేశారు. జనాలకు చట్టాలపై పూర్తి అవగాహన వస్తే, తమ రాజకీయ భవిష్యత్తు దెబ్బతింటుందని రాజకీయ నాయకులు భయపడుతున్నారని ఆయన మండిపడ్డారు. పౌరులు అజ్ఞానంలో ఉన్నంత కాలం వారిని ఓటు బ్యాంకుగా వాడుకోవడానికి, మోసం చేయడానికి సులభంగా ఉంటుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయనేది ఆయన అభిప్రాయం.జైలుకెళ్లాక నేర్చుకునే చట్టాలు, విద్య ద్వారా ముందుగానే

## పటాన్‌చెరు అభివృద్ధికి నూతన ఊపిరి - మూడు మున్సిపాలిటీలకు రూ.45 కోట్ల నిధులు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నూతన ఊపిరి లభించింది. గుమ్మడిదల, ఇస్నాపూర్ మరియు గడ్డపోతారం మున్సిపాలిటీలకు చెరో రూ.15 కోట్లు, మొత్తం రూ.45 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కార్మిక, ఉపాధి, గనులు శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామిలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధులను రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, పారిశుద్ధ్య సదుపాయాలు, వీధి లైటింగ్ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరు పరిసర ప్రాంతాల ప్రజలు ఎన్నాళ్ళుగా ఎదురుచూస్తున్న అభివృద్ధి ఆశలను ఈ నిర్ణయం నెరవేర్చిందని, ప్రభుత్వం తీసుకున్న ఈ ప్రజాహిత నిర్ణయం ప్రాంత సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తుందని కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

# కొండాపూర్ లో ఉద్రిక్తత, ఇసుక తరలింపుపై రైతుల ఆందోళన

**-మూల వాగు నుండి ఇసుక రవాణా నిలిపివేత. ఇతర గ్రామాల ట్రాక్టర్లు రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన రైతులు..**

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక

కోనరావుపేట మండలం కొండాపూర్ గ్రామ పరిధిలోని మూల వాగు నుండి స్థానిక తాసిల్దార్ అనుమతితో ఇసుక రవాణా జరుగుతున్న నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఇసుక తరలింపు అనుమతులు ఉండడంతో చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ట్రాక్టర్లు కొండాపూర్ వాగుకు చేరుకుంటున్నాయి. దీంతో స్థానిక రైతులు,గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ




ట్రాక్టర్లను అడ్డుకుని ఆందోళన చేపట్టారు. ఇతర గ్రామాల నుండి ఇసుక ట్రాక్టర్లు అధిక సంఖ్యలో వచ్చి ఇసుకను తరలించడం వలన కొండాపూర్ గ్రామ భూగర్భ జలాలు, గ్రామానికి నీటి సరఫరా చేసే నల్లల బావి త్వరగా అడుగంటిపోతాయని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంతో భవిష్యత్తులో పంటలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడతామని ఆవేదన చెందారు. తాసిల్దార్ కార్యాలయం జారీ చేసిన ఇసుక అనుమతులను కేవలం కొండాపూర్ గ్రామస్థులకు మాత్రమే పరిమితం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర గ్రామాల వారికి అనుమతులు ఇవ్వడం ఆపివేసి, గ్రామ భూగర్భ జలాలను కాపాడాలని వారు కోరారు. ఇసుక తరలింపు జరుగుతున్న చోట ట్రాక్టర్లను అడ్డుకుని నిరసన తెలిపారు. పరిస్థితి అదుపులోకి రావడానికి రెవెన్యూ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరుపుతున్నారు.

# సీ.ఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**-కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల మేలు కోరే ప్రభుత్వం. శైలందర్ రెడ్డి**

వెల్గటూర్ అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)

వెల్గటూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ముత్తునూర్, రాంనూర్, ముక్కట్రావుపేట గ్రామాలలో రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి మాట్లాడుతూ,ముత్తునూర్ గ్రామంలోని పంపు హౌస్ పైప్ లైన్ల రిపేర్ పనులు ఉన్నాయని గత కొద్దిరోజుల క్రితం సంక్షేమ మంత్రివర్యులు



లక్ష్మణ్ కుమార్ దృష్టి తీసుకెళ్లగా వారు వెంటనే స్పందించి ప్రత్యేక దృష్టితో వెంటనే రూ.81లక్షల మంజూరు చేయించడం హర్షనీయం అని పేర్కొన్నారు. ఈ పంప్ హౌస్ పైపు లైన్లు రిపేర్ చేయడం ద్వారా పరిసర ప్రాంతలైన ముత్తునూర్, రాంనూర్, ముక్కట్రావు పేట గ్రామాలకు చెందిన సుమారు 1632 ఎకరాలు రైతులకు మేలుచేకూరతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మెరుగు మూరళి గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గొల్ల తిరుపతి, మాజీ ఎంపిటిసి అనుమాల మంజుల, కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పుదరి రమేష్, భైరం రెడ్డి, ముక్తేశ్వరా ఎత్తిపోతల సాగునీటి సహకార సంఘ చైర్మన్ గొల్ల రాజలింగు, మాజీ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, గాదాసు పోచయ్య, సప్ప లింగయ్య, గాజుల విజయ్, శ్రావణ్ రెడ్డి, గెల్లు శ్రీను, మన్నే జితేందర్, వెలగందుల సంతోష్, నారాయణ, శ్రీధర్, ఆశయ్య, రామిండ్ల లక్ష్మణ్, బోడుక గంగయ్య, ఎనగందుల నరేష్, మేడి మల్లేష్, భూమయ్య, గొల్ల రాజయ్య, సంఘ తిరుపతి, బోరే ఆశక్క, సంఘ అమృత, సింగం భూమక్క, తదితరులు పాల్గొన్నారు.

# సంచార జాతులు కూటికోసం సర్కస్ ఫైట్లు

సంగారెడ్డి అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

సంగారెడ్డి పట్టణంలో భువనగిరి ప్రాంతానికి చెందిన సంచార జాతి కొన్ని కుటుంబాలు తమ పొట్టకూటి కోసం తరతరాలుగా విధుల్లో సర్కస్ చేస్తూ జీవనం సాగిస్తున్నాయి. రోజుకో వీధిలో గల్లి సర్కస్, ఏర్పాటుచేసి, పలు విన్యాసాలతో ప్రజలను ఆకట్టుకుంటున్నారు. సర్కస్ ముగిసిన తర్వాత ప్రజలు ఇచ్చే డబ్బులే వారి ఆధారం కుటుంబ పోషణ కోసం ఈ కుటుంబాలు రిస్క్ తో కూడిన స్వీట్లు చేస్తూనే ఉంటారు. అలాంటప్పుడు వైర్ మీద నడుస్తూ లాంగ్ జంప్ లు ఐ జంపులు చేస్తూ, వారికి ఏమన్నా అయితే ఆదుకునే నాధుడు ఎవరు. ఇలాంటి



ప్రశ్నలకు సమాధానం ఇవ్వని గవర్నమెంట్ ఎలా పని చేస్తుందో చూడాలని గల్లీ సర్కస్ ఏర్పాటు చేసినటువంటి బస్తీలో ప్రజలందరూ అనుకుంటున్నా నినాదం ఇది. వారికి కూడా ఒక జీవన ఆధారం కల్పించి ప్రభుత్వం వెంటనే ఇలాంటి కుటుంబాలను ఆదుకోవడంలో ముందుండాలని ఆలోచన ప్రభుత్వానికి రావాలని ప్రజలు కోరారు. డిస్కో చేసినటువంటి పని ఆడవారు గాని మగవారు గాని వారికి అంత రిస్కు పని చేసే పని ఏముందని అనుకుంటున్నారు . కూటికోసం కోటి విద్యలు అంటూ కొనసాగిస్తున్నటువంటి వీళ్ళ ప్రయాణం ఏడ దాక వెళుతుందో చూడవలసి ఉంటుంది. ప్రభుత్వం ఏమైనా ఆదుకుంటుందా లేదా వారి పనులు వారు చేసుకుంటారా అని ప్రశ్నార్థకంగా మిగిలిన ప్రశ్న ఇది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలించిన జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23

జగిత్యాల పట్టణంలోని మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, రైతులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.మొక్క జొన్న తేమశాతాన్ని జీవన్ రెడ్డి తేమశాతం యంత్రంతో పరిశీలించారు.ఎకరానికి 18 క్వింటాళ్ల వరకు మాత్రమే మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నారనీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.తేమ శాతం వచ్చిన మొక్కజొన్న తక్షణమే కొనుగోలు చేయాలని సూచించారు.రైతులకు మద్దతు ధర లభించాలంటే కొనుగోలు కేంద్రాలు ఉంటేనే సాధ్యం అవుతుంది.రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నాం.గతంలో కేంద్రం నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసింది.రాష్ట్ర ప్రభుత్వానికి నాఫెడ్ మద్దతుగా ఉంటే అపరిమితంగా కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. దళారులను నిలువరించేందుకు ప్రభుత్వం మొక్కజొన్న విక్రయించే రైతు లు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసిన



తర్వాత మార్కెట్ కు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టడం హర్షణీయం.మొక్కజొన్న కొనుగోలు పై విధించిన 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితిని సడలించి, 30 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు లేఖ రాశామన్నారు.వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి,నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా కృషి చేయాలన్నారు.ఉత్తర తెలంగాణ జిల్లాలలో మొక్కజొన్న పై అవగాహన పెరిగి, కొయ్య మొక్క సాగు చేస్తుండడం తో పెట్టుబడి వ్యయం తగ్గడంతో పాటు, దిగుబడి పెరుగుతుంది. మొక్కజొన్న ఎకరానికి 30 నుండి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంటే 18 క్వింటాళ్ల కొనుగోలు పరిమితి తో రైతులు దళారీల బారిన పడి నష్టపోయే అవకాశం ఉంది.మొక్కజొన్న కొనుగోలు పై 18 క్వింటాళ్ల పరిమితి నిబంధన సడలించాలని అన్నారు.రైతులు సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచాలని సూచిస్తున్న కేంద్ర ప్రభుత్వం రసాయనిక ఎరువులకు కల్పిస్తున్న రాయితీని సేంద్రీయ ఎరువులకు కల్పిస్తే రైతులు సేంద్రీయ ఎరువులు వైపు మల్లె అవకాశం ఉంటుందని అన్నారు.రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని సూచించారు. అమెరికాతో ఒప్పందంలో భాగంగా మొక్క జొన్న దిగుమతి చేసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు పత్రికల్లో చూశానని, విదేశాల నుండి మొక్క జొన్న దిగుమతి చేసుకుంటే, స్థానికంగా మొక్క జొన్న డిమాండ్ పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.మొక్కజొన్న కొనుగోలు ఎకరానికి 18 క్వింటాళ్ల కొనుగోలు సడలించాలని కోరుతూ రాసిన లేఖను మార్కెట్ కార్యదర్శికి అందజేశారు.ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జున్ను రాజేందర్, అల్లాల రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపాధ్యాయుల అందిస్తున్న ప్రోత్సాహం అభినందనీయం

**-ఎండి సలీం షరీఫ్ ఎంఇఓ కోదాడ**

కోదాడ : అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక )

కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్) పోటీ పరీక్షలకు శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు డి. మార్కండేయ, ఎస్ కె . ఖాజా మియా, బడుగుల సైదులు సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ పుస్తకాలు కొనుగోలు చేసి 8 వ తరగతికి చెందిన 30 మంది విద్యార్థులకు అందజేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులను కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్




అభినందించి ఆయన మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కష్టపడి ఉపాధ్యాయుల సహకారం ప్రోత్సాహంతో పోటీ పరీక్షలలో ఎంపిక కావాలని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షలకు పాఠశాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని ఎంపికైన విద్యార్థులకు నాలుగు సంవత్సరాలపాటు ప్రతి సంవత్సరం 12000 రూపాయల స్కాలర్షిప్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ శిక్షణ ఉపాధ్యాయులు ఎన్.సురేష్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాదరీ కిశోర్ కబర్ధార్..

**-చావు డబ్బు కొట్టి నిరసన వ్యక్తం చేసిన మాదిగ సంఘ నాయకులు...**



గొల్లపల్లి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమర్ ను అనుచిత వ్యాఖ్యలు చేసిన గాధరి కిషోర్ దిష్టిబొమ్మను దప్పులతో ఉరేగించి, దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు మాట్లాడుతూ పదేళ్లు అధికారులంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం సంక నాకుంటు దోపిడీకి పాల్పడిన నీకు లక్ష్మణ్ కుమార్ ని విమర్శలు చేసి అర్హత లేదు, హరీష్ రావు బూట్లు నాకుతూ ప్రెస్ మీట్ లు పెట్టడం మానుకో లేదంటే దేహ శుద్ధి చేస్తామని హెచ్చరిస్తున్నాం, బెసేరుతుగా లక్ష్మణ్ కుమార్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో చెవులమద్ది హనుమాండ్లు, చిర్ర గంగాధర్, చిర్ర దిలీప్, ములకల శ్రీనివాస్,చెవులమద్ది రమేష్ తడగొండ విజయ్, మారంపల్లి అర్జున్, తూర్పాటి అంజి, చెమలమద్ది విక్రం, తాండ్ర రాజయ్య, చెవులమద్ది వినోద్, మద్దూర్ నవీన్, బాలే తిరుపతి, సుద్దాల శేఖర్, లింగంపల్లి పురుషోత్తం, పాల్గొన్నారు...

## భూములు ఇప్పిస్తానని మోసం చేసిన యువకుడి అరెస్ట్




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 23

తక్కువ ధరలకు భూములు ఇప్పిస్తానని చెప్పి రూ.కోట్లల్లో డబ్బులు వసూల్ చేసి ప్రజలను మోసం చేసిన నిందితుడిని హన్మకొండ పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాలకు చెందిన రామిరెడ్డి అనే యువకుడు, తక్కువ ధరలకు భూములు విక్రయిస్తానని చెప్పి రూ.కోటి పైగా వసూలు చేశారు. పారిపోవడంతో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుతో నిందితుడిని అరెస్టు చేసినట్లు హనుమకొండ సీఐ శివకుమార్ తెలిపారు.

# తొగర్రాయి సన్న రకం ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభం



కోదాడ : అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక )

కోదాడ మండలం తొగర్రాయి గ్రామానికి సంబంధించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కోదాడ సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రాన్ని తొగర్రాయి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం వద్ద పిసిసి సెంటర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సోసైటీ వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రభుత్వం రైతులకు గ్రేడ్ ఏ రకము మద్దతు ధర 2389/మరియు సాధారణ రకము మద్దతు ధర 2369 రూపాయలకు గాను అలాగే ప్రభుత్వం ప్రకటించిన సన్న ధాన్యానికి ఉత్సాహంగా క్వింటాలకు 500 రూపాయల చొప్పున బోనస్ ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ గుర్తింపు పొందిన కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్లాలని. దాన్యం శాతం నిర్దిష్ట ప్రమాణాల కన్నా ఎక్కువగా ఉండకూడదు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మొత్తం మద్దతు ధరలతో పాటు ప్రకటించిన బోనస్ కూడా అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ మంద వెంకటేశ్వర్లు,సొసైటీ డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్ రావు, కాసాని రమాదేవి,ఏఈఓ సల్మా, మరియు సెంటర్ ఇన్చార్జి వీరబాబు, రైతులు లిక్కి ఉపేందర్ రావు, కుక్కడపు చిన్న వీరయ్య, బాలేబోయిన నరసింహారావు, మాజీ ఎంపిటిసి లిక్కీ వెంకటయ్య, జడ వెంకటేశ్వర్లు, తూముల ఏడుకొండలు, బాలేబోయిన వెంకన్న, కందుల నాగరాజు, మామిడి కాశయ్య, బాలే బోయిన శీను, సంఘ సిబ్బంది ఉపేందర్, ప్రసాద్, రాజశేఖర్ తదితరులు రైతులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## ఇసుక అక్రమ రవాణా , డ్రైవర్, యజమాని రిమాండ్

ఇల్లంతకుంట, అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం పొత్తూరు శివారులో గురువారం ఉదయం 7 గంటల సమయంలో బిక్క వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించామని ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు. పంచనామ ద్వారా ట్రాక్టర్‌ను సీజ్ చేసి, ట్రాక్టర్ డ్రైవర్ నక్క రజనీకాంత్, యజమాని ఆకుల తిరుపతిపై కేసు నమోదు చేసి, వారిని న్యాయపరమైన చర్యల కోసం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు

## మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు వాడుకున్న సెక్రటరీ అరెస్ట్




ఇల్లంతకుంట, అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

మల్టీపర్పస్ వర్కర్ల జీతాలను తన అవసరాలకు వాడుకున్న పంచాయతీ సెక్రటరీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇల్లంతకుంట మండలంలోని ఓగులాపూర్ గ్రామపంచాయతీ మాజీ కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ ప్రస్తుతం వీర్నపల్లి మండలానికి బదిలీ 2025 జనవరి నుండి మే వరకు అక్కడ విధులు నిర్వహించిన సమయంలో ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్లకు జీతాలు ఇవ్వలేదని వర్కర్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. విచారణలో సదరు సెక్రటరీ వర్కర్ల జీతాలకు సంబంధించిన మొత్తం 1,42,000 రూపాలు ను ఐదు చెక్కుల ద్వారా డ్రా చేసి తన వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు మండల పంచాయతీ అధికారి మాణిక్యరావు శ్రీనివాస్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, తగిన సాక్ష్యాలు సేకరించిన అనంతరం నిందితుడైన ముక్తార్ అహ్మద్‌ను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించామని ఎస్సై సిరిసిల్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## డ్రగ్స్ నివారణపై వ్యాసరచన పోటీలు



ఇల్లంతకుంట, అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బాబాసాహెబ్ గీతే ఆదేశాల మేరకు ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాణి నికేతన్ హై స్కూల్, కేరళ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ పాఠశాల, మోడల్ స్కూల్ రహీంఖాన్‌పేట లలో డ్రగ్స్ మెనెస్ నివారణలో పోలీస్ పాత్ర , విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండగలరు" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి, రెండవ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఎస్పీ చేతుల మీదుగా బహుమతులు అందజేయనున్నట్లు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

## బొల్లారంలో ఆర్టీసీ బస్సుల కొరతపై విద్యార్థులు, మహిళల ధర్నా



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

బొల్లారం మున్సిపల్ పరిధిలో ఆర్టీసీ బస్సుల కొరతతో విద్యార్థులు, మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సులు సరిపోకపోవడం, ఉన్నవీ సమయానికి రాకపోవడం పట్ల ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గురువారం బొల్లారం బస్టాండ్ ఎదుట విద్యార్థులు, మహిళలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. విద్యాలయాలకు, ఉద్యోగాలకు సమయానికి చేరలేకపోతున్నామని, ప్రత్యామ్నాయంగా ఆటోలను వినియోగించాల్సి రావడం వల్ల అదనపు భారం మోస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి బొల్లారం పరిధిలో బస్సుల సంఖ్య పెంచి, సమయపాలనతో నడపేలా చర్యలు తీసుకోవాలని ధర్నా లో పాల్గొన్నవారు డిమాండ్ చేశారు.

# గీతంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

**-ఆరోగ్యం, సామరస్యాలకు ఆహారం కీలకం**
**- విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం**

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

ఆరోగ్యం, స్థిరత్వం, ప్రపంచ సామరస్యాన్ని ప్రోత్సహించడంలో ఆహారం యొక్క కీలక పాత్రను చాటుతూ, హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం%-%2025ను ఘనంగా నిర్వహించారు. "ప్రజలు, భూగోళాన్ని ఏకం చేసే ఆహారం శక్తి" అనే ఇతివృత్తంతో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని లైఫ్ సైన్సెస్ విభాగం ఈ వేడుకలను ఏర్పాటు చేసింది. కార్యక్రమ ప్రారంభోత్సవంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతాహర్ రెజా, లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు



చురుకుగా పాల్గొని ఆహార భద్రత, పోషకాహారం, స్థిరత్వం వంటి అంశాలపై విలువైన అనుభవాన్ని పొందారు. విద్యార్థుల సృజనాత్మకత, జ్ఞానాన్ని ప్రతిబింబిస్తూ పోస్టర్ ప్రెజెంటేషన్, ఆహార కల్తీ గుర్తింపు ప్రదర్శన, ఆహార శుద్ధి నమూనాలు, పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. "వేస్ట్ టు యూజ్", "ఆహారం–నిజాలు, అపోహలు" వంటి చైతన్యపరచే ప్రదర్శనలు



ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీటికి తోడు ఫుడోగ్రఫీ, గ్రాబ్ ఇట్, సెన్సరీ క్వెస్ట్, పుష్-అప్ పోటీ, హెడ్స్ అప్, క్రాస్ వర్డ్స్ వంటి సరదా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. విజేతలకు బహుమతులు, అన్ని పాల్గొనేవారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమాన్ని లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక సమన్వయం చేశారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

## కేజీబీవీ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక

నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను, గొట్టిముక్కలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీ స్కూల్ ను సందర్శించి, స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఉడకబెట్టిన కోడిగుడ్లు, నిర్ణీత రోజులలో మాంసాహారం, అరటి పండ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేశారు. బాలికలకు ఏకరూప దుస్తులు, టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, ఇతర మెటీరియల్ పంపిణీ జరిగిందా అని వాకబు చేశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు. నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార



పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కాగా, పాఠశాలలో తుది దశలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయించాలని ఏ.ఈ ఉదయ్ కిరణ్ కు సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ స్రవంతి తదితరులు ఉన్నారు. మరోవైపు మాక్లూర్ మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యం నిల్వలను పరిశీలించి, రికార్డులలో పొందుపర్చిన



వివరాలను తనిఖీ చేశారు. నిర్దేశించిన విధంగా వివరాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, సంబంధిత అధికారులపై ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియ సాఫీగా, పారదర్శకంగా కొనసాగేందుకు వీలుగా అవలంభించాల్సిన పద్ధతుల గురించి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. వర్షాలు కురిస్తే ధాన్యం తడిచిపోకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లులకు తరలించి, ట్రక్ షీట్లు తెప్పించుకోవాలని, వేగంగా ట్యాబ్ ఎంట్రీలు జరిపించాలని ఆదేశించారు..

## మున్నూరు కాపు రాష్ట్ర సభ్యత్వ కార్డులను అందజేసిన కూర సురేష్ పటేల్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన పుట్టం పురుషోత్తం రావు పటేల్ ఆదేశాల మేరకు లక్ష సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కూర సురేష్ పటేల్ కు రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇటీవల నియమించగా కూర సురేష్ పటేల్ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోనీ గంభీరావుపేట మండలంలో నూతన కార్డుల పంపని కార్యక్రమాన్ని గురువారం రోజున మొదటి దశలో భాగంగా 100 మందికి రాష్ట్ర మున్నూరు కాపు గుర్తింపు కార్డులను నాయకమ్మ తల్లి దేవాలయం వద్ద కూర సురేష్ పటేల్ చేతుల మీదుగా పంపిణీ చేశారు అనంతరం సురేష్



పటేల్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో మా రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నా నియామకానికి తోడ్పడిన మా జిల్లా అధ్యక్షులు బోప్ప దేవన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు కార్డులు అందుకున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు పటేల్ జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య



పటేల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట పట్టణ ఉమ్మడి సంఘం అధ్యక్షులు మేకార్తి మల్లేశం, మాజీ మండల అధ్యక్షులు బోయన్న గారి శ్రీనివాస్, సభ్యులు చిట్టంపల్లి నాంపల్లి, జిల్లెల్ల పరుశరాములు, పల్లె బాలయ్య, పంతుల వారి సత్యనారాయణ, సిరిపురం అంజయ్య, చిట్టంపల్లి సత్యనారాయణ, వేషాల రమేష్, గంధ్యడపు రాజు, చిలుక సత్యనారాయణ, వేషాల రామచంద్రం, నాయకపు స్వామి, నాయిని దేవేందర్ తదితరులు ఉన్నారు.

# గంభీరావుపేట కష్టాలు వర్ణింప తరమా

**-సరైన రవాణా లేక ఇబ్బంది పడుతున్న మండల ప్రజలు**
**-తాత్కాలిక రవాణా కల్పించాలని కోరుతున్న మండల ప్రజలు**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే గంభీరావుపేట మున్సిపాలిటీగా అన్ని వసతులతో వెలుగొందింది కానీ నేడు రవాణా మార్గం సరిగ్గా లేక మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వాలు మారిన గంభీరావుపేట తలరాత మాత్రం మారడం లేదు గతంలో గంభీరావుపేట లింగన్నపేట హై లెవెల్ బ్రిడ్జి పనులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మాణానికి భూమి పూజ చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో నూతనంగా ఏర్పడ్డ రేవంత్ రెడ్డి సర్కార్ ఏర్పడి 22 నెలలు గడిచిన పనులు సాగపోవడంతో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది పక్కన గ్రామానికి మూడు కిలోమీటర్లు వెళ్లవలసి ఉన్న 13 కిలోమీటర్ల దూరంతో వెళుతున్నారు ఇప్పుడు



నియోజకవర్గంలోనే అన్ని మండలాల కంటే గంభీరావుపేట మండలం వెనకబడి ఉండడానికి ప్రభుత్వాలు రాజకీయ నాయకులు ఇక్కడ సమస్యల మీద నిర్లక్ష్యంగా ఉన్నారంటూ ప్రజలు అసహనం చేస్తున్నారు మండలంలోని వివిధ పనుల కోసం వచ్చి ఇతర గ్రామాల వారు నరకయాతన అనువిస్తున్నారు ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

# సీసీ కెమెరాలతో భద్రత బలోపేతం -నేరాల నియంత్రణలో ముందడుగు

**-దండమూడి ఎంక్లేవ్‌లో కెమెరాల ప్రారంభం చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23:**

సామాజిక భద్రతా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జీడిమెట్ల దండమూడి ఎంక్లేవ్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గురువారం ప్రారంభించారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడమే లక్ష్యంగా ఏర్పాటు



చేయడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు గణనీయంగా తగ్గుతాయని, ప్రజలందరూ ఐక్యతతో కలుసుంటేనే ప్రాంతీయ అభివృద్ధి సాధ్యమన్నారు. స్థానికుల భద్రతకు ప్రభుత్వ పథకాలతో పాటు కమ్యూనిటీ భాగస్వామ్యం అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పుప్పాల నాగరాజు, సభ్యులు ఇంద్రా రెడ్డి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రోడ్ల మరమ్మత్తులకు 25 కోట్లు మంజూరు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంభీరావుపేట మండలంలోనీ పలు గ్రామాలలో బీటీ రోడ్ల మరమ్మత్తుల కొరకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 25 కోట్లు మంజూరు చేశారని తెలిపారు అందులో భాగంగా కోళ్ల మద్ది నుండి శ్రీగాధ పెద్దమ్మ నుండి నాగంపేట నాగంపేట నుండి లక్ష్మి పూర్ వరకు లింగన్నపేట చికోడు



మీదుగా ముచ్చర్ల వరకు, కొత్తపెల్లి ఎల్లమ్మ నుండి దుబ్బాక మండలం శివాజీ నగర్ వరకు, ముస్తఫానగర్ నుండి మాచారెడ్డి సిరిసిల్ల సరిహద్దుల బీటీ రోడ్ల మరమ్మత్తులు మంజూరు అయ్యాయని తెలిపారు ఈ మరమ్మత్తు పనుల కోసం నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డిలకు మండల ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్, అక్కపెల్లి బాలయ్య, పెద్దవేని రాజా మల్లయ్య యువజన నాయకులు గంగి స్వామి, గౌరీ శంకర్, బంగ్లా రాజుగౌడ్, జంగా కాశి రాములు, దేశెట్టి రాజ శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీ మండల ఐక్యవేదిక ఏర్పాటు

**-అధ్యక్షులు గా కోడెల నరేష్ ,ప్రధాన కార్యదర్శి గా ఎగ్గడి అర్జున్**

**-మా వాటా మాకు కావాలి**

**మంగపేట,అక్టోబర్23(తెలంగాణ పత్రిక)**

మండలంలో బీసీ మండల ఐక్యవేదిక కమిటీ పురుడుపోసుకుంది తెలంగాణ రాష్ట్రంలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలకు వెళ్లే సమయంలో భారత రాజ్యాంగంలో కొన్ని సమస్యలు పట్టుకొని ఇతర కులాలకు చెందిన నాయకులు కోర్టుల స్టే ద్వారా బీసీ కులాలకు చెందిన వారందరికీ తీవ్ర నష్టం కలిగించారు దింతో తెలంగాణ ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిలుపుదల చేసింది బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్ మన వాటా మనకు ఇవ్వమంటే బీసీ కులాలకు చెందిన మనందరిని రాజకీయంగా ముందుకు వెళ్లకుండా అగ్ర కులాలు నాయకులు మనల్ని అణిచివేసె ధోరణిలో ఉన్నారు మన ఆత్మ గౌరవం కొరకు మన హక్కులను సాధించుట కొరకు జాతీయ బీసీ నాయకులు అర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు



తెలంగాణ రాష్టంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలంటే అది ఉద్యమాలతో సాధ్యం మా వాటా మాకు దక్కాలి అని తెలంగాణ ఉద్యమం చేసినట్లుగానే బీసీ 42శాతం రిజర్వేషన్ సాధించే దిశగా అడుగులు వెయ్యాలని మండలంలో 25గ్రామ పంచాయతీ లలో సబ్బండా బీసీ కులాలకు చెందిన సుమారు 100 మంది తో నాయకులు ఒక్కటై గురువారం మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మంగపేట బీసీ ఐక్యవేదిక కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు గా



కోడెల నరేష్ ప్రధాన కార్యదర్శిగా ఎగ్గడి అర్జున్ ఎన్నుకున్నారు కొద్దీ రోజులలో మండల పూర్తి కమిటీతో పాటు విది విధానాలు ప్రకటించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో బీసీ కులాల సభ్యులు గాదె శ్రీనివాస చారి తాళ్లూరి మధుకర్ ఎంబటి నవీన్ లోడే కృష్ణ చిలకమర్రి రాజేందర్ పోకల శ్రీకాంత్ సాంబశివరావుగౌడ్ లిక్కి రమేష్ ఉజ్వల చారి నూతులకంటి రాజు మునిగేలా నరేష్ నూతి వెంకటేశ్వర్లు బండపెల్లి నర్సయ్య గుండు సరోజన రాచకొండ గణేష్ వీరవేణి రమేష్ ఉజ్వల చారి కళల రాంబాబు తోట తిరుపతి సాంబులు అన్నారపు శివయ్య కర్రీ శ్రీనివాస్ నక్క యాకయ్య చిప్ప నరేష్ పాల్గొన్నారు

# ప్రపంచ దేశాలలో లయన్స్ ఇంటర్నేషనల్ సేవలు

**-కల్వకుర్తి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 23.**

ప్రపంచంలోని 210 దేశాలలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం రాత్రి కల్వకుర్తి పట్టణంలోని కేబిన్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ కల్వకుర్తి 2025 – 26 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధ్యక్షునిగా శ్రీధర్, కార్యదర్శిగా గోపాల్, కోశాధికారిగా శ్రీనివాస్ రెడ్డిలతో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సామాజిక సేవలు అందిస్తూ ఉన్నామన్నారు. ప్రధానంగా వైద్య శిబిరాలు, కంటి శిబిరాలతో పాటు, విపత్తులు సంభవించే సమయంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకునే కార్యక్రమాలకు




లయన్స్ చేయూత అందిస్తుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సామాజిక సేవలు లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా అందిస్తున్నట్లు గవర్నర్ మహేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ చెన్నకిషన్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ సభ్యులు టీం వర్క్ ద్వారా సామాజిక సేవలు నిర్వహించడంతో పాటు క్లబ్ అభ్యున్నతికి బాటలు వేయాలన్నారు. ప్రధానంగా వైద్య సేవలు అందే కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్లు లయన్ జూలూరు రమేష్ బాబు,



జూలూరు రఘు లు మాట్లాడుతూ సామాజిక సేవలలో ఆమనగల్ క్లబ్ కు దీటుగా కల్వకుర్తి క్లబ్ ఆధ్వర్యంలో సేవలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, జోన్ చైర్మన్ లింగయ్య, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్ గత సంవత్సరం నిర్వహించిన సామాజిక సేవలను వివరించారు. 150 కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. ప్రోగ్రాం చైర్మన్ శివా జగదీశ్వర్, కో చైర్మన్ జూలూరు సత్యంతో పాటు క్లబ్ సభ్యులు ప్రముఖులు ఉన్నారు.

# వల్బాపూర్ లో పడకేసిన పారిశుద్ధ్యం..

**-ప్రబలుతున్న విష జ్వరాలు.. పట్టించుకోని అధికారులు..**

**-కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బావు రాకేష్...**

**వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులు పడకేయడంతో వాడవాడనా విష జ్వరాలు ప్రజలుతున్నాయని వీణవంక కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ బావు రాకేష్ మాట్లాడుతూ... గ్రామంలో వాడవాడనా మురికి కాలువలలో మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతూ, ఈగలు, దోమలు, క్రిమి కీటకాలు పెరిగిపోయి వాడవాడనా పిల్లలు, వృద్ధులు విష జ్వరాల బారిన పడుతున్నారని, గత మూడు మాసాల క్రితం గ్రామ అధికారుల నిర్లక్ష్యం కారణంగా, గ్రామంలో విష జ్వరాలు ప్రబలడం జరిగిందని, మళ్లీ పారిశుద్ధ్య పనులు సరిగా చేయకపోవడం



వల్ల వాడవాడనా మురికి కాలువలు దరిద్రంగా దాపరిచాయని, విష జ్వరాలు ప్రబడడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతిని, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ, వేలవేల రూపాయలను ఆర్థికంగా కోల్పోతున్నామని, పెద్దలు అన్నట్లు ఆరోగ్యమే మహాభాగ్యం అని భావించి, గ్రామంలో పారిశుద్ధ్య పనులను



పారదర్శకంగా జరిపి, ప్రజల ఆరోగ్యానికి అండగా నిలవాలని, జిల్లా అధికారులను, మండలాధికారులను కోరుతున్నానని అన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ



**చిట్యాల, అక్టోబర్ 23( తెలంగాణ పత్రిక ):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నయవంచక హామీలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు బిఆర్ఎస్ పార్టీ రూపొందించిన కాంగ్రెస్ బాకీ కార్డులను పంచి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు వివరించిన చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్ , చిట్యాల బిఅర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ , మండల ప్రధాన కార్యదర్శి ఎరుకొండ రాజేందర్, దొడ్డె శంకర్, లావుడ్యా రాజునాయక్, దారావత్ రాజునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రోజా పూలతో నిరసన

**-కల్వకుర్తి బస్ స్టాండ్ లో నిరసన కార్యక్రమం...**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) అక్టోబర్ 23**

కల్వకుర్తి ప్రయాణికుల ప్రాంగణం బస్ స్టాప్ వద్ద చట్టసభల్లో బీసీలకు న్యాయ బద్ధంగా 42% శాతం రిజర్వేషన్లు విద్య,ఉద్యోగం, రాజకీయలలో వెంటనే అమలు చేయాలని.కల్వకుర్తి బస్ స్టాప్ ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మరియు చిరు వ్యాపారూలకు ప్రయాణికులకు రోజా పూలను పంచుతూ బీసీ జేఏసీ కల్వకుర్తి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ తాలూకా కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్, జేఏసీ నాయకులు సదానందం గౌడ్,కృష్ణ గౌడ్,శ్రీనివాస్,భాస్కర్ గౌడ్, బి సి సబ్ ప్లాన్ నాయకులు దారమోనీ గణేష్,బీసీ సంఘాల నాయకులు ఉన్నారు.

# 38 వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23**

జగిత్యాల పట్టణ 38వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు,37 వ వార్డులో 10 లక్షలతో డ్రైన్ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.అంతకముందు 38వ వార్డు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,అనంతరం పెద్దమ్మ తల్లి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,డిఇ ఆనంద్, ఎఇ అనిల్, టిపిఎస్ శ్రీకర్,మాజీ కౌన్సిలర్ దాసరి లావణ్య ప్రవీణ్, సంధ్య కిషోర్,మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు పట్టణ వార్డు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.ద

# బోధన్ స్నేహ సొసైటీ ఆధ్వర్యంలోని ( హెచ్ఐవి నివారణ) పై సమావేశం.

**తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 23.**

బోధన్ పట్టణంలోని గురువారం రోజు స్థానిక మహాలక్ష్మి ఫంక్షనల్ లోని ( హెచ్ఐవి నివారణ ) పై అడ్వకేసి కార్యక్రమం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు స్నేహ సొసైటీ ఫర్, ఎస్. సిద్దయ్య కార్యదర్శి ,ఆధ్వర్యంలో రూరల్ రీ కన్స స్ట్రా క్షన్, టార్గటేడ్ ఇంటర్వెన్షన్ (హెచ్ఐవి నివారణ) ప్రాజెక్ట్ అడ్వకేసి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్, రక్షణ శాఖ పట్టణ సీఐ. వెంకట్ నారాయణ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం






(హెచ్ఐవి నివారణ) పై. హై రిస్క్ గ్రూప్స్ యొక్క హక్కుల పరిరక్షణ కొరకు మహిళలకు పలు రకాల అంశాలు విషయల పై సమావేశం ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ ప్రభుత్వ అధికారులు మున్సిపల్ కమిషనర్, పట్టణ రక్షణ శాఖ సీ.ఐ, ఎస్ఐ.భాస్కరాచార్య ,ఏఎస్ఐ. యాదమ్మ, పండ్ల వ్యాపార అధ్యక్షులు నహీం, స్నేహ సొసైటీ కార్యదర్శి, సభ్యులు మహిళలు తదితరులు పాల్గొంటారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో ఏన్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23:**



గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు పూర్తి మద్దతు తెలిపిన ఏన్కూరు మండల కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క, మువ్వ విజయ్ బాబు తో కలిసి జూబ్లీహిల్స్ పరిధిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి నవీన్ యాదవ్ విజయానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్లూరి నవీన్,మొగిలి నాగరాజు యాదవ్,నరేష్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం ఏన్కూరు నాయకులు సమష్టిగా కృషి చేస్తున్నారు.

## చెక్ పోస్టుల రద్దుపై మిశ్రమ స్పందనలు

**వాంకిడి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):**




రాష్ట్రవ్యాప్తంగా చెక్ పోస్టుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమ వసూళ్లను అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని రవాణా చెక్ పోస్టులను మూసివేసింది. వాంకిడి సమీపంలోని జాతీయ రహదారి 363పై ఉన్న చెక్ పోస్టు సహా సరిహద్దు చెక్ పోస్టులు గురువారం నుంచి నిలిపివేయబడ్డాయి. అవినీతి నివారణ లక్ష్యంతో తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజల్లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. ఇకపై వాహనాలకు పర్మిట్ లేకపోతే అధికారులు జరిమానా కాకుండా వాహనాలను జప్తు చేయనున్నారు. చెక్ పోస్టులు లేకపోవడంతో మద్యం, గంజాయి వంటి నిషేధిత వస్తువుల అక్రమ రవాణా పెరిగే ప్రమాదం ఉందని, మరోవైపు వాణిజ్య వాహనాల నిర్బంధాలు తొలగిపోవడంతో చట్ట విరుద్ధం గా అక్రమ రవాణా వ్యాపారులకు ఊరట లభించనుంది. ప్రభుత్వం మొబైల్ తనిఖీ బృందాల ద్వారా పర్యవేక్షణ కొనసాగించే ఏర్పాట్లు చేస్తోంది.ు

## రేగోడు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం




**(: తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 23:)**

మండల కేంద్రం మైన రేగోడు పోలీస్ స్టేషన్లో గురువారం ఎస్ఐ పోచయ్య రేగోడు లోని ఉన్నంత పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో అమలుపరుస్తున్న కేసుల నమోదు, నేరస్తులను పట్టుకోవడం, పిల్లల రక్షణ కోసం ఉన్న చట్టాలను ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అదేవిధంగా వివిధ అంశాలపై విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం లో భాగంగా అన్ని చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలి. అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పవన్ కుమార్

**నూతనకల్,అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సునీత ఆధ్వర్యంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ టీ పవన్ కుమార్ ఈజీఎస్ మండల కార్యాలయానికి రావడం జరిగింది ఉపాధి పనులపై మరియు ఈ కేవైసీ ,రిజెక్టెడ్ ట్రాన్సాక్షన్ ,మరియు ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మండల ఈజీఎస్ సిబ్బంది, ఏపీవో, ఈసీ టిఏ లను మరియు కంప్యూటర్ ఆపరేటర్ ను ప్రోగ్రెస్ పై సమీక్ష చేయడం జరిగింది. ఇట్టి పనులంతా కూడా వేగవంతం చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మరియు ఉపాధి హామీ టీం పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ ప్రాంత మహిళ సంఘాలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యం

**-డి పీ ఎం యశోద**

**వాంకిడి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):-**



వాంకిడి మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం మహిళా శక్తి కార్యక్రమం కింద తొలి విడతలో 50 మంది వీఓలకు 1000 కోడి పిల్లలను డీపీఎం యశోద ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని, డ్వాక్రా పథకం కింద వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కోటి మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆమె అన్నారు. కార్యక్రమంలో ఏపీఎంలు సదానందం, కోనయ్య, మండల సీసీలు మరియు వీఓలు పాల్గొన్నారు.

# పత్రిక కార్యాలయంపై దాడి హేయనీయం

**-తీవ్రంగా ఖండించిన కంచర్ల రవి గౌడ్**

**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక**

హనుమకొండలో జరిగిన నమస్తే తెలంగాణ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని తెలంగాణ భవనంలో జరిగిన ప్రెస్ మీట్‌లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలనను అర్థం చేసుకోలేక మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని ఆయన అన్నారు.




“ఇది ఇందిరమ్మ రాజ్యమా, ప్రజా పాలన అంటే దాడులేనా?” అని రవి గౌడ్ ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తున్న నమస్తే తెలంగాణ పత్రికపై దాడి చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు.దీనిపై కఠిన చర్యలు తీసుకుని, దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే శిక్షించాలంటూ డిమాండ్ చేశారు.ప్రెస్ మీట్‌లో కార్యక్రమంలో మట్టి శ్రీనివాస్, ఎస్.కె. అప్రోచ్ శ్రీనివాసరావు, హరీష్,అరికెళ్ళి వినయ్ కుమార్ సంపత్ సాయి నరేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న








**-బద్దిపడగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి**

**-బద్దిపడగ ప్రాథమిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం**

**నంగునూరు, అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక):**

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న అని బద్దిపడగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగలోని ప్రాథమిక పాఠశాలలో ఆధ్య కంటి ఆసుపత్రి సౌజన్యంతో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పులగూర్ల రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మాధవసేవ కన్నా మానవ సేవ గొప్పది అనే నానుడిని నిజం చేస్తూ ఆధ్య కంటి ఆసుపత్రి యాజమాన్యం పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందివ్వడం అభినందనీయమని అన్నారు. మానవతా దృక్పథంతో తమ పాఠశాలలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో విద్యార్థులతో పాటు గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేయడం చేశారు. కంటి శస్త్ర చికిత్స అవసరమైన వారిని సిద్దిపేటలోని ఆధ్య నేత్ర వైద్యశాలకు తరలించారు. ప్రముఖ కంటి వైద్య నిపుణుడు బాలకిషన్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానమని, మనిషి శరీరంలోని అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవి అయినందున వాటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని చెప్పారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు తక్షణమే వైద్యున్ని సంప్రదించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దాలను గానీ, హెల్మెట్ గానీ ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. కళ్ళను ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు బాలకిషన్, మాధవి తదితర వైద్య బృందాన్ని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు.

## నిరుపేద కుటుంబానికి అండగా వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూరు అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక):**

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పెంబర్తి కొమురవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నలుగురు కుమార్తెలతో ఆ కుటుంబం కష్టాల్లో ఉన్న విషయాన్ని గ్రామస్థులు యువ పారిశ్రామికవేత్త రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రాజేశ్వర్ రెడ్డి ఆ కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయం పంపించి మానవతా విలువలను చాటుకున్నారు. కష్ట కాలంలో నిరుపేదలకు చేయూత నిచ్చే వంగ రాజేశ్వర్ రెడ్డికి యాదవ సంఘం సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్ద గొల్ల గుండెల్లి యాదయ్య, గుండెల్లి పెద్దాపురం, బండి మల్లేశం, బల్ద మల్లేశం, కాయిత కృష్ణ మూర్తి, పెంబర్తి శంకరయ్య, కోడెల రమేశ్, చెరువు సత్యనారాయణ, ఉడుత నవీన్,గుండెల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో ముఖ్య సమావేశం

**-ముఖ్యఅతిథిగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి/రాయపర్తి(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**



రాయపర్తి మండల కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం జరిగిన సోషల్ మీడియా సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని, పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా పని చేయాలని ఆమె సూచించారు.సోషల్ మీడియా వేదికలపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఎదుర్కొని, ప్రభుత్వ పథకాల నిజమైన సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని ఝాన్సీ రెడ్డి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందుతున్నాయి. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.సమావేశానికి విచ్చేసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డినీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, రాయపర్తి టౌన్ కోఆర్డినేటర్ ఉబ్బని నవీన్, మండల కోఆర్డినేటర్ గుగులోత్ వెంకన్నతో పాటు గ్రామాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి






**-సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి**

**-బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక**

గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బోడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ముందుగా ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పుష్పగుచ్ఛం అందించి జిల్లా ఎస్పీ కి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు.బోడు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తించే సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్ ను ఎస్పీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,ఎస్సై శ్రీనివాసరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

-ఉత్సాహంగా పాల్గొని వీక్షించిన 23 పాఠశాలల విద్యార్థులు.
-పోలీసు ఆయుధాలు, పోలీసు విధులు, బాంబు స్క్వాడ్, డాగ్స్ స్క్వాడ్ ల పని తీరుపై అవగాహన.
-పాల్గొని వీక్షించిన 600 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు.
-పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీస్ స్టేషన్ విధులపై, పోలీస్ స్టేషన్ పనితీరుపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.
-స్వయంగా విద్యార్థులకు ఆయుధాలు, వేలిముద్రలు మరియు జాగిలాల పనితీరుపై వివరణ
-అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.
-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.





అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):-
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాహిత కార్యక్రమాలలో భాగంగా ఈరోజు పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు8 23 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే ఆయుధాలపై, పోలీసులు బాంబులను కనుగొని పనిముట్లపై, యంత్రాలపై అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదకద్రవ్యాలను, బాంబులను, పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. జిల్లా ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల పనితీరు, వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, వారం రోజులు పాటుగా చేసే ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత ఆదిలాబాద్ జిల్లా ప్రశాంత వాతావరణంలో కొనసాగడానికి ఒకప్పటి పోలీసు అమరవీరులు చేసిన ప్రాణ త్యాగాల ఫలితమేనని గుర్తు చేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరు పోలీస్ స్టేషన్ విధులపై పూర్తి అవగాహనను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఆయుధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆయుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయారు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్లడించారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రయాణించే దారులు కల్వర్టులు హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు బాంబులు తనిఖీ చేయడం వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లాంటివి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమతం ఇంద్రవర్ధన్, పటన సీఐలు బి సునీల్, కె నాగరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, రిజర్వ్ సిబ్బంది, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర.
-కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి.
-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )
కాల్వశ్రీరాంపూర్ ఓదెల మండలం కేంద్రం లోని పోత్కపల్లి గ్రామంలో గురువారం రోజున వ్యవసాయ మార్కెట్ లో ని డి.సి.ఏం.ఎస్ పోత్కపల్లి సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే అదనపు కలెక్టర్ డి వేణు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు రైతుల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు పెట్టి వారి నడ్డివిరిచారని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు.తదుపరి వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,వ్యవసాయ శాఖ అధికారులు మార్కెట్ చైర్మన్లు మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్, గజనవేన సదయ్య ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు మార్కెట్ డైరెక్టర్లు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే చెట్ల తొలగింపు





-సీఐ వెంకటేశ్వర రావు.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 23:-
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రహదారికి అడ్డంగా వచ్చిన చెట్లను తొలగించామని బోథ్ సీఐ వెంకటేశ్వర రావు అన్నారు. బోథ్ మండల కేంద్రం నుండి పొచ్చేర క్రాస్ రోడ్డు వరకు రోడ్డుకు అడ్డంగా చెట్లు పెరిగాయని, పెరిగిన చెట్లతో వాహనదారులు ప్రమాదాలకు గురవడంతో పాటు తరచుగా విద్యుత్ సరఫరాకు కూడా అంతరాయం కల్గుతున్నందున గురువారం బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సౌజన్యంతో అటవీశాఖ, ఆర్%డ%బీ, విద్యుత్ శాఖల అధికారులతో పాటు బోథ్ కు చెందిన సామాజిక కార్యకర్త చట్ల ఉమేష్ సహకారంతో రోడ్డు కు అడ్డంగా వచ్చిన చెట్లను తొలగించామని ఆయన అన్నారు. చెట్ల తొలగింపు ప్రక్రియకు ఉచితంగా జేసీబీ వాహనాన్ని అందించిన చట్ల ఉమేష్ ను ఈ సందర్భంగా వారు అభినందనలు తెలిపారు. బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ పిలుపుతో చెట్ల తొలగింపు ప్రక్రియకు జేసీబీ వాహనాన్ని ఉచితంగా సమకూర్చిన చట్ల ఉమేష్ ను సొసైటీ సభ్యులు సన్మానించారు. ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగించే వాహనదారుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ మహత్తర కార్యక్రమానికి చేపట్టడానికి ముందుకు వచ్చి వివిధ శాఖలను సమన్వయం చేసిన బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ అధ్యక్షుడు షేక్ అలీ, సభ్యులకు వివిధ శాఖల అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ బోథ్ రేంజ్ అధికారి ప్రణయ్, ఎంపీడీఓ రమేష్, ఎస్ఐ శ్రీసాయి, అటవీశాఖ సిబ్బంది, ఆర్-బీ, విద్యుత్ శాఖ సిబ్బందితో పాటు బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ సభ్యులు వెండి పృథ్వి, అబ్దుల్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## “కొనుగోలు కేంద్రం ప్రారంభం..



సదాశివనగర్, అక్టోబర్23(తెలంగాణ పత్రిక):
మార్క్ ఫెడ్ సౌజన్యంతో సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం సదాశివనగర్ మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం వద్ద ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ప్రభుత్వం 2400 రూపాయలు మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు.దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మెన్ సంగ్యానాయక్,తహసీల్దార్ సత్యనారాయణ,సీఈఓ విగ్నేష్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,సహకార సంఘం డైరెక్టర్లు,రైతులు పాల్గొన్నారు.

## బీజేపీని గెలిపించేందుకు యువకులు సైనికుల వలె పని చేయాలి : కుమార్ యాదవ్



కూకట్పల్లి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)
జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డి మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. బోరబండ డివిజన్ ఇంచార్జ్ గా డివిజన్ కార్యాలయంలో ఏర్పాటైన ముఖ్య నాయకుల సమావేశంలో కుమార్ యాదవ్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో బీజేపీ అనుకూల పవనాలు బలంగా వీస్తున్నాయని, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరింత శ్రద్ధ పెట్టి ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. తప్పుడు వాగ్దానాలు చేసి నెరవేర్చకుండా ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి, మాయమాటలతో కాలయాపన చేసిన బీఆర్ఎస్ పార్టీలకు నియోజకవర్గం ప్రజలు సరైన గుణపాఠం చెబుతారన్నారు. నియోజకవర్గంలో బీజేపీని అన్నివర్గాల ప్రజలు ఆదరిస్తున్నారని, పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయంలో బీజేవైఎం నాయకులు క్రియాశీలకంగా పని చేయాలని సూచించారు. బీజేపీ విజయం తథ్యమని కుమార్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన బీజేపీ, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఇందిరా మహిళా శక్తి చీరల రెండవ విడత ఆర్డర్లను వెంటనే అందించి పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలి..

-పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ కు వినతిపత్రం అందజేత..

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక



ఇందిరా మహిళా శక్తి చీరల వస్త్ర ఉత్పత్తిని పరిశీలించడానికి నేడు సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ సిరిసిల్లకు రావడం జరిగింది ఈ సందర్భంగా పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ వద్ద పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ , జిల్లా అధ్యక్షులు కోడం రమణ వారిని కలిసి ప్రభుత్వం పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించడంలో భాగంగా టేస్కో ద్వారా సిరిసిల్లలో ఉత్పత్తి చేయిస్తున్న ఇందిరా మహిళా శక్తి చీరల మొదటి విడత ఆర్డరు ఇవ్వడం జరిగిందని దీనివలన కార్మికులకు ఉపాధితో పాటు మెరుగైన వేతనాలు వస్తున్నాయని ఈ ఆర్డర్ ప్రారంభంలో కొంత ఆలస్యమైనప్పటికీ ప్రస్తుతం ఉత్పత్తిలో వేగం పుంజుకుందని ఇప్పటికే దాదాపు 90 % నికి పైగా వస్త్రం ఉత్పత్తి పూర్తయినందున వెంటనే రెండో విడత ఆర్డరు కూడా ఇప్పించి సిరిసిల్లలో పవర్లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రం అందించారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించిన కలెక్టర్

చిట్యాల, అక్టోబర్ 23( తెలంగాణ పత్రిక)



గురువారం రోజు మండల కేంద్రంలోనిముచినిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రగతిని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ శర్మ . అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేవని దశలవారిగా నిధులు మంజూరు అవుతున్నాయని లబ్ధిదారులు తెలిపారు. పనులు ఎందుకు జరగట్లేదు అని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ పండుగకు వెళ్లారని తెలుపగా మేస్త్రిలను పిలిపించాలని గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. మంచిగా ఇల్లు కట్టుకుంటున్నారని చివరి దశలో ఉందని మిగిలిన పనులను కూడా సత్వరం పూర్తి చేసి గృహప్రవేశాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. మొత్తం గ్రామంలో 45 ఇండ్లు మంజూరు కాగా 25 గ్రౌండింగ్ అయ్యాయని పెండింగ్ ఉన్న ఇండ్లు నిర్మాణం చేపట్టాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇండ్ల నిర్మాణానికి మహిళా సంఘాలు ద్వారా రుణాలు, తదితర అంశాలపై గృహ నిర్మాణశాఖ, డిఆర్డిఓ, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ పీడీ లోకిలాల్, తహసిల్దార్ హిమాంబాషా, ఎంపీడీవో జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## సిరిసిల్ల బైపాస్ రోడ్ లో రోడ్డు ప్రమాదం

-కారు, స్కూటీ ఢీ...ఇద్దరు స్పాట్ డెడ్



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక

స్కూటీ, కారు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పిట్టల అంజయ్య-నీరజ ఇద్దరు కూతుళ్లు. ఇటీవల పెద్ద కుతూరుకు జ్వరం వచ్చి కొనరావుపేట మండలం నిమ్మపల్లి అమ్మ వాళ్ళ ఇంటికి నీరజ... ఇద్దరు కూతుళ్లతో వెళ్ళింది. ఇక గురువారం నీరజ వాళ్ళ అమ్మ వాళ్ళ ఇంటి నుంచి, ఇద్దరు కూతుళ్ళతో అత్తవారింటికి బయలుదేరింది. ఈ క్రమంలో సిరిసిల్లలో తెలిసిన వ్యక్తి స్కూటీపై తన పెద్ద కూతురును ఎక్కించి, నీరజ ఆటోలో సిరిసిల్ల మొదటి బైపాస్ గుండా పయనం అయ్యారు. ఈ క్రమంలో కే-కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న స్కూటీని కారు ఢీ కొట్టింది. ఈ ఘటనలో పిట్టల సాన్విత (9), మేస్త్రి పనిచేసుకునే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజేరియా(37) అక్కడికక్కడే మృతి చెందారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేయించడం ఉత్తమం..

-పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్,

-పశు సహాయకురాలు సంధ్య



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 23:-

ఇచ్చోడ మండలంలోని ముక్రా-కే మరియు మాన్కుగుడా గ్రామంలో గల గేదెలు మరియు గోజాతి పశువులలో గాలికుంటు నివారణ టికాలు వేయడంతో పాటు మరియు పశువులకు ఆధార్ చెవిపోగులను కూడా వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్,పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశు వైద్య సిబ్బంది రమేష్,శేఖర్, శ్రీనివాస్,గంగయ్యతో పాటు పాడి రైతులు కూడా పాల్గొన్నారు.

## పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన

-ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

చుక్కపూర్ ఆర్ సి కన్వెన్షన్ హాల్లోని చుక్కపూర్ గ్రామ పంచాయతీకి ఎడవెల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు తౌటి యాదయ్య కుమారుడు-కూతురి పుట్టు పంచ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ఆమనగల్ మార్కెట్ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్నమోని మల్లేష్, మాజీ వార్డ్ మెంబర్ లక్నమోని శ్రీను, ఎడవేల్లి రైతు గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ, శేఖర్ యాదవ్, విష్ణు, మలేష్, జె సి బి శ్రీను, టి మలేష్, యాదగిరి, శ్రీకాంత్, రవి , సి హెచ్ మలేష్, చందు నాయక్, బాల మల్లయ్య, ప్రేమోజీ, తయర్, పర్వతాలు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలకు గాయత్రీ విద్యార్థులు ఎంపిక

పెద్దపల్లి,జిల్లా ఆర్సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



ఈ నెల18,19 తేదీలలో కోరుట్ల లో జరిగిన రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు ఎ.లాస్య ప్రియ,ఎ. మహిమ,కే.తనీష్ 9వ తరగతి పెద్దపల్లి జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించి,ఉత్తమ ప్రతిభ చూపి జాతీయస్థాయికి అర్హత సాధించారు.వీరు నవంబర్ మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు.ఈ ఎంపిక పట్ల గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ విద్యార్థుల ప్రతిభను నైపుణ్యత శైలిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.రజనీ దేవి ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు ఎ.అజయ్ కుమార్,బి.మంజుల సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని పిపిసి కేంద్రాల పనితీరుపై తహసీల్దార్ కార్యాలయంలో గురువారం సమీక్షా సమావేశం జరిగింది. తహసీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...ప్రతి రైతు వరి ధాన్యం కేంద్రానికి వచ్చిన తేదీని తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. కేంద్రాల్లో గన్నీ సంచులు ముందుగానే సిద్ధంగా ఉంచాలని, వరి శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు, చెక్క పొదలు అన్ని పిపిసి కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్, టెంట్లు వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్దతు ధర





వివరాలు రైతులకు స్పష్టంగా తెలియజేసేలా బోర్డులు ప్రదర్శించాలని, పిపిసి సెంటర్ ఇన్‌చార్జిలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ధాన్యం తూకం పూర్తైన వెంటనే సంచుల రవాణా కోసం వాహన కాంట్రాక్టర్ ద్వారా తగినన్ని వాహనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. దొడ్డు వడ్లు, సన్న వడ్లు వేర్వేరుగా ఉంచేలా ఏర్పాట్లు చేయాలని, ప్రతి కేంద్రంలో తగినంత మంది కార్మికులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారి రామనర్సయ్య, ఎస్ఐ ఉపేందర్, సీఈఓ మురళి, డిటీ, ఆర్ఐ, జి.పి.ఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ విద్యార్థులను అభినందించిన అధినేత నరేందర్ రెడ్డి

-టగ్ ఆఫ్ వార్ టేబుల్ టెన్నిస్ చదరంగంలో రాణిస్తున్న ఆల్ఫోర్స్ విద్యార్థులు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )

రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆల్ఫోర్స్ విద్యార్థులను అధినేత నరేందర్ రెడ్డి గురువారం సుల్తానాబాద్ లో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేవలం చదువులకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇవ్వడంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం రాటు తేలుతున్నారని అన్నారు. ఇటీవల మహారాష్ట్రలోని షిరిడి నగరంలో



జరిగిన జాతీయస్థాయి టగ్ ఆఫ్ వార్ పోటీల్లో వినీష్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారని అలాగే ఇటీవల కరీంనగర్ లో జరిగిన ఉమ్మడి జిల్లా చదరంగం పోటీల్లో పాల్గొని అండర్ 14 విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు వాసుదేవ్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. టేబుల్ టెన్నిస్ లో అండర్ 17 విభాగంలో గోపతి త్రిలోచన్ వర్మ, శ్రీరామదుర్గ, కే కార్తికేయ అండర్ 14 విభాగంలో జి అమోఘవర్మ, బీం సమన్యు, జి సన్నిహిత్ ప్రతిభ కనబరిచి ఉమ్మ జిల్లా పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు మరింత ప్రోత్సహించేందుకు ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులున్నారు.

## హుజూర్నగర్ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

-కోదాడ మండల ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి

కోదాడ : అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ పట్టణం నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారామిరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ,తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే



హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ నిరుద్యోగ యువకులకు 150 కంపెనీల ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు .10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువతి,యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు.ఉత్తమ్ దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈనెల 25న నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో హుజూర్నగర్ పట్టణం సకాలంలో చేరుకొని మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని కోరారు.

## హిందూ వ్యతిరేక విధానాలను సహించేది లేదు : డాక్టర్ వంశీరెడ్డి

కూకట్‌పల్లి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

గోవులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్న హిందూ యువకుడిపై కాల్పులు జరిపిన దుండగులను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ వివేకానందనగర్ 122 డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.వంశీరెడ్డి కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని డీజీపీ కార్యాలయాన్ని ముట్టడించిన అనంతరం గురువారం డాక్టర్ వంశీరెడ్డి మాట్లాడుతూ, హిందూ వ్యతిరేక విధానాలను విడనాడకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన రేవంత్ సర్కార్




ను హెచ్చరించారు. గోవధకు వ్యతిరేకంగా ఉద్యమించే వారిపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధించడం, అణచివేయడం దారుణమన్నారు. ఒక వర్గం వారిని ఓట్ల కోసం ప్రసన్నం చేసుకోవడానికి మరీ ఇంతగా దిగజారాలా అని ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తల పట్ల పోలీసులు అమానుషంగా వ్యవహరించడం పట్ల ఆయన ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు బీజేపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి చిక్కడపల్లి ఏసిపి కార్యాలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, నర్సింగరావు, 122 డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి రేపన్ రాజు, లక్ష్మణ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

-గుండెపంగు రమేష్ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోదాడ : అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలోని స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం పాండు ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని కోరుతూ నిరుద్యోగులు ఈ యొక్క గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండె పంగు రమేష్, గంధం పాండులు మాట్లాడుతూ ఈనెల 25న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫ్రాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జాబ్ మేళాను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ యొక్క కార్యక్రమానికి పెద్ద పెద్ద కంపెనీలు సుమారుగా 205 కంపెనీలు హుజూర్నగర్ మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని, ఇంత పెద్ద ఎత్తున అన్ని కంపెనీలు పాల్గొనటం తెలంగాణ రాష్ట్రంలో ఇదే మొదటిసారి,



అని ఇప్పటివరకు 12,000 మంది పైగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కళ్ళల్లో ఆనందం చూడటమే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్ష అని, ఈ యొక్క గొప్ప అవకాశాన్ని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంపాటి పుల్లయ్య, పాస్టర్ యెషయా, కోదాడ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుడుముల రాంబాబు, మాజీ కౌన్సిలర్ కుడుముల లక్ష్మీనారాయణ, ఎస్ కే బాజన్, కాసర్ల రాజు, జోగు సైదులు.మచ్చ. ఉపేందర్, కాంపాటి. యాకోబు, గంధం. రాకేష్, మస్తాన్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు లేక అవస్థలు

- దినదిన గండంగా హమాలీ కార్మికుల జీవితాలు
-హమాలీలకు పని భద్రత కరువు
-మైగ్రేషన్ ఎన్.ఓ.సి.లేని వాళ్ళను రిటర్న్ పంపించండి
-లేబర్ అధికారులకు ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా
-ప్రధాన కార్యదర్శి
-కదారి సునీల్ డిమాండ్

పెద్దపల్లి,జిల్లా ఆర్.సి.అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లాలో రైస్ మిల్స్ గోదాములు ప్రభుత్వ గిడ్డంగులు వాటిలో ధాన్యం కొనుగోళ్లు జోరుగా సాగుతున్న తరుణంలో రాష్ట్రంలో పనిచేసేందుకు ఇతర రాష్ట్రాల నుంచి హమాలీల రాక మొదలైంది.స్థానిక జిల్లా వాసులతో లోడింగ్



అన్లోడింగ్ పనులు నిర్వహించకుండా

బీహార్,యూపీ,మహారాష్ట్ర, చతిస్గడ్,ఒరిస్సా,వెస్ట్ బెంగాల్ వివిధ రాష్ట్రాల నుండి అతి తక్కువ కూలితో బ్రోకర్ల ఏజెంట్ల ద్వారా ఒప్పందం కుదుర్చుకొని రైస్ మిల్లులో గోదాములలో నియమించడం వల్ల స్థానిక హామాలీ కార్మికులకు పని భద్రత కరువైదని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఏం ఫలితమని ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ఆవేదన వ్యక్తం చేశారు.అంతరాష్ట్ర వలస కార్మికులు మన రాష్ట్రంకు జిల్లాకు రావాలి అంటే మైగ్రేషన్ ఎన్.ఓ.సి. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లతో పాటు ఆయా కార్మికులపై ఎలాంటి నేరాలు లేవు అని నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుందని లేబర్ అధికారులు చెకప్ వెంటనే చేయాలని కదారి సునీల్ డిమాండ్ చేశారు.

# సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

-సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )

సిఐటియు జిల్లా కమిటీ సమావేశం పెద్దపల్లి స్థానిక శాంతినగర్ సిఐటియు ఆఫీసులో వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ నవంబర్ 15,16 తేదీల్లో చారిత్రాత్మకమైన పట్టణం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు 4వ మహాసభలు నిర్వహిస్తున్నామని,ఈ మహాసభల్లో కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి,వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని,పారిశ్రామిక జిల్లా అయిన పెద్దపల్లి లో అనేక రంగాల ఉద్యోగుల,కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజి లేని పోరాటాలు నిర్వహిస్తున్న సంస్థ సిఐటియు




ఇలాంటి కార్మిక వర్గ సంస్థ అయిన సిఐటియు మహాసభల జయప్రదానికి అన్ని రంగాల కార్మికులు,ఉద్యోగులు, ప్రజలు సహాయ సహకారాల అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ రెండు రోజుల మహాసభలకు జిల్లాలోని 32 రంఘాలు,14 మండలాల,4 మున్సిపల్ పట్టణాల నుండి అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు వెయ్యి మంది హాజరవుతారని మొదటి రోజు వేలాది మందితో భారీ కార్మిక ప్రదర్శన,బహిరంగ సభ ఉంటుందని,ఇందులో సిఐటియు అఖిలభారత రాష్ట్ర నాయకులు పాల్గొంటారని అన్నారు. సిఐటియు స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాల వారిదిగా నిలుస్తూ అనేక ఉద్యమాలకు, పోరాటాలకు,సమ్మెలకు జిల్లాలో నాయకత్వం వహిస్తుందని, రాబోయే రోజుల్లో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం మరింత పట్టుదలతో కృషి చేయడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి,డి. కొమరయ్య,ఎం.రామాచారి,జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి,సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య,లక్మారెడ్డి,బి.గణేష్, ఎస్.వెంకటస్వామి,ఎం.డి. ఖాజా ఈ.లచ్చయ్య టీ.మల్లేష్,ఏ. రామలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రభుత్వ బాయ్స్ హై స్కూల్, జూనియర్ కాలేజ్ సంబంధించి పెండింగ్ పనులను పరిశీలించి సమీక్ష చేసిన నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి పట్టణంలోని బాలుర హై స్కూల్ మరియు కళాశాల అభివృద్ధికి మధ్య కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 50 లక్షల రూపాయలు అవుతుందని అంచనా వేశారు. అలాగే కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం 50 లక్షలు, హై స్కూల్ కళాశాల గ్రౌండ్లో డ్రైవర్ కోసం 20 లక్షలు. అభివృద్ధికి మొత్తం ఒకటి పాయింట్ 30 కోట్ల ప్రతిపాదనను సిద్ధం చేయాలని టి పి సి సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ప్రభుత్వ



పాఠశాల జూనియర్ కళాశాలలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన చేశారు. ప్రహరీ గోడకు రూ. 50 లక్షలు, పాఠశాల పెయింటింగ్ కు రూ 10 లక్షలు, డ్రైవల్ కోసం రూ. 30 లక్షలు మరియు మరో రూ. 50 లక్షలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు తగిన సదుపాయాలతో కూడినటువంటి కాలేజీ ,హై స్కూల్ విద్యార్థులకు ఈ లోటు లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు. ఇన్ని సంవత్సరాల్లో పెండింగ్ లో ఉన్న పాఠశాలలు కళాశాల అభివృద్ధికి ఒకేసారి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

# కోదాడ పట్టణ, నియోజకవర్గ నిరుద్యోగులకు గొప్ప సువర్ణ అవకాశం

-టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి

కోదాడ: అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)

25 న జరిగే హుజుర్ నగర్ పట్టణం లో పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఎస్ఎస్సిఎల్, డిఈఈటి సౌజన్యంతో మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో నిర్వహించే మెగా జాబ్ మేళాను కోదాడ పట్టణ నియోజకవర్గ నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోగలరని టిపిసిసి డెలిగేట్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా 25 -10- 2025 శనివారం ఉదయం



8.30నుంచి సాయంత్రం 5.00గంటల వరకు. హుజూర్ నగర్ పట్టణంలోనీ పేర్లి ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, ఐటిఐ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ, ఎంబీఏ విద్యార్థులు అర్హులని 18 నుంచి 40 సంవత్సరాల నిరుద్యోగులు https:డీటెల్స్.తెలంగాణ.gov.in సైట్ ఓపెన్ చేసి క్యూ ఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోగలరని తెలిపారు. నిరుద్యోగులు వచ్చేటప్పుడు రెండు పాస్ ఫోటోలు, ఐదు సెట్లు రెస్యూమ్ తీసుకొని రాగలరు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతి, యువకులు తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విత్తనోత్పత్తి క్షేత్రాలు (డబ్ల్యూ జి ఎల్ 915) క్షేత్ర సందర్శన

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 23)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే నినాదంతో ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రాష్ట్రంలోని ప్రతి గ్రామములో ముగ్గురు రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ శాఖ ద్వారా ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలములోని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్, అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులు సాగు చేస్తున్న విత్తనోత్పత్తి క్షేత్రాలు (డబ్ల్యూ జి ఎల్ 915 మరియు డబ్ల్యూ జి ఎల్ 44) మీద క్షేత్ర సందర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా వానాకాలంలో రైతులకు పంపిణీ చేసిన నాణ్యమైన వరి విత్తనాలను పండిస్తున్న రైతుల నుండి ఆయా గ్రామాలలోని మిగతా రైతులందరూ కూడా ఈ విత్తనాన్ని తీసుకొని మంచి దిగుబడులు పొందాలని సూచించారు. తదుపరి నాణ్యమైన విత్తన సాగు చేస్తున్న రైతులు అనుభవాలను తెలియపరుస్తూ, రాబోవు కాలంలో ఇతర రైతులకు కూడా వాళ్ళు ఉత్పత్తి చేసిన విత్తనాన్ని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. తదుపరి విత్తనోత్పత్తి క్షేత్రాలను మరియు చిరు సంచి దశలో ఉన్న వరి వంగడాల క్షేత్రాలను శాస్త్రవేత్తలు అలాగే అధికారుల బృందం పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన



స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. ఇ. రజనీకాంత్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ శాస్త్రవేత్త డా. కె. మదన్ మోహన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రణీత,రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల బస్తి బాట




కోదాడ : అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక )

విద్యుత్ అధికారుల బస్తి బాట కార్యక్రమం సందర్భంగా గురువారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని గోపిరెడ్డి నగర్ విద్యుత్ వినియోగదారులతో కలిసి విద్యుత్ శాఖ రూరల్ జోన్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి కోదాడ పట్టణం లోని గోపిరెడ్డి నగర్ లైన్లకు తగులుతున్న చెట్లు మరియు లూజ్ లైన్లు, ఓల్టేజ్ సమస్యల గురించి వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టి పనులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. ఫ్రాంక్లిన్, హుజూర్నగర్ డివిజనల్ ఇంజనీర్ ఎన్.వెంకట కృష్ణయ్య, కోదాడ ఏ డి ఈ ఎం.వెంకన్న, కోదాడ టౌన్ ఏ ఈ బి.నరసింహ నాయక్, విద్యుత్ ఉద్యోగులు,కార్మికులు గోపిరెడ్డి నగర్ వినియోగదారులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో బర్రె మృతి

భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

మేడిపల్లి మండలం కల్వకోట గ్రామానికి చెందిన మైలారపు సాయిలు కు చెందిన బర్రె గ్రామం లోని విద్యుత్తు వైర్లు తగిలి కరెంట్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందింది. దీనిపై కరెంట్ అధికారులు ప్రభుత్వం ఆదుకోవాలని బర్రె విలువ సుమారు 80,000 నుండి లక్ష రూపాయల వరకు ఉంటుందని సాయిలు కోరారు.



## ఆటో డ్రైవర్ కి అండగా నిలిచిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..

కామారెడ్డి, అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక )



కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఆటో డ్రైవర్ (లడ్డు)కు టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేశారు. ఇటీవలే పొందుర్తి దగ్గరలో ఆటో యాక్సిడెంట్ కావడం వల్ల వారి కుటుంబ సభ్యుల చికిత్స పొందుతున్నారు కావున ఆర్థిక పరిస్థితి బాగాలేనందున లడ్డు కుటుంబంకు రూ.12,000 ఆర్థిక సాయం అందించారు. గతంలో కూడా వారి అమ్మ ఆరోగ్యం బాగోలేకపోతే ఆర్థిక సాయం అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ రావు, పండు శ్రీకాంత్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## బస్వాపూర్ లో మక్కల. కొనుగోలు కేంద్రం ప్రారంభం



భిక్నూర్, అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక మండల రిపోర్టర్ )

భిక్నూర్ మండలం బస్వాపూర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో మక్కలు కొనుగోలు కేంద్రము సొసైటీ ప్రాంగణంలో ఈరోజు ప్రారంభించబడినది, మక్కలు క్వింటల్ మద్దతు ధర?2400 రూపాయలు కలదు, ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఈఓ, ప్రియాంక, సిఈఓ, మహేశ్వరి, సొసైటీ సిబ్బంది నాగన్న గారి భగవంతురెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో జరిగిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కూనంనేని తో కలిసి పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం పరిధిలోని దళితుల ద్వారా,జగన్నాధపురం, కేశవాపురం,బసవతారక కాలనీ, లలో మంజూరు అయిన పలు అభివృద్ధి పనులకు,కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, శంకుస్థాపన చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పలు శాఖల అధికారులు కాంగ్రెస్ సిపిఐ నాయకులు ఎస్.కె, షాబీర్ పాషా,కొండం వెంకన్న, ముత్యాల విశ్వనాథం,పైడిపల్లి మహేష్,వై వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులతో పోలీస్ కమిషనర్ బేటి అయ్యారు . ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారి సమస్యలను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ కేటీయించిన ఇంటి స్థలం సంబంధించి సమస్యలపై విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమిషనర్ ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పక్రీయ మొదలుపెట్టారని, త్వరలోనే సమస్యకు పరిష్కరం లభిస్తుందని తెలిపారు.

## మినీ స్టేడియం ఏర్పాటు నూతన వెటర్నరీ ఆసుపత్రుల భవనాల కొరకు వినతి అందించిన ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్ నందు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖల మరియు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలంలో మినీ స్టేడియం ఏర్పాటు కొరకు నియోజకవర్గ స్థాయిలో శిథిలావస్థలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రుల స్థానంలో నూతన భవనాలను మంజూరు చేయాల్సిందిగా వినతి పత్రం అందజేశారు..

## కోలేటికి ఘన నివాళి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



చింతకాని : జగన్నాధపురం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కోలేటి రాధ తండ్రి గార్రైన కోలేటి గోవిందరావు కర్మ కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ కోపూరి పూర్ణయ్య , బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, కాంగ్రెస్ నేత మత్కేపల్లి మార్కెట్ డైరెక్టర్ నాగార్జున, నాయకులు, నేరడ మాజీ సర్పంచ్ కిలారి సూర్య ప్రకాష్ రావు , బండారుపల్లి వెంకటేశ్వర్లు వివిధ పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చదివిన వైద్య విద్యార్థికి డాక్టర్ బిర్ అంబెడ్కర్ గ్లోబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 23)





రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదివి ప్రస్తుతం నీట్(పిజీ)ఎంట్రన్స్-2025 పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 2136 సాధించినందుకు గాను ముదుగంటి సాయి దినేష్ రెడ్డి,ని అంబెడ్కర్ గ్లోబల్ మిషన్ ప్రిన్సిఫుల్ మిషన్-ముంబాయి సంస్థ సెక్రటరీ వి.ఎం ఆదిశేష్ సూర్యదేవ్, సుంకపాక చక్రవర్తి, ఆధ్వర్యంలో విలాసాగర్ పాఠశాలలో ఘనంగా సన్మానించారు,ఈ సందర్బంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలుగం శ్రీనివాస్, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని మన పాఠశాలలో చదివి ఈరోజు నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించాడు, విద్యార్థులందరు సాయి దినేష్, ను ఆదర్శంగా తీసుకోని మంచి స్థాయికి ఎదగాలని సూచిస్తూ వారి తల్లిదండ్రులను అభినందించారు, తదుపరి సుంకపాక చక్రవర్తి, మాట్లాడుతూ దినేష్ రెడ్డి, చాలా సామాన్య కుటుంబంలో పుట్టి వారి తల్లిదండ్రుల, గురువుల ప్రోత్సాహంతో నేడు డాక్టర్ గా నీట్ లో ఆల్ ఇండియా 2136 వ ర్యాంక్ సాధించడం చాలా గర్వంగా ఉంది ఇంతటి గొప్ప స్థాయికి వెళ్ళడానికి కృషి చేస్తున్న వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు, సన్మాన గ్రహీత సాయి దినేష్ రెడ్డి, మాట్లాడుతూ ఈ రోజు ఈస్థాయికి రావడానికి చిన్ననాటి నుండి నేటి వరకు అక్షరమాలను అందించిన ప్రతి గురువుకు, నా తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ ఋణపడి ఉంటాను, విరందరి ప్రోత్సాహం వలనే ఇంతటి ర్యాంక్ సాధించాను, నా విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు. నాలాగే ఈ పాఠశాలలో చదివే వారు కూడా మంచి స్థాయిలో ఉండాలని సూచించారు, పాఠశాల చైర్మన్ సుజాత, మాట్లాడుతూ ఈ విజయం గ్రామానికే గర్వకారణం అన్నారు,ఈ కార్యక్రమంలో సాయి దినేష్ రెడ్డి, తల్లిదండ్రులు సుజాత-శ్రీనివాస్ రెడ్డి, గ్రామపెద్దలు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి రవీందర్ యాదవ్ పోటీ..

-మద్దతు తెలిపిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి..
-తనకు అండగా ఉండాలని కోరిన రవీందర్ యాదవ్..
-నేను ఉన్నానని భరోసాను ఇచ్చిన జగన్..
-శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ పై వైఎస్ జగన్ ప్రశంసలు..
-ప్రజాక్షేత్రంలో పోరాటం చేయాలని సూచించిన జగన్..
-శేరిలింగంపల్లి నియోజకర్గంలోని సేవా కార్యక్రమాలపై సుధీర్ఘ చర్చ..
-కేసీఆర్, కేటీఆర్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న వైస్ జగన్..
-వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలని సూచించిన వైసీపీ అధినేత..
-వైఎస్ జగన్ ను కలవడంపై రవీందర్ యాదవ్ హర్షం..
-తెలంగాణ, ఏపీలో కేసీఆర్, జగన్ ను ఆపడం ఎవరి తరం కాదు..
-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ వెల్లడి..





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 23, ( తెలంగాణ పత్రిక )

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ కు ఎన్నికల్లో పోటీ చేస్తే తన మద్దతు ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోతున్నట్లుగా రవీందర్ యాదవ్ వైఎస్ జగన్ కు తెలిపారు. తనకు అండగా ఉండాలని వైఎస్ జగన్ ను కోరారు. మద్దతు ఇవ్వాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. వెంటనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు పోటీ చేసినా నేను ఉన్నాను అని భరోసాను ఇచ్చారు. రవీందర్ యాదవ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని ప్రశంసలు కురిపించారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ అండగా ఉండాలని సూచించారు. ప్రజాక్షేత్రంలో పోరాడాలని, రవీందర్ యాదవ్ కు నేను ఉన్నాను అని భరోసాను కల్పించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ను తాడేపల్లిలోని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా రవీందర్ యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలపై సుధీర్ఘంగా చర్చించారు. కేసీఆర్, కేటీఆర్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్న వైఎస్ జగన్.. రవీందర్ యాదవ్ యువనేతగా రాణిస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో పోరాడాలని సూచించారు. ఎలాంటి విషయంలోనైనా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవడంపై హర్షం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ దమ్మున్న లీడర్ అని కొనియాడారు. ప్రజల కోసం అను నిత్యం ఆలోచించే, తపించే వ్యక్తి అని కొనియాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కేసీఆర్ ను, ఆంధ్రాలో వైఎస్ జగన్ ను ఆపడం ఎవరి తరం కాదన్నారు. కేసీఆర్, వైఎస్ జగన్ అధికారంలోకి వస్తారని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు..

## సబ్ స్టేషన్ సామర్థ్యం పెంపు

కామారెడ్డి, అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక)



కామారెడ్డి జిల్లా లింగాపూర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పి టి ఆర్) సామర్థ్యాన్ని 3.15 ఏం వి ఏ నుండి 5.0 ఎం వి ఏ కు పెంచే పనులు విజయవంతంగా పూర్తి చేయబడినాయి. ఈ కార్యక్రమం ద్వారా సబ్‌స్టేషన్ మొత్తం సామర్థ్యం 1x5.0 + 1x3.15 ఎం వి ఏ నుండి (2%x%5.0 ఎం వి ఏ) గా పెరిగింది. నూతన పి టి ఆర్ ను విజయవంతంగా ఛార్జింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం శ్రీ శ్రావణ్ కుమార్ గారు , కామారెడ్డి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్) గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ పి టి ఆర్ ఎన్‌హాన్స్‌మెంట్ వలన దేవునిపల్లి, లింగాపూర్ మరియు కృష్ణాజివాడి గ్రామాలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించబడుతుంది. పై పనుల కోసం రూ.1 కోటి వ్యయం చేయబడింది. అదేవిధంగా, నరసన్నపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో నరసన్నపల్లి గ్రామానికి ప్రత్యేక ఫీడర్ మార్పు పనులు కూడా పూర్తి చేయబడినాయి. ఈ పనుల కోసం రూ.15 లక్షలు వ్యయం చేయబడింది. దీని ఫలితంగా నరసన్నపల్లి గ్రామానికి విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయి. ఇట్టి కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్) కామారెడ్డి శ్రీ కళ్యాణ్ చక్రవర్తి గారు, డివిజనల్ ఇంజనీర్ ( ఎం ఆర్ టి విభాగం) శ్రీ నాగరాజు గారు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కామారెడ్డి శ్రీ కిరణ్ చైతన్య గారు మరియు ఇతర విభాగాల అసిస్టెంట్ ఇంజనీర్లు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

-పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ, నాగ సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలంలోని మంజిత్ కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా నాగా సీతారాములు మాట్లాడుతు రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు.ప్రత్తి 8-12 తేమశాతం వుండేవిధంగా తీసకొచ్చి 8110=00 రూపాయల ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, గ్రంథాలయ కమిటీ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ అధికారులు, సిసిఐ అధికారులు, అధికారులు, అనధికారులు, మండల నాయకులు,రైతులు



తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# యువత డ్రగ్స్ కి దూరంగా ఉండండి

-యువతను చైతన్య పరుస్తున్న మణుగూరు డి ఎస్ పి వంగా రవీందర్ రెడ్డి,సి ఐ ,నాగబ తీరు అభినందనీయం.

-యువత డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం లో భాగస్వాములు కావాలి. గురజాల గోపి.

మణుగూరు అక్టోబర్ 23, తెలంగాణ పత్రిక.






మణుగూరు పోలీసులు డ్రగ్స్ పై యువతను చైతన్య పరిచే కార్యక్రమాలు చాలా బాగున్నాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి గురువారం ఒక ప్రకటనలో మణుగూరు పోలీసులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తల్లిదండ్రులు కాయకష్టం చేసి,తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఉన్నత చదువులు చదివించాలనే తలంపుతో లక్షల రూపాయలు చదువులకు ఫీజులు కట్టి చదువులు చదివిస్తుంటే ,యువత చెడు సహవాసాలు పట్టి,మాదకద్రవ్యాల( డ్రగ్స్) కు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తల్లి దండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం చేసిన అప్పులు తీర్చలేక బయట ఎన్నో అవమానాలు పడుతున్నారని అన్నారు.ప్రస్తుత సమాజంలో పిల్లలను కన్న తల్లిదండ్రుల కంటే యువత భవిష్యత్తు,డ్రగ్స్ నుండి వారిని బాగుగోలు చూడాలన్న కేవలం పోలీసుల కౌన్సిలింగ్ తోనే సాధ్యమని పేర్కొన్నారు.గత కొన్ని రోజులుగా కాలేజీలు,పాఠశాలలు, ఆటో యూనియన్ సభ్యులు, బస్టాండ్ లలోని వారికి మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చదువులో రాణించి,తమ తమ వృత్తులలో రాణించి తల్లిదండ్రులకు,ఇతరులకు ఆదర్శంగా నిలవాల నే, నినాదం తో చేస్తున్న మాదక ద్రవ్యాల నిర్మూలన కార్యక్రమం అభినందనీయమని,డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం లో యువత భాగస్వాములై మరింత బలోపేతం చేయడంలో ముందుండాలని,కోరారు. అలాగే డ్రగ్స్ లభించే సీక్రెట్ స్థలాల గురించి పోలీసులకు తెలియజేసి,మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలని కోరారు.

# జగ్గుతండ గ్రామంలో శ్రీ రామ సీడ్స్ వారి హైబ్రిడ్ మొక్కజొన్న ఎస్ఆర్ఎంహెచ్-609 మెగా ఫీల్డ్ డే ఘనంగా నిర్వహణ

అక్టోబర్ 23 గుండాల (తెలంగాణ పత్రిక).





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం జగ్గుతండ గ్రామంలో గురువారం నాడు ప్రముఖ విత్తన సంస్థ శ్రీ రామ అగ్రి జెనెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో హైబ్రిడ్ మొక్కజొన్న ఎస్ఆర్ఎంహెచ్-609 మెగా ఫీల్డ్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రైతులు, సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏయస్ఎం శ్రీ మక్కా వెంకన్న గారు మాట్లాడుతూ, “శ్రీ రామ సీడ్స్ సంస్థ రూపొందించిన ఎస్ఆర్ఎంహెచ్ -609 విత్తనం అధిక దిగుబడి, రోగనిరోధక శక్తి, అన్ని రకాల నేలలకు అనుకూలత కలిగిన ఉత్తమ రకం హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనం” అని తెలిపారు. ఈ విత్తనం ద్వారా రైతులు సగటున ఎకరాకు ఎక్కువ పంట దిగుబడిని సాధించి, మంచి లాభాలు పొందవచ్చని చెప్పారు. అదే విధంగా శ్రీ రామ సీడ్స్ దేశవ్యాప్తంగా రైతు ప్రయోజనాలకే ప్రధాన ప్రాధాన్యత ఇస్తోంది. ఎస్ఆర్ఎంహెచ్-609 రకం మొక్కజొన్న విత్తనం వర్షాభావ పరిస్థితులలో కూడా నిలకడగా పెరుగుతుంది. గింజ గుణనిలువ, పిండిపదార్థం శాతం, మరియు నాణ్యత పరంగా ఈ రకం అగ్రగామి” అని వివరించారు. తదుపరి స్థానిక రైతులు ప్రాక్టికల్ ఫీల్డ్ డెమోన్స్ట్రేషన్లో పాల్గొని, ఎస్ఆర్ఎంహెచ్-609 విత్తనాన్ని ఇతర రకాలతో పోల్చి చూసారు. రైతులు మాట్లాడుతూ, ఈ రకం పంటలో కొమ్మ బలంగా ఉండడం, పీడకుల ప్రభావం తక్కువగా ఉండడం, మరియు గింజలు గట్టి, పసుపు రంగులో మెరిసేలా ఉండడం తమను ఆకట్టుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్లు చాట్ల సూర్యనారాయణ బోడ లగుపతి మరియు శ్రీరామ సీడ్స్ ప్రతినిధులు శేషయ్య ఉదయ్ రవివర్మ మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



బూర్గంపాడు : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజార గ్రామంలో సమీకృత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే దిశగా మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధి దిశగా వ్యవసాయ ఆధారిత అనుబంధ రంగాలను సమీకరించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రైతులు కూరగాయల సాగుతో పాటు బంతిపువ్వులు, కొర్రమీను చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం మరియు మేకల పెంపకం వంటి పలు రంగాలను ఒకే ఆవరణలో నిర్వహించడం ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చని తెలిపారు.

మోడల్ ఫామ్ షెడ్ నిర్మాణం సమీకృత వ్యవసాయం యొక్క ప్రాతినిధ్య మోడల్‌గా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్‌ను ప్రతి మండలంలో అమలు చేయాలన్న లక్ష్యంతో మొరంపల్లి బంజార గ్రామంలో ప్రారంభించినట్లు కలెక్టర్ వివరించారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం ప్రతి షెడ్‌లో చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం వంటి రంగాలను సమన్వయంగా అభివృద్ధి చేయడంతో పాటు షెడ్డు పరిసరాల్లో కూరగాయలు, పూలు సాగు చేసి రైతులు మరింత లాభదాయకమైన ఆదాయాన్ని పొందగలరని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పలుగు చేతపట్టి షెడ్ నిర్మాణానికి గుంతను తవ్వి పనులను ప్రారంభించారు. అనంతరం మోడల్ ఫామ్‌లో ఇప్పటికే సాగులో ఉన్న కూరగాయలు, బంతిపువ్వుల పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. సమీకృత వ్యవసాయ పద్ధతులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని, ముఖ్యంగా యువ రైతులు ఈ పద్ధతులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఇలాంటి మోడల్ ఫామ్ షెడ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా రైతులు వీటి గురించి అవగాహన పొంది, తమ గ్రామాల్లో కూడా ఈ విధానాలను అమలు చేయడం ద్వారా ఆదాయ వనరులను విస్తరించగలరని కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం అవసరమైన అవగాహన కార్యక్రమాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డీ.ఏ ఈసీ రాజు, ఏపీఓ వెంకయ్య, ఉపాధి హామీ పథకం ఏపీఓ, ఐకెపి ఏపీఎం, పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత ఆమాలి కార్మికులను తొలగించి బీహార్ కార్మికుల ద్వారా చేయించుకోవాలని ఆలోచన విరమించుకోవాలి

నర్సంపేట అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



నర్సంపేట డివిజన్ ఎసిసి, అంబుజా, సంరక్ష సిమెంట్ కంపెనీల డీలర్ శ్రీనివాసు వద్ద నర్సంపేట పట్టణానికి చెందిన మెరుగు జనార్దన్ హమాలీ పెద్దమనిషి ఆధ్వర్యంలో గల హమాలీ కూటు, గత ఏడు సంవత్సరములుగా హమాలీ పనులు చేయటం జరుగుచున్నది. గత పది రోజుల క్రితం పై కంపెనీల యాజమాన్యం శ్రీనివాసు డీలర్ ను తొలగించి నూతనముగా వరంగల్ పట్టణానికి చెందిన సాగర్ అనే వ్యక్తికి నర్సంపేట డివిజన్ డీలర్షిప్ ఇవ్వటం జరిగినది. సాగర్ డీలర్ షిప్ తీసుకున్నా అనంతరం గత ఏడు సంవత్సరములుగా పనిచేయుచున్న బాలాజీ గోదాము లీజును రద్దు చేసుకొని, నూతన గోదాం మహేశ్వరం గ్రామపంచాయతీ పరిధిలోని తోట కిరణ్ కుమార్ గోదామును లీజుకు తీసుకోవడం జరిగినది. తేదీ 22 అక్టోబర్ 2025 నుండి మీ పాత హమాలీలు మా వద్ద పనిచేయటానికి వీలు లేదు అని చెబుతూ, బీహార్ హ మాలి కార్మికుల ద్వారా పనులు చేసుకొనుటకు ప్రయత్నం చేయడం జరుగుచున్నది. ఇలాంటి పరిస్థితుల్లో గత ఏడు సంవత్సరములుగా పై మూడు సిమెంట్ కంపెనీలలోని నర్సంపేట డీలర్షిప్ వద్ద పనిచేయుచున్న 40 మంది హమాలీ కార్మికులకు ఉపాధి లేకుండా పోయి. కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉన్నది. ఈ హమాలీ కార్మికులు గత కొన్ని సంవత్సరములుగా చేయుచున్న హమాలీ పనులపై మాకు హక్కు మాదే కనుక మా పనులు మాకు కల్పించాలని కోరుతూ గురువారం రోజు నర్సంపేట ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా జరిపి వినతిపత్రం సమర్పించడం జరిగినది. అలాగే నర్సంపేట ఎస్ హెచ్ ఓ కి, నర్సంపేట (ఏ ఎల్ ఓ) అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కి వినతి పత్రములు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడేమ్ మల్లేశం, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ బోర్ర ఆనంద్, ఏఐఎఫ్టియు (న్యూ) అనుబంధ హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు హమాలీ కూట్ పెద్దమనిషి మెరుగు జనార్దన్, ఇప్ప బాబు, కుమారస్వామి, నరసింగం, యాకయ్య, మల్లేష్, నరసయ్య, గట్టయ్య, బద్రు శ్రీనివాస్, సోమయ్య, శ్రావణ్, రాజు, రాజేందర్ రణధీర్ ఐలయ్య, సదయ్య, నర్సింగ్గం, మధు, సతీష్, రమేష్ అశోక్, చీర రవి, సుమన్, కృష్ణ, కుమార్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు. విప్లవాభి వందనాలతో..... కామ్రేడ్ మోడం మల్లేశం ఏఐఎఫ్టియు (న్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,

# రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 23.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చినటువంటి ఎలాంటి హామీలను నెరవేర్చలేదని , రైతు కల్లాలలో, ఐకెపి సెంటర్లో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యం . అయినా పేరుకు ఐకెపి సెంటర్ల వద్ద రిబ్బన్ కటింగ్లు చేయడం జరిగిందని, ఇంతవరకు కాంటలు ప్రారంభించలేదని వారు ఎద్దేవ చేశారు. అలాగే ఈ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి ఆరుగ్యారంటీలను అమలు చేయలేక చేతులెత్తేసిందని. స్థానిక ఎమ్మెల్యే కనీసం ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలోని అన్ని ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించేటట్టు, కలెక్టర్ సంబంధిత అధికారులు చొరవ చూపి రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యం కొనుగోలు చేయాలని. రాష్ట్ర నాయకులు సీఎన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.

# రాయితీ పై పొద్దు తిరుగుడు విత్తనాలు పంపిణి

- దుబ్బాక ఆత్మ కమిటీ ఛైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి



దుబ్బాక, అక్టోబర్23(తెలంగాణ పత్రిక):

రైతులకు జాతీయ నూనె గింజల పథకం (ఎన్ఎంఈఓ- ఓఎస్) లొ భాగంగా తొగుట మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో గురువారం దుబ్బాక ఆత్మ కమిటీ ఛైర్మెన్ గాంధారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పొద్దు తిరుగుడు విత్తనాలు రాయితీ పై పంపిణి చేసారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతు నూనె పంటలకు అధికంగా ఉన్నందున, రైతులు ఎక్కువగా సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చున్నారు. జాతీయ ఆహార భద్రత పోషక మిషన్ పథకంలో భాగంగా రైతులకు మక్క జొన్న, విత్తనాలు పంపిణి చేసారు. రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ బుక్, ఆధార్ కార్డు తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారి మోహన్, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

- భూంపల్లి బహుజన మిత్రులు.



దుబ్బాక, అక్టోబర్23(తెలంగాణ పత్రిక):

అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన వడ్ల రాములు కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ, నాలుగు రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బహుజన మిత్రులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈకార్యక్రమంలో బహుజన మిత్రులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:హ అక్టోబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రగూడెం కు చెందిన, తవ్వల పాపయ్య ఇటీవలే మృతి చెందగా, వారి స్వగృహానికి వెళ్లి , వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్. వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి శివరాత్రి సంపత్, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకన్న, డాక్టర్ ఓర్సు రాజేందర్, చాంద్ పాషా, శివరాత్రి శ్రీను, టౌన్ యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు చప్పట్ల రాము, దోమ ఉపేందర్, బోడ రవి వర్మ, కాంతా చారి, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ రక్షణ కోసం సాహసం

**-సంతోష్ ను అభినందించిన డిఎఫ్ఓ**



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ వనవిహార్ లోని డీఎఫ్ఓ అధికారిక నివాసంలో సుమారు 8అడుగుల పాము రావడం తో, ప్రాణధార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొత్తగూడెం కార్పొరేషన్ స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోష్ కు చెప్పడంతో వెంటనే సభ్యుడు నారదాసు శ్రీకాంత్ (చోటు) తో వెళ్లి సాహసోపేతంగా పట్టి బంధించి దాని పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మానవ, పర్యావరణ రక్షణ కోసం సాహసం, త్యాగం తప్పవు అని, పాము పట్టే ప్రతి సారి ఎంతో సమయస్ఫూర్తి, ధైర్యం, అనుభవం, అవసరం అని 16 ఏళ్లుగా మానవ,పర్యావరణ రక్షణ కోసం రాత్రి పగలు ఎండ వాన అని తేడా లేకుండా స్నేక్ రెస్క్యూ కోసం కృషి చేస్తున్న సంతోష్ ను ట్రస్ట్ సభ్యులను డిఎఫ్ఓ కిష్ట గౌడ్ అభినందించారు.

# టిజిటెట్ లో భాషల సిలబస్ మార్పుకై ముఖ్యమంత్రి కి వినతి...

**-ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్...**

రాయికల్ అక్టోబర్ 23(తెలంగాణ ప్రతిక):




తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న టిజిటెట్ నందు పేపర్ -2 లో తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, సంస్కృతం, కన్నడ మరాఠీ మొదలగు సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ సిలబస్ (60 మార్కులు) లో లేకపోవడం వలన భాషోపాధ్యాయులకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టెట్ టెట్ పేపర్-2 లో కంటెంట్ 60 మార్కులతో నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణ లో కూడా భాషోపాధ్యాయుల టెట్ పేపర్ 2 లో సిలబస్ ను సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ 60 మార్కులు ఉండేలాగా మార్పు చేసి న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘ పక్షాన ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి లను సవినయంగా కోరుతూ రిజిస్టర్ పోస్టు, మేయిల్ ద్వారా వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## నాచుపల్లిలో ఎస్‌హెచ్‌జి సభ్యురాలి మృతితో లోన్ మాఫీ

**-భర్తకు రూ.56,000 చెక్కు అందజేత**



కొడిమ్యాల, అక్టోబర్ 23. ( తెలంగాణ పత్రిక)

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన చేని శారద, స్ఫూర్తి ఎస్‌హెచ్‌జి మహిళా సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతూ యూనియన్ బ్యాంక్ నుండి రూ.1,66,000/- రుణం తీసుకొని క్రమంగా చెల్లింపులు చేస్తూ వస్తున్నారు. ఇటీవల ఆమె అనారోగ్యంతో మృతి చెందారు.శారద మరణంతో, ఆమె నామినిగా ఉన్న భర్త ధర్మపురికి, తెలంగాణ ప్రభుత్వ ఎస్‌హెచ్‌జి సురక్ష పథకం ప్రకారం, ఆమె మిగిలిన లోన్‌ను బ్యాంక్ మాఫీ చేసింది. మొత్తం లోన్‌లో చెల్లించాల్సిన రూ.1,10,000/- మాఫీ చేయగా, ఇప్పటివరకు ఆమె చెల్లించిన రూ.56,000/- ను శారద భర్త ధర్మపురికి చెక్కు రూపంలో బుధవారం నాడు అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, "స్మాల్ గ్రూపుల సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సురక్ష పథకం ద్వారా మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించగలుగుతున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్డ్ అప్రైజర్ ముమ్మాడి స్వామి, ఏపీఎం ధ్యావ మల్లేశం, సీసీ స్వరూప, ఏఓపి జమున తదితరులు పాల్గొన్నారు.ద

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ జనరల్ సెక్రటరీ,నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గం, లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని, చాతకొండలోని ఎస్ఎస్ ఫంక్షన్ హల్ నందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మనమరాలు ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, డాక్టర్ రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని.నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్యా.రాంబాబు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,ఓబీసి జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,గోబ్రియా నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు.

# మంజూరు చేసిన రోడ్ల మరమ్మతుకు నోచుకోలేదు

**- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.**

దుబ్బాక, అక్టోబర్23(తెలంగాణ పత్రిక):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిన దుబ్బాక నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లను కూడా మరమ్మతు చేపట్టలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప, కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. మండలంలో రోడ్లు అధ్వానంగా, గుంతల మయమై ఉన్నాయని మంత్రులకు, ముఖ్యమంత్రికి రోడ్ల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయాలని ఎన్నోసార్లు మొరపెట్టుకున్న నిధులు మంజూరు చేయడం లేదన్నారు. అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పూర్తిగా



దెబ్బతిని గుంతల మాయమైందన్నారు. ఈ రోడ్డు గుండా ప్రయాణించిన వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలను సైతం కోల్పోయారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలోనే ఉంది. దుబ్బాక నియోజకవర్గంలో రోడ్ల సమస్యలపై అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తావించినా కానీ సంబంధిత రవాణా శాఖ మంత్రి, ప్రభుత్వం గానీ స్పందించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణాలకు, మరమ్మతులకు నిధులు మంజూరు చేసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని రద్దు చేసిందన్నారు. నియోజకవర్గంలో మంజూరైన రోడ్ల మరమ్మతులకు వెంటనే నిధులు విడుదల చేసి పనులు చేపట్టకపోతే నియోజకవర్గంలో రోడ్డు ప్రమాదాల బాధిత కుటుంబాలు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. అంతకుముందు అహ్మద్ నగర్ నుంచి నాచారం వరకు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షులు మంకిడి స్వామి, బిజెపి నాయకులు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, తాజా మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు మున్నా, మాజీ సర్పంచులు ప్రవీణ్, యాదవ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు ఇప్ప దయాకర్, కుమార్, పిఎసిఎస్ కార్యదర్శి మల్లేశం, ఏఈఓ స్వర్ణలత, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రఘుపతిపేటలో సీసీ కెమెరాలు ఏర్పాటు

**-సీసీ కెమెరాలను ప్రారంభించిన డీఎస్పీ సైరెడ్డి వెంకటరెడ్డి, సీఐ నాగార్జున, ఎస్ఐ మాధవరెడ్డి..**

తెలంగాణ పత్రిక (అక్టోబర్ 23) కల్వకుర్తి ప్రతినిధి

కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామంలో గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని ముఖ్య కూడలి వద్ద కల్వకుర్తి డిఎస్పి సైరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్పి సైరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ సీసీ కెమెరాలు లేక దొంగతనాలు,ప్రమాదాలు జరుగుతున్నాయి,నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, స్వీయారక్షణ కోసం, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే



తెలుసుకోవచ్చున్నారు.నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమన్నారు. గ్రామాల్లో అనుమానంగా సంచరించే వ్యక్తుల సామాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం ఉంటుందని, సీసీ కెమెరాలు ఉండడంవల్ల గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని డీఎస్పీ అన్నారు, కార్యక్రమంలో



కల్వకుర్తి సీఐ నాగార్జున గ్రామ నాయకులు శ్రీపురం హరీష్ రెడ్డి,మాజీ సర్పంచ్ రేణుక బాలస్వామి, ఆకుతోట రవి, మహిమూద్, చంద్ర గౌడ్,వెంకట స్వామి గౌడ్,గడ్డం మహేష్, మోగులాల్, నార్లకంటి రాజు, గాలన్న , మాలికెడి నరేందర్, శేఖర్ గౌడ్ మరియు గ్రామ నాయకులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హలో "తెలంగాణబిసి"చలో "రాజ్ భవన్"ముట్టడినీ ఖండించిన

**-అక్రమ అరెస్టులతో "బీసీ"ల ఉద్యమాన్ని ఆపలేరు**

**-తెలంగాణలో "బీసీ"ల హక్కుల కోసం నిరంతరం పోరాటం.**

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్.**

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 23 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొన్నం ఉపేందర్ నాయుడు పాల్గొని... తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును గవర్నర్ ఆమోదించాలనే డిమాండ్‌తో "రాజ్ భవన్" ముట్టడి కార్యక్రమం గురువారం నిర్వహించగా, సంఘం నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమాన్ని అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మేకపోతుల నరేందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు.అధ్యక్షులు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 42% బీసీ రిజర్వేషన్ బిల్లును నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం సర్వథా అన్యాయం. సుప్రీంకోర్టు స్పష్టంగా మూడు నెలలకు మించి బిల్లులను గవర్నర్ వద్ద నిలిపివేయొద్దని పేర్కొంది. అయినా కూడా తెలంగాణ బీసీలకు సంబంధించిన కీలక బిల్లును ఎందుకు ఆమోదించడంలేదు అని ప్రశ్నించారు.తెలంగాణలో బీసీలు జనాభాలో 60% పైగా ఉన్నప్పటికీ, అధికారంలో, ఉద్యోగాల్లో, విద్యలో తగిన ప్రాతినిధ్యం




దక్కడం లేదని ఆయన తెలిపారు. అందుకే 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం న్యాయం మాత్రమే కాదు, సామాజిక సమతుల్యతకు అవసరము ఎంతైనా ఉందని అన్నారు.అక్రమ అరెస్టులు, అణచివేతలతో ఉద్యమాన్ని ఆపలేరు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల న్యాయమైన హక్కులకోసం మాపోరాటం రాష్ట్ర వ్యాప్తంగా మరింత వేగంగా కొన సాగుతుందనిమేకపోతుల నరేంద రగౌడ్ హెచ్చరించారు.తద్వారా గవర్నర్ వెంటనే బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, తెలంగాణ రాష్ట్ర బీసీలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు సౌజన్య గౌడ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు మట్టా రాజు యాదవ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరిగాని బిక్షపతి గౌడ్, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, తెలంగాణ



బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర సలహాదారుడు దేశగాని నాగరాజు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాడబోయిన మల్లేష్ యాదవ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులుయువజన కొత్త వినయ్ బాబు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరిత,తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు యాగండ్ల రమేష్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బత్తుల మహేందర్ యాదవ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పులాగరి అంబదాస్, తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పురెళ్ల శ్రవణ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చర్లపల్లి సురేష్ గౌడ్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు మొగిలి కరుణాకర్, మల్లేష్ యాదవ్, తెలంగాణ బీసీ మానకొండూరు మండల అధ్యక్షులు ముఖ్యర సతీష్, చత్రపతి సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి.శివకుమార్, పొడిశెట్టి.వెంకన్న గౌడ్, అయితే రాజు రజక,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23

మహిళాసంఘం( ఐద్వా ) తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో మహిళా సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం పకీరమ్మ మాట్లాడుతూ హైదరాబాదులో జరుగు మహిళా సంఘం జాతీయ మహాసభలు జయప్రదం చేయండి అని మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు సేలం ఫకీర్ అమ్మ ఈరోజు జరిగిన తల్లాడ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పిలుపునిచ్చారు అందులో భాగంగా పకీరమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో దేశంలో మహిళలపై చదువుకుంటున్న పిల్లలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు మహిళలు పురుషులతో సమానంగా చదువులో కానీ ఉద్యోగరీత్యా కానీ టెక్నాలజీ రీచాగాని అన్ని విషయాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని అన్నారు అయినా కానీ మహిళలపై జరుగుతున్న దాడులు మరియు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వారిపై జరుగుతున్న దాడులు మరియు వారిపట్ల తోటి సిబ్బంది ప్రవర్తించే విధానం లో మార్పు రావాలని మహిళలను అన్ని విధాల ముందుకు తీసుకు వెళ్లే విధంగా ప్రభుత్వాలు ముందుకు రావాలని ఆమె కోరారు మహిళల విషయంలో ఎక్కడ ఏ సందర్భంలో ఏమి జరిగినా గాని ముందుండి నడిపించడానికి ఐద్వా



ముందుంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెరసాని లత దొడ్డ పిన్ని నారాయణమ్మ ఆలస్యం విజయ ఎల్లంకి లక్ష్మి సోదా తులసమ్మ గార్లపాటి యశోద పొట్ల లక్ష్మి వేద విజయమ్మ పేరసాని విజయ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో ఉన్న పేద కుటుంబానికి పీఆర్ ముదిరాజ్ సేవా సమితి చేయూత

నర్సంపేట/ దుగ్గొండి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన ఎడ యశోద ముదిరాజ్ మరణించిన నేపథ్యంలో కడు పేదరికంలో పుట్టి పాలేరు పనులు చేస్తు కీర్తిశేషులు ఎడ యశోద భర్త సాంబయ్య ఆర్థిక స్థితిగతుల పుట్టుక మూగ దీనస్థితిని అర్థం చేసుకొని అండగా నిలబడుటకు కౌన్సిలర్ పెసరు రాజన్న సహకారంతో ముదిరాజ్ కుల ప్రముఖులు దాతల సహకారంతో దుగ్గొండి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముద్రబోయిన రమేష్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ ముదిరాజ్ కుల పెద్దమనిషి ముద్రబోయిన నరసింహస్వామి సమక్షంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి జిల్లా బాధ్యులు తాళ్ల రవీందర్ ముదిరాజ్ డివిజన్ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు ముదిరాజ్ చేతుల మీదుగా 10.000 పదివేల రూపాయలు 50 కేజీల బియ్యం మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేయనైనది, అనంతరం ముఖ్య అతిథులు పీఆర్ ముదిరాజ్ సేవా సమితి రాష్ట్ర నాయకులు సింగారపు



రామకృష్ణ ముదిరాజ్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ సంయుక్తంగా మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ముదిరాజ్ బిడ్డలు అన్ని విభాగాలలో అభివృద్ధి అయి నిరుపేద జాతి బిడ్డలకు దానం చేసే స్థాయికి ఎదగాలని కోరారు కేవలం రాజకీయ రిజర్వేషన్ 42 శాతం కాదు ముదిరాజ్ కుల రిజర్వేషన్ లో మార్పు చేయాలని ప్రభుత్వం కామారెడ్డి సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి బీసీ 'ఏ' అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ నిరుపేద ముదిరాజ్ కుటుంబాలకు సాధ్యమైనంతవరకు తోచిన సహకారం సేవా చేయుటకు పీఆర్ ముదిరాజ్ సేవ సమితి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.. ఇట్టి కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర నాయకులు సింగారపు రామకృష్ణ ముదిరాజ్ పులి సదానందం ముదిరాజ్ వరంగల్ జిల్లా బాధ్యులు తాళ్ళ రవీందర్ ముదిరాజ్ డివిజన్ గౌరవ సలహాదారులు ముద్రబోయిన రమేష్ ముదిరాజ్ కీసరీ వెంకటేశ్వర్లు ముదిరాజ్ , ధోని చేరాలు ముదిరాజ్ ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు ఓరుగంటి తిరుపతి ముదిరాజ్ దుగ్గొండి మండల అధ్యక్షులు జటబోయిన రాజేందర్ ముదిరాజ్ పెండ్యాల కమలహాసన్ ముదిరాజ్ పొన్నం సిపిఎం రాజు గ్రామ కుల ప్రముఖులు ఎడ.సారంగం ముదిరాజ్ కుల పెద్దమనుషులు ముద్రబోయిన నరసింహస్వామి , చొప్పరి భాస్కర్ ముదిరాజ్ మత్స్యశాఖ.డైరెక్టర్ బోడిగె రవి ముదిరాజ్ ముద్రబోయిన సదానందం సాంబయ్య ముదిరాజ్ గాలిబ్ సంపత్ ముదిరాజ్ సేవా సమితి సేవకులు దండు చిరంజీవి ముదిరాజ్ కీర్తిశేషులు ఏడ యశోద కుటుంబ సభ్యులు తదితర గ్రామ కుల బంధువులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మార్కెట్లో సిసిఐ పత్తి కొనుగోలు ప్రారంభం

- జిల్లా కలెక్టర్, కరీంనగర్ చే ప్రారంభోత్సము జరుగును.
- రైతులు "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ యందు స్లాట్ బుక్ చేసుకోవాలి.

హుజురాబాద్ అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

జమ్మికుంట కాటన్ మార్కెట్ యార్డులో సి.సి.ఐ. (భారత పత్తి సంస్థ) శుక్రవారం రోజు పత్తి కొనుగోలు ప్రారంభం కావడం జరుగుతుంది. రైతులు తను పత్తిని ఇంటి వద్దనే శుభ్రపరిచి ఆరబెట్టి తేమ శాతం 8% నుండి 12% లోపు సి.సి.ఐ. కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధరలు పొందగలరు. జిల్లా కలెక్టర్, కరీంనగర్ రైతుల సౌకర్యార్థము వైభవ్ కాటన్ కార్పోరేషన్, లక్ష్మి కాటన్, వజ్రకల్ప కాటన్, నరసింహా ఇండస్ట్రీస్, మంజునాథ ఇండస్ట్రీస్,సరితా కాటన్ ఇండస్ట్రీస్, సీతారామ కాటన్ ఇండస్ట్రీస్,రాజశ్రీ కాటన్ ఇండస్ట్రీస్ల యందు సి.సి.ఐ. కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడము జరిగినది. సీసీఐ ధరల వివరాలు తేమ శాతం మద్దతు ధర (క్వి. ఒక్కంటికి) 8 శాతం ధర 8,110-00, 9 శాతం ధర 8,028-00,10శాతం



ధర 7.947-80,11శాతం ధర 7,866-70,12 శాతం ధర 7.785-60,12% శాతమునకు మించి తేమ ఉన్నటువంటి పత్తిని కొనుగోలు చేయబడదు తెలపడం జరిగింది. సి.సి.ఐ. వారికి పత్తిని అమ్ము కునే రైతులు తప్పనిసరిగా "కపాస్ కిసాన్" మొబైల్ యాప్ యందు స్లాట్ బుక్ చేసుకొని కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొని రావాలని, స్లాట్ బుక్ చేసుకోకుండా వచ్చిన పత్తిని కొనుగోలు చేయడము జరుగదని తెలపడం జరిగినది.నమోదు విషయములో రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిననూ యార్డులో ఏర్పాటు చేసిన సహాయ కేంద్ర మునకు వచ్చి మీ వివరాలను నమోదు చేసుకోగ లరు.(సిబ్బంది వివరాలు: బి అరుణ్ 807457 4473, కె శంకర్ రెడ్డి - 89784 82069) కపాస్ కిసాన్ మొబైల్ యాప్లో రిజిస్ట్రేషన్ కాని రైతులు, వారి వారి గ్రామాలకు సంబంధించిన వ్యవసాయ విస్తరణాధికారులను కలిసి మీ యొక్క వివరాలను నమోదు చేసుకోగలరు.రైతులు ఎలాంటి వివరాలకైనా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ టోల్ ఫ్రీ నెం. 18005995779, వాట్సప్ నెం. 88972 81111 లను సంప్రదించగలరు. సి.సి.ఐ. వారికి పత్తి అమ్ముకునే రైతులు తప్పనిసరిగా మీ యొక్క ఆధార్ కార్డు జిరాక్సు, పట్టీదారు పాసుపుస్తకము జిరాక్సు తీసుకొనిరాగలరు. మీ యొక్క బ్యాంకు ఖాతాకు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం అయి ఉండవలెను.రైతులకు కావలసినటువంటి అన్ని సౌకర్యాలను మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిననూ పాలకవర్గము అధికారుల దృష్టికి తీసుక వచ్చినచో తక్షణమే పరిష్కారము చేయబడునని మార్కెట్ అధికారులు తెలియజేయడము జరిగినది.

# యాసంగీ ప్రస్తుత పంటలకు సన్నవడ్ల బోనస్ ఇవ్వబోతున్నాం

-ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక)

గురువారం ఓదెల మండలంలోని పోత్కపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో డీసీఎంఎస్ ద్వారా మొక్క జొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మరియు సింగిల్ విండో ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణు తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ రైతులు అధైర్య పడద్దని పోయిన యాసంగి పంట ప్రస్తుత వరి పంట సన్నవడ్లకు బోనస్ ఇవ్వబోతున్నామని అన్నారు రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించింది అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్కజొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని



ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్కజొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. అదేవిధంగా రైతులు ఎలాంటి అధైర్య పడద్దని పోయిన యాసంగి మరియు ఈ వర్షాకాలం పండించే సన్న వడ్లకు ఒకేసారి 500 బోనస్ చెల్లించబోతున్నామని అన్నారు రైతులంతా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో డిఎంఓ ప్రవీణ్ రెడ్డి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి పోత్కపల్లి డీసీఎంఎస్ ఇన్చార్జి కొట్టే రాజేందర్ మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ బాయమ్మపల్లి మాజీ సర్పంచ్ పడాల రాజు రెడ్డి రజనీకాంత్ మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచ్ అంకం రమేష్ ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య తోపాటు మాజీ సర్పంచ్ పిట్టల రవి గుండేటి ఐలయ్య యాదవ్ కుమార్ వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ను అరికట్టాలి - పి ప్రావీణ్య,జిల్లా కలెక్టర్

-అక్రమ రవాణా, నిల్వలపై నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై కలెక్టర్ సమీక్ష

సంగారెడ్డి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

విజిలెన్స్ బలోపేతం, ఆధారాలు సేకరణపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై పౌరసరఫరాల శాఖ నమోదు చేసిన 6-ఏ కేసుల పురోగతి పై పౌరసరఫరాల శాఖ, వాణిజ్య పన్నుల శాఖ, పోలీస్ శాఖ అధికారుల తో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా పౌరసరఫరాల అధికారి (డీసీఎస్ఓ), డీఎం సివిల్ సప్లై, పోలీసు అధికారులు, ఏసీటీఓ, సాంకేతిక సహాయకులు, డిప్యూటీ తహసీల్దార్ (ఎన్ఫోర్స్‌మెంట్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... కేసుల పరిశీలనలో వేగం తీసుకురావాలని, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ పలు సూచనలు చేసారు. బియ్యం అక్రమ రవాణా వాహనాలను పట్టుకున్నప్పుడు పోలీసు, రెవెన్యూ అధికారులు తప్పనిసరిగా వీడియో, ఫోటో ఆధారాలను సేకరించి, 6-ఏ నివేదికకు జతపరిచి సమర్పించాలన్నారు . సాంకేతిక సహాయకులు నమూనాలను వాహనం నంబరు, స్వాధీనం తేదీతో ప్రత్యేక బ్యాగులో భద్రపరచాలి. విశ్లేషణ ప్రక్రియను ఫోటో ,వీడియో కవరేజ్ చేయాలన్నారు, వాటిని నివేదికతో సమర్పించాలి. బియ్యం రవాణాకు సంబంధించిన బిల్లులను ఏసీటీఓ అధికారులు ఒక రోజులో గా పరిశీలించి, వాహన రాకపోకల మూలాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న అక్రమ రవాణా బియ్యంను ప్రతి 15 రోజులకు ఒకసారి పత్రికలలో ప్రకటన ఇచ్చి, బహిరంగ వేలం ద్వారా విక్రయించాలని సూచించారు. కోర్టులలో ప్రభుత్వ ప్రయోజనాలను రక్షించేందుకు, డీసీఎస్ఓ ప్రభుత్వ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తో సమావేశమై సమన్వయంతో ముందుకు సాగాలి. ప్రభుత్వ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉత్తర్వులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలి. జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణా మరియు నిల్వలపై కఠిన చర్యలు కొనసాగుతాయని, అందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్( రెవిన్యూ ) మాధురి , డి ఎం సివిల్ సప్లై అంబదాస్ రాజేశ్వర్, కమర్షియల్ టాక్స్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలోనే మైన్స్ ఓపెన్ కాస్ట్ డిపార్టుమెంటులో ఉన్న సమస్యలపై ముఖ్య నాయకులతో,చర్చించిన

-ఐ ఎన్ టి యు సి,కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండల కేంద్రంలోని, రుద్రంపూర్ నందు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది,రజాక్ మాట్లాడు తూ కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఓపెన్ కాస్ట్ మరియు డిపార్మెంట్లలో ఉన్న సమస్యలపై నాయకులతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది, ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని నాయకులకు కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, జీదుల రాజేశ్వరరావు, ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీలు సకినాల సమ్మయ్య, కాసర్ల సమ్మయ్య, సీతారామరాజు, ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, సి.హెచ్.సాగర్, డి శంకర్ బాబు, మల్లికార్జునరావు, నాయకులు భాను కమల్, లెనిన్ బాబు, రోశయ్య, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషుల, తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ వైద్య ఖర్చులకోసం ఆర్థిక సహాయం అందజేసిన

-చల్లా యువసేన వెల్ఫేర్ అసోసియేషన్ టీం



పరకాల నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

మచ్చాపురం గ్రామానికి చెందిన కోల అనిల్ కుమార్ కు ఇటీవల కుమారుడు జన్మించారు. వారి కుమారుడు ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున హాస్పటల్ వైద్య ఖర్చులకోసం గీసుగోండ మండల చల్లా యువసేన వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున 15,000 రూపాయలు చిట్టి సంఘం సభ్యులు హాస్పిటల్ కి వెళ్లి ఆర్థిక సహయం అందజేయడం జరిగినది.

## సుల్తానాబాద్ లో ప్రభాస్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ పట్టణంలో మొగల్తూరు ముద్దుబిడ్డ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు పురస్కరించుకొని సుల్తానాబాద్ లో కేకు కట్ చేసి సీట్లు పంపిణీ చేసుకోవడం జరిగింది. ప్రభాస్ అభిమాని శివ మాట్లాడుతూ,ఒక అభిమాని ఉంటే చాలు అని రెబల్ స్టార్ కృష్ణరాజు వారసుడిగా సినిమా ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ప్రభాస్ ఇప్పుడుకోట్లాది ఫ్యాన్స్ సంపాదించుకున్నారు.ఫ్యాన్స్ అందరు గర్వపడేలా సినిమాలు చేస్తూ తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించుకొని తనకంటూ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్నారని శివ అన్నారు.ప్రభాస్ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో సినిమాలు తీయాలని వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాం.ఈ కార్యక్రమాల్లో పూసల రాకేష్, నిట్టూరి నిఖిల్, ఎలిగేడు ప్రశాంత్, జానీ,వేణు,సందీప్,శ్రీనివాస్, రాజు ఇతరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులలో క్షేమంగా గమ్యం చేరండి

-నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ

నర్సంపేట అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించండి క్షేమంగా గమ్యం చేరండి అని నర్సంపేట డిపో మేనేజర్ కే. ప్రసూనలక్ష్మీ అన్నారు.గురువారం నర్సంపేట బస్టాండ్ లో ప్రతి బస్సు లోని కండక్టర్, డ్రైవర్ ప్రయాణికులకు స్వాగతం పలుకుతూ ధన్యవా దాలు తెలుపుతూ పరిచయం చేసుకుంటూ వారి విధులు నిర్వ హిస్తున్నారని డిపో మేనేజర్ తెలిపారు. బస్సులో ప్రయాణికులందరు బస్సు ఎక్కిన తర్వాత కండక్టర్, డ్రైవర్ ప్రయాణి కుల ముందుకు వెళ్లి నమస్కార ములు నా పేరు సోమ మాధవ్, నేను ఈ బస్సు కండక్టర్ను, టీజీ ఎస్ఆర్టీసీ నర్సంపేట డిపో. మా డ్రైవర్ పేరు వేణు ఈ బస్సు నర్సంపేట నుంచి హన్మకొండ కి వెళ్తుంది. ఈ బస్సు వెళ్లడానికి దాదాపు గంట పది నిమిషాలు పడుతుంది. మిమ్మల్ని మీ గమ్యస్థానాలకు చేరవలసిన బాధ్యత మాది. ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుఖవంతం, శుభ్రప్రదమని అన్నారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినందుకు ధన్యవాద ములు అని తెలిపారు.

# రోడ్డు మరమ్మత్తులు చేయరా?

-ఎమ్మెల్యేలు మంత్రులు చెప్తేనే నేషనల్ హైవే అథారిటీ పనులు చేస్తారా
-నెల రోజులుగా ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్న అధికారులకు కనబడడం లేదా

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23



సూర్యాపేట జిల్లా కోదాడ హుజూర్ నగర్ రోడ్డులో విజయవాడ హైవే నుండి హుజూర్ నగర్ వచ్చే ప్రయాణికులు వాహనాలను హుజూర్ నగర్ వైపు మళ్ళించాలంటే వాహనం ఇరుక్కుపోయే పరిస్థితి లో ఏర్పడ్డాయి గత నెల రోజులుగా ఈ పరిస్థితి ఇలా కొనసాగుతున్న అటువైపుగా పోయే ఆర్ అండ్ బి అధికారులు గానీ నేషనల్ హైవే అథారిటీ గాని పట్టించుకున్న పాపాన పోలే, హైవే నుండి డైరెక్ట్ గా కోదాడ హుజూర్ నగర్ వైపు రోడ్డు బాగా లేకపోవడంతో ఎదురుగా వాహనాలు తిరుగుతుండడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా నేషనల్ హైవే అథారిటీ రోడ్ల మరమ్మతులు చేయించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ప్రయాణికుల ప్రాణాలకు భరోసా కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎక్స్ రే కేంద్రాన్ని ప్రారంభించిన ప్రాధమిక వైద్యాధికారి

-టి బి రహిత మండలం గా పనిచేయాలి
-డాక్టర్ యస్వంత్



మోతె అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

టి బి రహిత మండలం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్కరు పని చేయాలనీ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి యస్వంత్ అన్నారు గురువారం మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్ రే కేంద్రం ప్రారంభించిన అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదల ఆరోగ్యం పై దృష్టి సారించి ఎలాంటి రోగమైన ప్రభుత్వ దావఖానా లో నయం చేసుకునే దిశగా ప్రభుత్వం దావఖనలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు మొదటి రోజు టి బి ఎక్స్ రే క్యాంపు లు నిర్వహించడం జరుగుతుందని సుమారుగా 150 మందికి టి బి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు ఈ కార్యక్రమం లో పి హెచ్ యన్ జయ లక్ష్మి టి బి సూపర్ వైజర్ ప్రిన్సీ , హెల్త్ సూపర్ వైజర్ పద్మ , స్టాప్ నర్సు సుకన్య , శ్రీదేవి , ఆశ కార్య కర్తలు డి లక్ష్మి , నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



మెదక్ జిల్లాచిన్నశంకరం పేట. అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరంపేట మండలం అంబాజీపేట కొరివిపల్లి ఎస్ కొండాపూర్ గవ్వలపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రారంభించారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. మండలంలోని ఎస్ కొండాపూర్, అంబాజీపేట గవ్వలపల్లి కొరివి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ప్రారంభించినఅనంతరం ఆయన మాట్లాడుతూ, రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. దళాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, యాదవ రావు తో పాటు. ముత్తు గళ్ళ రామచంద్రం తో పాటు రైతులు పాల్గొన్నారు

## సోను సింగ్ పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

మంగపేట అక్టోబర్ 23(తెలంగాణ పత్రిక)



హైదరాబాదులోని మేడ్చల్ సమీపంలోని సోనీ సింగ్ అనే గో రక్షకుడు పై ఇబ్రహీం అనే ఎంఐఎం అనే గుండా కాల్పులు జరపడం జరిగింది అతనికి సహకరించిన వారిని వెంటనే శిక్షించాలని బిజెపి స్టేట్ చీఫ్ రామ్ చందర్ రావు ఆధ్వర్యంలో ధర్నాకు దిగిన కార్యకర్తలను అరెస్టు చేసి గోషామహల్ కు తీసుకెళ్లడం జరిగింది బిజెపి నాయకులపై ప్రభుత్వం చేసిన అరెస్టులను వెంటనే ఎత్తివేయాలని అలాగే ఎంఐఎం గుండాలను కటినంగా శిక్షించాలని మంగపేట మండల మాజీ అధ్యక్షుడు పల్నాటి సతీష్ డిమాండ్ చేశారు.

# కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-కలెక్టర్ సత్య శారద

వరంగల్/దుగ్గొండి అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక





ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధర ( ఎంఎస్పి)కు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని దేసైపెల్లి, ముద్దునూరు, బంధంపెల్లి, గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయా ఉన్నాయని అన్నారు.ఆధార్ నంబర్‌తో స్వీయ-నమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు. పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.నాణ్యమైన పత్తి కి మంచి మద్దతు ధర ?8110 వస్తుందని తెలియచేశారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని, తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , నర్సంపేట ఎడిఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి ఏఈఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్,బైక్ ఢీ ఇద్దరు మృతి

- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

యాచారం అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):-



ట్రాక్టర్,ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు మృతి చెందగా,మరో ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన యాచారం మండలం తమలోనిగూడ గేటు సమీపంలో గల సత్యనారాయణ ఫంక్షన్ హాల్ దగ్గర చోటు చేసుకుంది.ఎస్సై మధు తెలిపిన వివరాల ప్రకారం 23 అక్టోబర్ గురువారం ఉదయం 8 గంటల సమయంలో తల్లాటి స్వామి,వయస్సు 38 సంవత్సరాలు,నివాసం ముద్విన్ గ్రామం,కడ్తాల్ మండలం,రంగా రెడ్డి జిల్లా అను వ్యక్తి తన యూనికార్న్ మోటార్ సైకల్ నెంబర్ టిఎస్06 ఈఏ0183 గల దానిపైన తన కుమారులు అయిన అభిరామ్,వయస్సు 08 సంవత్సరాలు,సాత్విక్ రామ్, వయస్సు 05 సంవత్సరాలు తనతన కుమారుడు అయిన హర్ధిక్ రామ్,వయస్సు 08 సంవత్సరాలు అను వారిని యాచారం బస్ స్టాప్ దగ్గర ఎక్కించుకుని మాల్ వైపు వెళు _ండగా,మార్గమధ్యంలో తుమ్మలోనిగూడ గ్రామ గేటు దగ్గరకు వెళ్ళగానే అదే సమయంలో మాల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ నెంబర్ టీఎస్07యూకే0794 గల దానిని నడిపే డ్రైవరు అట్టి ట్రాక్టర్ ను అతివేగంగా,అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి,అట్టి మోటార్ సైకిల్ ను వెనకాల పైపు ఢీకొట్టగా అభిరామ్,హర్ధిక్ రామ్ అనువారికి తలకు ఇతర శరీర భాగాలలో భలమైన రక్తగాయాలు అయ్యి చనిపోయినారు.తల్లాటి స్వామి,సాత్విక్ రామ్ అను వారికి చేతులకు,ఇతర శరీర భాగాలలో బలమైన రక్త గాయాలు కావటంతో వెంటనే వారిని దగ్గర లోని హాస్పిటల్ కి తరలించారు.ఆక్సిడెంట్ లో చనిపోయిన అభిరామ్,హర్ధిక్ రామ్ ల మృతదేహాలను శవ పంచనామా నిమిత్తం ఇబ్రాహీంపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించటం జరిగింది.ఈ విషయంలో తల్లాటి స్వామి అన్న హరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు సమరశీల పోరాటాలు

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహించనున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ తెలిపారు. గురువారం మండలంలోని పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్‌లో జరిగిన సిఐటియు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల సదాశివపేటలో విజయవంతంగా జరిగిన సిఐటియు సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభల్లో జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశామని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని మానిక్ విమర్శించారు. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక హక్కులను రద్దు చేస్తున్నారని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమల్లో కనీస వేతనాలు 11 సంవత్సరాలుగా సవరించలేదని వాపోయారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని కనీస వేతనం రూ.26,000కి పెంచాలని సిఐటియు డిమాండ్ చేస్తోందన్నారు. జిల్లాలోని 1,375 పరిశ్రమల్లో సుమారు 1.8 లక్షల మంది కార్మికులు పనిచేస్తుండగా, వారిలో 1.2 లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులేనని తెలిపారు. వీరికి కనీస వేతనాలు, విడిఏ, ఈఎస్ఐ, పీఎఫ్, బోనస్, గ్రాట్యుటీ, యూనిఫాం, క్యాంటీన్, ట్రాన్స్‌పోర్ట్ వంటి చట్టపరమైన సౌకర్యాలు అందడం లేదని అన్నారు. వలస కార్మికులపై 12 గంటలపాటు పనిచేయించి, చట్టపరమైన సదుపాయాలు ఇవ్వకుండా దోపిడీ జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగాచి ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇప్పటివరకు పూర్తి నష్టపరిహారం అందలేదని, తక్షణమే మిగిలిన రూ.75 లక్షలు ఒకే విడతలో చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులు పనిస్థలాల్లో లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని, సమాన పనికి సమాన వేతనం, ప్రసూతి సెలవులు వంటి హక్కులు అమలు కావడం లేదని తెలిపారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన, ఎన్‌ఆర్‌ఎచ్‌ఎం వంటి స్కీమ్ వర్కర్లు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు చట్టబద్ధమైన సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని రామచంద్రపురం ఈఎస్ఐ ఆసుపత్రి, ఏడు డిస్పెన్సరీల్లో వైద్యులు, మందులు లేక తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని, మున్సిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ కార్మికులు నెలనెల జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భవన నిర్మాణం, ట్రాన్స్‌పోర్ట్, హమాలి వంటి అసంఘటిత రంగ కార్మికుల కోసం సమగ్ర చట్టం చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని మానిక్ పిలుపునిచ్చారు. సదాశివపేటలో జరిగిన మహాసభలో 58 మంది సభ్యులతో సిఐటియు నూతన జిల్లా కమిటీని ఎన్నుకోగా, 17 మంది జిల్లా ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం నుండి శాంత్‌కుమార్, సుధాకర్, రాజు లు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాజు, సుధాకర్, వెంకటేష్, మహేశ్వర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీనివాస్, రోషన్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్ తరాలకు పునాదులు...

-వీణవంక పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ పై విద్యార్థులకు అవగాహన..
-హుజురాబాద్ ఏసిపి మాధవి

వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక)






వీణవంక మండలం లోని పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం వీణవంక పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరును,పోలీస్ స్టేషన్ లో నిర్వహించే విధులు,పౌరులు పొందాల్సిన సేవల గురించి వివరించారు. విద్యార్థులకు డయల్ 100,షీ టీమ్,సైబర్ క్రైమ్,ఆయుధాల పనితీరు,డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టలు,డ్రగ్స్ వాడినప్పుడు మూత్రం ద్వారా టెస్ట్ చేసి నిర్ధారించవచ్చని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండే పోలీస్ డిపార్ట్మెంట్ అని ఫింగర్ ప్రింట్ ద్వారా పాత నేరస్తుల ను గుర్తుపట్టడానికి సులభంగా ఉంటుందని వివిధ అంశాలపై పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ అమరవీరుల గురించి,భరోసా సెంటర్,ఫ్రెండ్లి పోలీసింగ్ విధానం మైనర్ విద్యార్థులు బైకులు గాని వాహనాలు గాని నడప రాదని వారికి సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు జీవితంలో సాధించాల్సిన అంశాల గురించి,చదువు ప్రాముఖ్యత గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఎస్సై ఆవులతిరుపతి,ఏఎస్ఐ వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాలి

**-మొక్కజొన్నలకు మద్దతు ధర లభించక రైతులు నష్టపోతున్న పట్టించుకోకపోవడం అన్యాయం.**
**-ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.**
**-రైతుల యాసంగి బోనస్ డబ్బులకై ఈనెల 25న చలో కలెక్టరేట్.**
**-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.**

నర్సంపేట అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న వరి పంటలకు కనీస మద్దతు ధర అమలయ్యే విధంగా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అఖిల భారత రైతు సమాఖ్య (ఏ ఐ కె ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తక్షణమే యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వమని రైతు రాజ్యాన్ని తెస్తామని గొప్పలు చెప్తూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని యాసంగి సన్నధాన్యం పండించిన రైతులకు



క్వింటాకు 500 రూపాయల బోనస్ అమ్మిన వెంటనే చెల్లిస్తామని చెప్పి రాష్ట్రంలో 23 లక్షల 36 వేల టన్నుల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకొని రైతులకు ఇవ్వాల్సిన 1168 కోట్ల రూపాయల బోనసు ను నాలుగు నెలలైనా జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధిక వర్షాలతో యూరియా కొరతతో ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులు మొక్కజొన్న వరి పత్తి పంటలు వేసిన దిగుబడి తగ్గి పంటలు చేతికి వస్తున్న దశలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్నలు ముందుగా చేతికి అందే వరంగల్ జిల్లాలో రైతులు ఇప్పటికే నూటికి 70 శాతం మంది దళారులకు వ్యాపారులకు మద్దతు ధర కన్నా క్వింటాకు ఐదు వందల నుంచి 600 రూపాయల వరకు తక్కువకు అమ్ముకొని తీవ్రంగా దోపిడికి గురయ్యారని మొక్కజొన్నలన్నీ దళారులు కొన్న తర్వాత ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవడం ఎవరి కోసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మద్దతు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే యాసంగి వరి ధాన్యం అమ్మిన రైతులకు తక్షణమే బోనస్ డబ్బులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు అందుకోసం ఈనెల 25న వరంగల్ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు రైతులను ఆదుకునే విధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి కలకొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 30 పడకల ఆసుపత్రి భవనాన్ని విశాలమైన ప్రదేశం లోనే నిర్మించాలి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:హ అక్టోబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం లోని అంగడి ప్రాంగణం లో నిర్మించ తలపెట్టిన, 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని గతంలో కేటాయించిన, ఎంపీడీఓ కార్యాలయం ముందు కేటాయించిన స్థలం లోనే నిర్మించాలని , బీజేపీ గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్ నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు కొత్తగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడుతూ... కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంగడి కేంద్రం యొక్క స్థలంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం తగదని, దానిని విశాలమైన ప్రాంతం లోనే



నిర్మించాలని, భవిష్యత్ తరాలకు ఉపయోగ పడే విధంగా అన్ని వైద్య సదుపాయాలతో, నాణ్యతతో కూడిన ఆసుపత్రి భవన నిర్మాణం చేపట్టాలని బీజేపీ పార్టీ కోరుకుంటుందని, అంతే కానీ అభివృద్ధి కీ మా పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ఆలా కాకుండా ఒంటెద్దు పోకడతో ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగడి స్థలంలో, గ్రామ సభ తీర్మానం లేకుండా, ప్రజలను విచారించకుండా ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం సిగ్గుచేటని అన్నారు. ఎవరు అధికార పార్టీ తప్పులను ఎత్తి చూపితె వారిపై భౌతిక దాడులు చెయ్యడం హేయమైన చర్య అని, ఇలాంటి చర్యలను బీజేపీ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం పరిధిలోని స్థలంలో ఇతర కార్యాలయాల నిర్మాణానికి లేని అడ్డంకులు, ఈ ఆసుపత్రి నిర్మాణానికి వస్తున్నాయనీ అనడం ఈ ప్రభుత్వం యొక్క అసమర్థతకు నిదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోనాల ప్రవీణ్ చారి, వజ్జ రవి, బీజేపీ సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గుగులోత్ స్వామి నాయక్, గుగులోత్ రూప్లా నాయక్, చేవ్వ రాంచందర్, బాధవత్ లక్ష్మణ్ నాయక్, బోడ సుమన్ నాయక్, పుల్స0 భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

# దొంగ పట్టాలతో భూమి ఆక్రమించి దళితులను వేధించిన వారిపై కేసు నమోదు చేయాలి

**-దళితుల భూములకు రక్షణ కల్పించాలి: ఎమ్మార్పీఎస్**
**-దళిత మహిళపై దాడి అమానుషం..!**
**-కమలాపూర్ లో ఎమ్మార్పీఎస్ నేతల ఆందోళన...**
**-న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తాం**

కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి( అక్టోబర్23)

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 35 బి లో దళితుల భూములను కబ్జా చేసి అక్రమ కట్టడాలు నిర్మాణం చేపడుతున్న పచ్చిమట్ల సుధాకర్, పచ్చిమట్ల సునీత, కొలిపాక శంకర్, శనిగరపు భాగ్యమ్మ, బండ్ల వెంకటేశ్వర్లు, బండ్ల బిక్షపతి, పట్టెం శ్రీనివాస్, తరిగొప్పుల భద్రయ్య, పల్లవేణి లక్ష్మి లపై ఎస్సీ ఎస్టీ పరిరక్షణ చట్టం ప్రకారం అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నేతలు గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలువేరు సంపత్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 35 బి లో దళిత కుటుంబానికి చెందిన కీర్తిశేషులు ఓస్కుల రాజీరు వంశస్తులైన



హక్కుదారులు నాగరాజు,అరుణ భూమిని కబ్జా చేసి వేరే సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమంగా నిర్మాణం చేపడుతూ ఏలాంటి పర్మిషన్లు లేకుండా దౌర్జన్యంతో దళితులపై దాడికి పాల్పడుతున్న వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను కాపాడాల్సిన రెవెన్యూ పంచాయతీరాజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీఓ చేతన్ రెడ్డికి ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాల తొలగింపు పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 27, 28, 34 సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు చేసుకొని 35 సర్వే నెంబర్లోకి చోచ్చుకొని వచ్చి దళిత మహిళల అరుణపై చెప్పుతో దాడి చేసి అవమానపరిచిన సదరు మహిళతో పాటు, భూమిని ఆక్రమించుకొని దౌర్జన్యానికి దాడులకు పాల్పడుతున్న వారిపై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల భూములను పరిరక్షించి దళితుల మానప్రాణాలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 79 సంవత్సరాల స్వాతంత్ర్య ప్రజాస్వామ్యంలో నేటికీ దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆవేదన చెందారు. అధికారులు స్పందించి చొరబాటు దారులపై కఠిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లేదంటే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పుల్ల శోభన్ బాబు, కొలుగూరి కుమార్, బిఎస్పీ మండల అధ్యక్షుడు పేర్క శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శనిగరపు రవీందర్,చిలువేరు రవి, ఎల్కటి అనిల్, అంకిల సదానందం, మాట్ల కల్యాణ్,జూపాక ఇస్తారీ, జన్ను బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మూఢవిశ్వాసాలను విడనాడాలి

**-ఎస్ఐ గుమ్మల అశోక్**
**-లోకేశ్వరం పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**

లోకేశ్వరం అక్టోబర్ 23 ( తెలంగాణ పత్రిక):

"నిర్మల్ పోలీస్-మీ పోలీస్" లో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ఆదేశాల మేరకు మూఢనమ్మకాలు, సైబర్ నేరాలపై మండలంలోని నగర్ గ్రామంలో లోకేశ్వరం ఎస్ఐ అశోక్ ఆధ్వర్యం లో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూఢవి శ్వాసాలపై ఇంద్రజాలికుడు సుధాకర్ ద్వారా పలు రకాల విన్యాసాలు చేయించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎస్సై అశోక్ మాట్లాడుతూ.. ప్రపంచంలో ఏ మూలన ఏం జరుగుతుందో అరక్షణంలో అరచేతిలోని చరవాణి ద్వారా తెలుసు కోగలుగుతున్నామని కానీ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు మాత్రం ఇంకా మంత్రాలు, చేతబడి చేస్తున్నారంటూ మూఢవిశ్వాసాలను నమ్ముతూ



తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పెద్దలు చెప్పినట్టు మంత్రాలకు చింతకాయలు రాలవనే విషయాన్ని ఇకనైనా గమనించాలని ప్రజలకు సూచించారు. ఇకనైనా ప్రజలు మూడవిశ్వాసాలను విడనాడాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నేరాలపై కూడా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చరవాణికి వచ్చే ఓటీపీలు, లింకులను తెరిచే ముందు అప్రమత్తత అవసరమని సైబర్ నేరాలకు గురైన వెంటనే డయల్ 100 కు గానీ, 1930 కి గానీ గంటలోపు సమాచారం అందిస్తే నేరస్తులను గుర్తించే అవకాశం మెండుగా ఉంటుందని తెలిపారు. అమ్మాయిలు వాట్సాప్



ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్ లాంటి సామాజిక మాధ్యమాలలో తమ వ్యక్తిగత చిత్రాలను పోస్ట్ చేయకపోవడమే ఉత్తమని తెలిపారు. యువత కూడా గంజాయి, మద్యం లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టం దృష్టిలో అందరూ సమానులేనని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా చట్టం శిక్షిస్తుందని హెచ్చరించారు. అనంతరం ఎస్ఐ అశోక్ ను గ్రామస్తులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జెట్టి జమలయ్య కు నివాళులర్పించిన మట్టా దయానంద్



వేంసూరు, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

వేంసూరు మండలం, అడసార్లపాడు గ్రామానికి చెందిన కీ. శే. లు జెట్టి జమలయ్య దశదిన కర్మకు రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండలం నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



సత్తుపల్లి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, పెనుబల్లి మండలం, వేంసూరు మండలం, కల్లూరు మండలం, తల్లాడ మండలం వారీగా మొత్తం గురువారం 20 సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు గాను 5,49,000 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి ఎమ్యెల్యే క్యాంప్ కార్యాలయం లో లబ్దిదారులకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు.

# 26 న నిరుద్యోగ యువతకు "మెగా జాబ్ మేళా"

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,**



సత్తుపల్లి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)

ఈ నెల 26 వ తారీకు సత్తుపల్లి రాణి సెలెబ్రేషన్స్ లో సత్తుపల్లి ఎమ్యెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సహకారం తో, టిఎ ఎస్కె సంయుక్తం గా మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో పాల్గొనబోయే యువతీ, యువతకు సత్తుపల్లి ఎమ్యెల్యే క్యాంప్ కార్యాలయం లో అనుభవం కలిగిన హెచ్ ఆర్ లతో కేరిర్ అవగాహన, ఇంటర్వ్యూ స్కిల్స్, రెస్యూమ్ ప్రిపరేషన్, పర్సనాలిటీ డెవలప్మెంట్ వంటి వాటి పై శిక్షణ తరగతులు నిర్వహించారు. సత్తుపల్లి నియోజకవర్గ చరిత్ర లో నే నిరుద్యోగ యువత కోసం ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, యువత బంగారు భవిష్యత్తు కోసం మా వంతు సహకారం అందిస్తాము అని ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో యువత ప్రగతి సాధించి, మీ తల్లి తండ్రులు జీవితాల్లో ఆనందాలు నింపాలి అని మా ప్రగాఢ ఆకాంక్ష అని తెలిపారు.

# చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 23)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెంద్యాల నర్సమ్మ,( 65) సంవత్సరాలు గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ,బుధవారం ఉదయం 10:00 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయింది,గురువారం ఉదయం విలాసాగర్ చెరువులో మహిళా మృతదేహం తేలియాడుతూ కనిపించింది, ఆమె ఆరోగ్య సమస్యల కారణంగా మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు అమె కొడుకు పెంద్యాల శ్రీనివాస్ రెడ్డి, ఫిర్యాదు చేయగా బోయినిపల్లి ఎస్ ఐ రమాకాంత్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తేలిపారు.

## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందాలి

**-కీసర సంతోష్ రెడ్డి**



మోతె అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

గురువారం మండల పరిధిలోని అన్నారిగూడెం గ్రామం లో చేను చలక సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ఐ కె పి కేంద్రాలకు తరలించి సొసైటీ ల ఆధ్వర్యంలో వరి పంట ను కొనుగోలు చేసుకొని గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను కోరారు ఈ కార్యక్రమంలో చేను చలక సి ఈ ఓ మోహన్ రావు , కిసాన్ కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న ,మండల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి, పోత్తూరు డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయాలి

**-ఎమ్మెల్యే కవ్వంపల్లికి పుల్లెల జగన్ మోహన్ విజ్ఞప్తి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23:

గన్నేరువరం మండలం కేంద్రం లో గురువారం రోజున జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రమును మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెల జగన్ మోహన్, మండల ముదిరాజ్ సంఘము అధ్యక్షుడు బోయిని మల్లయ్య గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు డబుల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం పుల్లెల జగన్ మోహన్ మాట్లాడుతూ డబుల్ రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం వల్ల బస్సుల రాకపోకలకు మండలం లోని వివిధ గ్రామాల ప్రజలకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి వెళ్లి రావడానికి కష్టతరంగా ఉందని ముఖ్యంగా గన్నేరువరం నుండి పొత్తుర్ వరకు తాత్కాలిక రోడ్డు మరమ్మతులు చేయాలని గత యాసంగి లో కొనుగోలు చేసిన సన్న వడ్ల బోనస్ అమౌంట్ వెంటనే రైతులకు చెల్లించాలని ఎమ్మెల్యే కు తెలిపారు.

## శిశు మందిర్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన



ముధోల్: 23అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 6,7 వ తరగతి విద్యార్థులు క్షేత్రస్థాయిలో భాగంగా ముధోల్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పోస్ట్ ఆఫీస్ మాస్టర్ గంగయ్య, పోస్ట్ మెన్ పంకజ్ పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో విధుల గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. విద్యార్థులు వివిధ సందేహాలపై వివృతి చేసుకున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో బ్యూరో)



కొత్తగూడెం నియోజకవర్గం, లక్ష్మీదేవిపల్లి మండలం ,చాతకొండలోని ఎస్ఎస్ ఫంక్షన్ హాల్ నందు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు మనమరాలు ఓణీల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, డాక్టర్ రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని.నాగేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, నాగేంద్ర త్రివేది, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ భుక్యా.రాంబాబు, జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా,ఓబీసి జిల్లా సెక్రటరీ బొబ్బాల.వెంకట్ యాదవ్,గోబ్రియా నాయక్ చిన్నారిని ఆశీర్వదించారు.

# యర్రవరంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**

కోదాడ: అక్టోబర్ 22 (తెలంగాణ పత్రిక)



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. కోదాడ మండల పరిధిలోని యర్రవరం పిఎసిఎస్ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. రైతులు ధాన్యం అమ్మడానికి ఇబ్బంది పడకూడదని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని తెలిపారు.పలువురు నాయకులు మాట్లాడుతూ మంగళవారం కురిసిన అకాల వర్షానికి మండలం లో వరి పంట నేలకొరిగిందని దానికి తక్షణమే అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఈర్ల సీతరామిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నలజల శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డి, డైరెక్టర్లు మ0డది శ్రీను, గుగులోతు రవి, బాదిని శ్రీను, వాంకోదోడోత్ సైదా, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, డిసిసి మాజీ చైర్మన్ కోటిరెడ్డి, అన్నెం వెంకట్ రెడ్డి, బానోత్ అంబేద్కర్, ఏఈఓ సల్మా, సీఈవో మౌలాలి, గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ లతీఫ్, వేమూరి మధు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం

**-కాంగ్రెస్ ,బి.ఆర్.ఎస్ ప్రజలను మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయి,**

శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 23.





జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలి.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బి..ఆర్.ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని , నియోజకవర్గంలో చాలా వరకు విద్యావంతులు , ఉద్యోగులు ఉన్నారని, ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వసంత్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ ,రాధాకృష్ణ యాదవ్, స్వామి గౌడ్, డివిజన్ అధ్యక్షులు శివ సింగ్ వరలక్ష్మి, సురేందర్ ముదిరాజ్,రాజు శెట్టి ,అంబటి అశోక్,సంజీవ్ ,నందు నరేందర్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, దయాకర్, మీలాల్ సింగ్,బబ్లు సింగ్, శ్రీకాంత్ రెడ్డి,నాగరాజు,శేఖర్, నరసింహ రాజు, సతీష్ గౌడ్ , దుర్గారావ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు మధ్యాహ్న హారతి

**-పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో**

**-భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినవారు**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక23





గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం సందర్భంగా షిరిడి సాయిబాబా అభిషేకం, విష్ణు సహస్రనామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీగురుపీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది. షోడోపచార పూజా ప్రారంభంలో ట్రస్ట్ మెంబర్లతో సహా దాతల పేర్లపైన గోత్ర నామాలతో సంకల్పం చేసి, పూజలు నిర్వహించడం జరిగినది. శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపైన తమ తమ గోత్రనామాలను సంకల్పం చేసి షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండగగా హారతి సమర్పించడం జరిగినది.ఈసందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమిష్టిగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు శ్రీషిరిడి సాయిబాబా మధ్యాహ్న హారతి నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటలకు దూప్ హారతి రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిర్వహించడం జరుగుతుందని, భక్తులందరూ స్వామివారి కరుణాకటాక్షలను అందుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ట్రస్టు సభ్యులు రాజ్యం బిక్షపతి యాదవ్, హనుమంత్ గుప్త,యాదగిరి యాదవ్,స్వామివారి సేవకులు బల్కంపేట భాస్కర్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఒక కేజీఎఫ్ సినిమాని నిజం చేసే విధంగా ఉన్నది

పాలకీడు తెలంగాణ పత్రిక అక్టోబర్ (23)



పాలకీడు మండల పరిధిలో ఉన్న డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ ఒక కేజీఎఫ్ సినిమాని నిజం చేసే విధంగా ఉన్నది రాష్ట్ర మంత్రివర్గంలో పెద్దపెద్ద గొడవలకు మూల స్తంభంగా ఈ డెక్కన్ ఫ్యాక్టరీ ఉండటం అనేది జరుగుతుంది అని పెరుమల సతీష్ అన్నారు ఈరోజు పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డెక్కన్ ఫ్యాక్టర్ నుండి వచ్చే పొగ ద్వారా ఈ మండలంలోని ప్రజలు ఇబ్బంది పడుతున్నారూ ఫ్యాక్టరీ కి వచ్చిపోయే రవణాల ద్వారా ఈ మండలంలోని ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు కానీ ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చే డబ్బులు మాత్రం ఎమ్మెల్యేలు రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులు ముఖ్యమంత్రులు ప్రధాన మంత్రులు ఈ డబ్బులన్నీ తింటున్నారు డెక్కన్ ఫ్యాక్టరీలో జరుగుతున్న అక్రమాలు కప్పిపుచ్చుకోవడం జరుగుతుంది మైనింగ్ పేరు తోటి వందల ఎకరాలు మైనింగ్ చేసుకుంటూ ఏ అధికారి అడిగితే ఆ అధికారికి డబ్బులు ఆశ చూపి ఏ మంత్రి దీనిగురించి ప్రశ్నిస్తే ఆ మంత్రులకు వందల కోట్ల డబ్బులు ఇస్తూ అలా డబ్బుతోటి మభ్యపెట్టుకుంటా పర్మిషన్ గోరంత తీసుకొని మైనింగ్ మాత్రం కొండంత చేస్తున్నది కాబట్టి దీని మీ మండల కేంద్రంలోని అన్ని రాజకీయాలు పార్టీలు తీవ్రంగా ఖండించే తీవ్రమైన ఉద్యమాన్ని ప్రారంభించ బోతున్నాం పాలకీడు మండల కేంద్రంలో ఎన్ని రేషన్ కార్డులు అయితే ఉన్నాయో ప్రతి రేషన్ కార్డు కి డెక్కన్ ఫ్యాక్టరీ యజమాన్యం 20వేల రూపాయల డబ్బులను ఇవ్వాలి అలా ఇవ్వలేని పక్షంలో ఈ ఉద్యమాన్ని అన్ని రాజకీయ పార్టీలతో మమేకం చేసుకొని ముందు ముందు గోడ పత్రికలను కూడా రిలీజ్ చేసి ప్రతి ఇంటికి పంప్లేట్లను కూడా పంపిణీ చేసి డెక్కన్ ఫ్యాక్టరీ బై పాలకీడు మండల ప్రజలు తీవ్రమైన ఉద్యమాన్ని మొదలుపెట్టే దిశగా ముందడుగులు వేస్తున్నారని తెలియజేస్తున్నాం ఆ ఫ్యాక్టరీ ఆనుకొని ఉన్న భూమి యజమానులను కూడా ఫ్యాక్టరీ వాళ్లు దౌర్జన్యంగా బెదిరించి ఫారెస్ట్ వాళ్లను పోలీసు వాళ్లను వాళ్ల కనుసన్నల్లో పెట్టుకొని అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తూ వాళ్ల భూములను లాక్కొని అనేకమంది రైతులను దక్కన్ ఫ్యాక్టరీ యజమానియం గోస తీపిస్తుంది అని అన్నారు పాలకీడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను యువతను మరియు ముఖ్యంగా కోరుకునేది ఏమిటంటే మీరందరూ కూడా ఏ రాజకీయ పార్టీల కతీతంగా స్వచ్ఛందంగా ఈ కార్యచరణకు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను ఎందుకంటే ఈ ఫ్యాక్టరీ వల్ల నష్టపోయేదేమో మన మండల ప్రజల బతుకులు లాభపడేది మాత్రం ఎక్కడో ఏసీ గదులలో కూర్చొని వేలకోట్లు వందల కోట్ల రూపాయల డబ్బులు తింటున్నారు దీనిని గుర్తించి ఈ ఉద్యమాన్ని నా ఒక్కనీ కోసం కాదు మండలంలోని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి ఫ్యాక్టరీ డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి ఈ కార్యచరణాన్ని తప్పకుండా అందరూ మద్దతు తెలపాలని స్వచ్ఛందంగా మీరు ఈ కార్యాచరణకు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ప్రజలను వేడుకున్నారు ఇట్టి కార్యక్రమంలో వీరబాబు నాయుడు మురళి తదితరులు పాల్గొన్నారు

# డివైడర్ పై ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట. అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక)



చిన్న శంకరంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక పిఎస్ ముందు నుండి శ్రీనివాస్ గార్డెన్ వరకు ఉన్నటువంటి డివైడర్ పై ఉన్న చెట్లు ఎత్తుకు పెరిగి వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందిగా మారడమే కాకుండా వాహనదారులు తరచూ ప్రమాదాల దారిన పడుతున్నారు కావున సంబంధిత శాఖ అధికారులు స్పందించి డివైడర్ పై పెరిగిన మొక్కలను వెంటనే తొలగించగలరని శ్రీ రాఘవేంద్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మాసాయిపేట లక్ష్మణ్. కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం

గొల్లపల్లి అక్టోబర్ 23తెలంగాణ పత్రిక

గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి ఎంబిబిఎస్ మెడికల్ సీట్లు సాధించిన విద్యార్థులు కట్కూరి మహేందర్ రాపల్లి మరియు చందం రాజేష్ వెల్గటూర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకుల చేతుల మీదుగా సన్మానించారు కట్కూరి మహేందర్ ,నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించగా, చంద రాజేష్, పట్నం మహేందర్ రెడ్డి మెడికల్ కళాశాలలో హైదరాబాదులో సీటు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ కళాశాలలో నాణ్యమైన విద్య



అందుతుందని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సలహాలు ప్రేరణ కలిగిస్తూ ముందుకు నడిపిస్తారని పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను సమకూరుస్తారని పట్టుదలతో అంకితభావంతో చదివితే సాధించలేనిది లేదని పేదరికం నుండి బయట పడాలంటే, ఎక్కడ ప్రైవేట్ కళాశాలకు వెళ్లకుండా సీట్లు సాధించామని విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇది మా కళాశాలకు గర్వకారణమని , వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత విద్యార్థులు అంకితభావంతో కష్టపడి వీరిలాగా విజయం సాధించాలని ఆకాంక్షించారు. తాము బోధించిన విద్యార్థులు మెడికల్ కళాశాలలో సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉందని భౌతిక శాస్త్ర అధ్యాపకులు తిరుపతి, రసాయన శాస్త్ర అధ్యాపకులు బాలరాజు, విద్యార్థులను అభినందించారు.

# కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలి

-మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 23:

ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి, జంగపల్లి, హన్మాజీపల్లె, గోపాల్ పూర్, మాదాపూర్, గన్నేరువరం గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి



ఇబ్బందులు కలిగించకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ సీజన్ లో వరిధాన్యం దిగుబడులకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను కొంటామని, ఈ విషయంలో రైతులు ఆందోళన చెందవద్దన్నారు. వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా ప్రభుత్వపరంగా ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకు వెళ్లాలని, తద్వారా ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమాల్లో గన్నేరువరం మండల వ్యవసాయ అధికారి జె.కిరణ్మయి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, లింగాల మల్లారెడ్డి, చిట్టి ఆనంద్ రెడ్డి, మాతంగి అనిల్,రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే యువతకు ఉద్యోగాలు

-రిజిస్ట్రేషన్ శాఖలో కొత్తగా 14 మంది సబ్ రిజిస్ట్రార్లు

-నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేయండి

-రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నీళ్లు.. నిధులు.. నియామకాల ప్రాతిపదికన ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తున్నాయని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా గ్రూప్-2 నియామకాలలో ఎంపికై స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ శాఖలో సబ్ రిజిస్ట్రార్లుగా నియమితులైన 14మంది అధికారులు గురువారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి పొంగులేటి ని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. వారిని మంత్రిగారు అభినందించి ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన సబ్ రిజిస్ట్రర్లకు ఇండియన్ స్టాంప్ యాక్ట్ బుక్ లను అందజేశారు.



మంత్రిగారు మాట్లాడుతూ గత దశాబ్ద కాలంలో నిరుద్యోగ యువత కన్నకలలు కల్లలై పోయాయని కొత్త ఉద్యోగాలను సృష్టించడం మాట అలా ఉంచితే, ఉద్యోగాల నియామక ప్రక్రియలలో గత ప్రభుత్వం చూపించిన అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత ఆశలు అడుగంటిపోయాయని విమర్శించారు. ఆనాటి ప్రభుత్వం చేపట్టిన అరకొర ఉద్యోగ నియామక ప్రక్రియలలో చోటు చేసుకున్న అక్రమాలు, పేపర్ లీకేజీలు, అసమర్ధ పరీక్షా నిర్వహణ వల్ల అర్హులైన యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి దాపురించిందన్నారు. ఈ పరిస్థితులలో ఇందిరమ్మ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. అందువల్లే గత 20 నెలల పాలనా కాలంలో ఇప్పటి వరకు సుమారు 70 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ జరిగిందని వివరించారు. అంతేగాక నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఆలోచన మేరకు వివిధ శాఖల తరపున కార్యాచరణను విస్తృతం చేశామని మంత్రి పొంగులేటి చెప్పారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రెవెన్యూ శాఖలో జీపీవోల నియామకం, హౌసింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో దాదాపు 350 మంది ఇంజనీర్లు, సర్వే విభాగంలో 3465 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. కొత్తగా ఉద్యోగాలలో చేరే అధికారులు సామాన్య ప్రజలే లక్ష్యంగా సేవలు అందించాలని, తద్వారా ఉద్యోగానికి న్యాయం చేసి ప్రభుత్వానికి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. స్టాంప్స్ - రిజిస్ట్రేషన్ శాఖ చాలా జాగ్రత్తగా పనిచేయాల్సి ఉంటుందని, ఎటువంటి ప్రలోభాలకు తలొగ్గకుండా నిజాయితీ, నిబద్ధత అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి ప్రభుత్వ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లపై... అధికారుల వేధింపులు ఆపాలి.!

- ఆశలకు సంబంధం లేని పనులు చేయించవద్దు
- ఆశా వర్కర్లు ఫిక్సిడ్ వేతనం రూ.18,000/-లు చెల్లించాలి
- రూ .50 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యం ఇవ్వాలి
- రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు ఇవ్వాలి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక):

ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు రోజురోజుకు ఎక్కువై మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని... ఆశా వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని జిల్లా కార్యదర్శి గోపాలస్వామి అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కార్మికకర్షక భవనంలో జరిగిన ఆశా వర్కర్ల(సిఐటీయూ) జిల్లా కమిటీ సమావేశంలో సీఐటియు జిల్లా కార్యదర్శి గోపాలస్వామి హాజరై మాట్లాడారు. ఆశా వర్కర్ల పై అధికారుల వేధింపులు రోజురోజుకు ఎక్కువై మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.సిద్దిపేట పట్టణంలో ఆశా వర్కర్లకు ఉండాల్సిన పాపులే షన్ కన్నా నాలుగింతలు ఎక్కువ వున్నదున పనిబారంపెరిగి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారుఅని అన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు చెల్లించాలని ఇన్సూరెన్స్ సౌకర్యం 50 లక్షలు చెల్లించాలని, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని గత కొన్ని నెలలుగా పోరాటాలు




నిర్వహిస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18వేలు ఫిక్స్ డ్ వేతనాలు పెంచుతామని,ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేశామనీ తెలిపారు. నేటికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి నేటి వరకు అనేక నిరసనలు చేశామని గుర్తు చేశారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో తీవ్రమైన ఆందోళనకు ఆశా వర్కర్లు గురవుతున్నారనీ తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎన్ఆర్హెచ్ఎం స్కీంకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ ప్రభుత్వ వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటుందని విమర్శించారు. కార్మికులకు నెలకు 26 వేల కనీస వేతనాల జిఓలను విడుదల చేయాలని పోరాటం నిర్వహిస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం రోజుకు 178 రూపాయలు గా ఉండాలని నిర్వహించడం దుర్మార్గం మని హెచ్చరించారు. కార్మికులకు నెలకి 26 వేల వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి ఎన్ఆర్హెచ్ఎం స్కీంకు బడ్జెట్లో నిధులు పెంచి ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనాలు నెలకు రూ.26వేలు అమలు చేసి ఉద్యోగ భద్రత, పీఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ లను వెంటనే అమలు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం భూలక్ష్మి, కోశాధికారి సిహెచ్.భాగ్యలక్ష్మి, ఉపాధ్యక్షులు డబ్బేట రజిత, బాలమణి, భాగ్య, కార్యదర్శులు శ్రీలత, సంతోష, కమిటీ సభ్యులు కవిత, శారద, శ్రీజ్యోతి,భద్రి కవిత, యాదలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తాం

-ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి



ఆత్మకూర్ అక్టోబర్ 23, (తెలంగాణ పత్రిక):

యువతతోనే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందన్న విషయం అధిష్టానం గుర్తించిందని ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి యువత సమస్యలను వివరించారు. యూత్ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారు మీరు పార్టీ అభివృద్ధికి కోసం మరింత కృషి చేయాలని వేం నరేందర్ రెడ్డి సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు స్థానం కల్పిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మీకు ఎలాంటి అవసరం వచ్చిన మేము అండగా ఉంటాం . యువత స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. యువతకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారని మాదాసి శ్రీధర్ తెలిపారు. అనంతరం గాంధీభవన్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారితో కల్వకుంట్ల కెసిఆర్ కుటుంబ అవినీతిని వివరిస్తూ ప్రెస్మీట్లో పాల్గొన్నారు.

## పార్టీ నాయకులు, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

-ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్



పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం: - అక్టోబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని వడ్డెర గూడెం గ్రామంలో, గూడూరు టౌన్ కార్యదర్శి సూర శ్రీనివాస్ కుమారుడు సూర వంశీ ఇటీవల హనుమకొండలో చికిత్స పొంది అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా, శాసన సభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్, వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ.. తాము పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పేర్కొన్నారు. పార్టీ విజయానికి అహర్నిశలు కష్టపడే కార్యకర్తలు పార్టీ బలానికి మూలస్తంభాలని, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, మండల ముఖ్య నాయకులు, యువజన నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. తదానంతరం సూర వంశీ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా, పార్టీ నాయకులు ఎమ్మెల్యే పరామర్శకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. కార్యకర్తల పట్ల వారు చూపుతున్న సానుభూతి, ఆదరణను ప్రశంసించారు.ు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి



శివంపేట/తెలంగాణ పత్రిక 23

శివంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన బుడిగే మల్లేష్ కూతురు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ బాధిత కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం 5000 వేల రూపాయలు రూపాయలు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్



## అమాయక గిరిజనను వేధిస్తున్న పోలీసులు



కామారెడ్డి ,అక్టోబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా ఎస్పీ సుమోటో కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది ఫారెస్ట్ అధికారులకు గతంలో ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అనేకసార్లు ఇతని ప్రవర్తన గురించి విన్నవించినప్పటికీ అధికారులు అవి పెడచెవులో పెట్టి ఈరోజు అమాయక గిరిజన రైతు ప్రాణం మీదికి తీసుకువచ్చా అతడికి ఏమి జరిగినా ఫారెస్ట్ అధికారి బాబా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇదే బాబా అడవి సంపదను అమ్ముకుంటున్నాడని ఇంతకుముందు మహిళలను బూతులు మాట్లాడి రావే పోవే పక్కలోకి రమ్మన్నారని గిరిజన మహిళలు బహిరంగంగానే ఆరోపణలు చేశారు చట్టం అని చెప్పుకున్న తిరిగే అధికారులు ఈయనపై చర్యలు తీసుకోవాలని ఈ సమస్యపై జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు ఈఘ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు రైతు సంఘం నాయకులు మోహన్, రజనీకాంత్, భాను, దశరథ్, కాట్రో రవి, కాట్రోతి జయరాం పాల్గొన్నారు.

## పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం నుంచి సిఐటియు కొత్త జిల్లా కమిటీ సభ్యులుగా శాంత్‌కుమార్, సుధాకర్, రాజు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 23 తెలంగాణ పత్రిక

ఈనెల 19న ఎన్ గార్డెన్‌లో జరిగిన సిఐటియు 4వ మహాసభలో పాశమైలారం పారిశ్రామిక ప్రాంతం నుంచి శాంత్ కుమార్ (సినర్జీ యూనియన్), సుధాకర్ (కిర్బీ ఆఫీస్ బేరర్), రాజు (పార్లే ఆగ్రో) నూతన జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. వారు పరిశ్రమల కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తామని, కార్మిక సాధన కోసం రాజీలేని పోరాటాలు చేపడతామని తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక,ముగిసిన నామినేషన్ల పరిశీలన




తెలంగాణ పత్రిక అక్టోబర్ 23:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి నామినేషన్ల పరిశీలన పూర్తైంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల దాఖలుకు మంగళవారంతో గడువు ముగియగా... 321 నామినేషన్లు దాఖలయ్యాయి.మొత్తం 211 మంది అభ్యర్థులు 321 నామినేషన్లు దాఖలు చేశారు. ఫార్మాసిటీకి భూమిలిచ్చిన రైతులు, ఆర్ఆర్ఆర్ భూసేకరణలో భూములు కోల్పోనున్నవారు, నిరుద్యోగ జేఏసీ, మాలసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేయడంతో ఈ స్థాయిలో నామినేషన్లు వచ్చాయి. ఇక, ఎన్నికల అధికారులు బుధవారం ఉదయం 11 గంటల నామినేషన్ల పరిశీలన ప్రారంభించగా భారీగా నామినేషన్లు దాఖలు అయిన నేపథ్యంలో ఈ ప్రక్రియ చాలా సమయం తీసుకుంది. అయితే 321 నామినేషన్లను పరిశీలించిన అధికారులు,135 నామినేషన్లు ఆమోదించగా 186 నామినేషన్లను తిరస్కరించారు.బిజూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పరిశీలన తర్వాత, 81 మంది అభ్యర్థులు దాఖలు చేసిన 135 నామినేషన్లను ఆమోదం తెలిపినట్టుగా ఎన్నికల సంఘం వెల్లడించింది. వివిధ కారణాల చే 130 మంది అభ్యర్థులు వేసిన 186 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. అయితే ఈ ప్రకారం,ప్రస్తుతం 81 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్టుగా లెక్క.నామినేషన్ల విత్ డ్రా చేసుకునేందుకు శుక్రవారం (అక్టోబర్ 24) వరకు సమయం ఉంది. నామినేషన్ల విత్ డ్రా గడువు ముగిసిన తర్వాత చివరగా బరిలో నిలిచిన అభ్యర్థుల పేర్లను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థులు నవీన్ యాదవ్ (కాంగ్రెస్), మాగంటి సునీత (బీఆర్ఎస్), లంకల దీపక్ రెడ్డి (బీజేపీ) నామినేషన్లను ఎన్నికల అధికారులు ఆమోదించారు. ఇందులో నవీన్ యాదవ్ మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేయగా, మాగంటి సునీత నాలుగు సెట్లు, దీపక్ రెడ్డి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు ఆమోదం పొందడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత ముమ్మురం చేయనున్నారు.ఇక, నామినేషన్ల ఉపసంహారణకు అక్టోబర్ 24 వరకు అవకాశం ఉంది. ఆ తర్వాత జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీలో నిలిచే అభ్యర్థుల జాబితాను ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించనున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11న జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# బీర్పూర్ ను పర్యాటక ప్రాంతం గా అభివృద్ధి చేస్తా

-సేవ చేయాలని లక్ష్యం తోనే రాజకీయాల్లోకి వచ్చాను

-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

బీర్పూర్ మండలం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 23

బీర్పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరై ట్రస్ట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అంతకుముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఎమ్మెల్యే సంజయ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవతోనే రాజకీయాల్లోకి రావడం జరిగింది.అనునిత్యం ప్రజల్లో ఉండి బీర్పూర్ మండలం అభివృద్ధికి కృషి చేస్తా. దేవస్థానాల్లో రాజకీయాలకు స్థానం లేదు.రాజకీయాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉన్న నిత్యం సేవ చేస్తా.మన హిందూ మతాన్ని ప్రేమిస్తూ అన్ని మతాలను గౌరవించి అన్నదమ్ముల వలె కలిసి ఉండాలి.మన సంస్కృతి సంప్రదాయాలు ధర్మం కాపాడే బాధ్యత అందరిపైనా ఉంది.కుల మత రాజకీయాల విషయంలో ప్రజలు ఆలోచన చేయాలి.బీర్ పూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి గతంలో నిధులు మంజూరు చేయటం జరిగింది మరింత అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తా.భక్తులు దాతల సహకారం తీసుకొని ఆలయ అభివృద్ధికి ట్రస్ట్ సభ్యులు కృషి చేయాలని కోరారు. బీర్ పూర్ ను పర్యాటక రంగంగా అభివృద్ధి చేయటానికి కృషి చేస్తా అని,టూరిజం శాఖ మంత్రితో మాట్లాడి 1 కోటి నిధులు మంజూరుకు కృషి చేస్తానని పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 1 లక్ష విరాళం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,ఇఓ శ్రీనివాస్,ఆలయ నూతన ట్రస్టు సభ్యులు చేర్నేని శ్రీనివాస్,యశోద రమేష్ ,గుమ్మడి రమేష్, పూదూరి గంగమని, చల్లా లక్ష్మణ్, దేవనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్తన్న, చల్ల లక్ష్మణ్, ఎనిగంటి సతీష్, చెట్టుపల్లి సత్యనారాయణ,చెన్న గంగాధర్,సామ్రాట్, భీమనాతి లవన్,అల్లెపు సురేందర్,మండల నాయకులు ,తాజా మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసి లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శివశక్తులంతా ఆదిశక్తులుగా అవతరించాలి

-శివశక్తులపై అసత్య ప్రచారాలు మానుకోండి

-జ్యోతిర్లింగాల శక్తి పీఠాల నుండి ఉద్భవించింది శివశక్తులు..

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో )



సమాజ శ్రేయస్ కోసం ఎంతో పవిత్రమైన వృత్తిని ఎంచుకొని ఆపదలో ఉన్న ప్రజల సమస్యల కోసం నిరంతరం ఆదిపరాశక్తి అమ్మవారు ను ధ్యానం చేస్తూ ఆమె దివ్య కటాక్షాలతో అనుగ్రహిస్తూ అమ్మవారి భావాలను మానాటితో పలికిస్తూ ఆపదలో ఉన్న ప్రజల సమస్యలను తీరుస్తున్న శివశక్తిలంతా ఒక ఆదిపరాశక్తిగా అవతరించి ఏకం కావలసిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర శివశక్తి వ్యవస్థాపకుడు ధర్మసూత్ బాబురావు రాష్ట్ర కన్వీనర్ కొత్తపల్లి సరిత మాతాజీ తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో సమ్మక్క సారలమ్మ నిర్మాణ సృష్టికర్త కొత్తపల్లి సరిత ధ్యాన పీఠం వద్ద ఏర్పాటుచేసిన శివశక్తుల ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 1,20,000 మంది శివశక్తులు గుర్తింపు పొందినవారు ఉన్నారని వారు ఎంతో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ దేవతలను పటిష్టం చేస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం లాగా నిలుస్తూ జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కానీ కొందరు శివశక్తులపై అసత్య ప్రచారాలు చేస్తూ వారి బురదజల్లే ప్రయత్నం కొందరు బ్రాహ్మణ అవతారం ఎత్తి చేస్తున్నారని వారు విమర్శించారు. ఎలాంటి అనుభవం లేని కొందరు వ్యక్తులు పురోహితం అవతారం ఎత్తి పూజలమని సమాజంలో ప్రజలను తప్పుదోవ పడుతున్నారని సనాతన ధర్మంలో వేద పండితులు వేదమంత్రాలు చదివే పురోహితులు ఎక్కడ ఎలా దిశ దినకర్మలు లలో పాల్గొనాలని వారు వివరించారు. ఇప్పటికైనా శివశక్తులపై అసత్య ప్రచారాలు మానుకొని వాళ్ళ జీవనమణుదు కోసం కృషి చేసుకోవాలని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా శివశక్తులను ఏకం చేసి తెలంగాణ ప్రభుత్వానికి శివశక్తుల సమస్యలను తెలియజేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివశక్తుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చీమల కోటేశ్వరరావు, శివశక్తుల రాష్ట్ర మహిళా కన్వీనర్ కొత్తపల్లి సరిత, శివశక్తి సభ్యులు గుంతేటి రమాదేవి, మద్ది మల్లమ్మ, చింతలూరి లక్ష్మి, వంగవీటి అనిత, కట్ల ఉమారాణి, తాడబోయిన ఉప్పమ్మ,, రామనబోయిన ఉప్పమ్మ, కట్ల ఉమారాణి, గుండాల భద్రమ్మ, చింతలూరి గోపలక్ష్మి, చుంచు రోజా వీరభద్రమ్మ మడకం భద్రమ్మ గుండాల పద్మ దూది గాని సంపత్ పానుగంటి అంజలి ఓదర సారక్క వంకేటి ఎల్లవ్వ మక్కి లక్ష్మి తదితర శివశక్తులు పాల్గొన్నారు.

# కోటగిరిలో రైతులు రాస్తారోకో

-రైతులను తరుగు పేరుట దోచుకుంటున్నారని రైతుల ఆరోపణ.

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 23.





కోటగిరి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు రైతులు రాస్తారోకో ధర్నా చేపట్టారు. అధికారులకు వ్యతిరేకంగా రైతులు నినాదాలు చేశారు. భారీ వర్షాల వల్ల పంటల దిగుబడి తగ్గిపోయి పెట్టుబడులు వెళ్ళక తమ బాధపడుతుంటే కొంతమంది అధికారులు రైస్ మిల్లర్లో కుమ్మక్కై తరుగు పేరుట మూడు నుంచి నాలుగు కిలోలు వరకు తరుగు తీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు తరుగు పేరుట ధాన్యం లారీ లోడులను ఖాళీ చేయటం లేదని మండిపడ్డారు. తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని తరుగు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ముట్టడిస్తామని రైతులు హెచ్చరించారు. పెద్ద ఎత్తున రైతులు ప్రధాన రహదారిపై బఠాయించడంతో ఇరువైపులా భారీ ఎత్తున వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు వేముల నవీన్ టీఆర్ఎస్ నాయకులు తేల్ల రవికుమార్ ఆవగిర్ రావు దేశాయ్ గంగా ప్రసాద్ గౌడ్ మామిడి శ్రీను కప్ప సంతోష్ సాయిబాబా వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 23:

ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని సూర్యాపేట డి ఐ ఈ ఓ భాను నాయక్ తెలిపారు గురువారం నిమ్మికల్ ప్రభుత్వ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే వారికి కావాల్సిన మెటీరియల్ అందించాలన్నారు ప్రతి విద్యార్థి ప్రతిరోజు కళాశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్లాస్ ఇన్చార్జులు ప్రతి తరగతిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తరగతులకు హాజరు గారిని విద్యార్థులను ఫోన్ ద్వారా సంప్రదించి కళాశాలగ్రప్పించాలన్నారు. ఇంటర్ విద్యా కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల ప్రకారం యుడైస్, ఎంఆర్చెచ్ పూర్తికాని విద్యార్థులకు పరీక్ష ఫీజులను తీసుకునేది లేదని తేజ్ చెప్పినట్టు వివరించారు ప్రతి విద్యార్థి హాజరు శాతం 70 ఉండాలని లేనియెడల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వివరించారు కళాశాలకు వచ్చిన విద్యార్థులను సాయంత్రం వరకు చదివించాలని సూచించారు హాజరుకాని విద్యార్థుల పట్ల అధ్యాపకులు శ్రద్ధ శుభాలన్నారు కళాశాలలో డిజిటల్ పాఠాలు బోధించేందుకు ప్రత్యేకంగా సైన్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు ప్రతి అధ్యాపకుడు కళాశాల అభ్యున్నతి కోసం మంచి ఫలితాలు తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు త్వరలో కళాశాల పరిధిలోని 9వ తరగతి పదవ తరగతి చదివే విద్యార్థులతో మమే బికం కావడానికి అధ్యాపకులను పాఠశాలల వారీగా నియమిస్తామని చెప్పారు కళాశాల ప్రిన్సిపాల్ పర్యవేక్షణలో ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థుల వివరాలు సేకరించాలన్నారు వచ్చే విద్యా సంవత్సరానికి




అనుకూలంగా విద్యార్థులను కళాశాల రప్పించేందుకు వారితో మమేకం కావాలని కోరారు ప్రభుత్వ కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను ఇంటర్నెట్ బోర్డ్ కమిషనర్ సెక్రెటరీ చెప్పిన విధంగా కళాశాలలను అభివృద్ధి చేయాలని తెలిపారు సమావేశంలో అధ్యాపకులు అధ్యాపకే ఇతర సిబ్బంది పాల్గొన్నారు.